ఆదివారం 'వార్త' ఫన్‌డే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupati,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 4 పేజీలు: 12 వెల: 8.00


పంజాబ్ గవర్నర్ పురోహిత్ రాజీనామా


ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్న మహిళా జడ్జి 3లో






# అద్వానీకి 'భారతరత్న'

### బిజెపి అగ్రనేతకు దేశ అత్యున్నత పురస్కారం
### జనసంఘ్‌లో మొదలై బిజెపి ఆవిష్కర్తగా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం
### వాజ్‌పేయితో కలిసి పార్టీని కేంద్రంలో అధికారంలోకి నడిపిన నేత
### విలక్షణ రాజనీతిజ్ఞునిగా ఖ్యాతి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్రప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో గౌరవించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. దేశాభివృద్ధిలో అద్వానీ పాత్ర కీలకమని కొనియాడారు. 'అద్వానీజీని భారతరత్న పురస్కా >>2

**భారత్‌ను ఒకే కుటుంబం, ఒకే పార్టీనుంచి విముక్తి చేసిన అద్వానీ: ప్రధాని మోడీ** 2

# మహాపోరుకు 'సిద్ధం'



శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో జరిగిన 'సిద్ధం' బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అసంఖ్యాక ప్రజానీకం

### ఎన్నికల కురుక్షేత్రంలో కౌరవ సైన్యంపై దండెత్తుదాం
### సంక్షేమం, అభివృద్ధిపై దాడి చేయాలని చూస్తున్న విపక్షం
### 57 నెలల్లో 2.55 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మలకు జమచేశా
### దెందులూరులో జరిగిన బహిరంగ సభలో సిఎం జగన్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** దుష్టచతుష్టం మీద మహా సంగ్రామానికి నేను సిద్ధం...మీరు సిద్ధమా.. ఎన్నికల కురుక్షేత్రంలో అర్జునుడిలా నన్ను ముందుండి నడిపిస్తే కౌరవ సైన్యంపై పడటానికి నేను సిద్ధం.. రామాయణం, మహాభారతంలో వున్న విలన్స్ అందరూ చంద్రబాబు, పచ్చ మీడియా, దత్తపుత్రుడు, చంద్రబాబు కోవర్టుల రూపేనా ఇక్కడే వున్నారు...తోడేళ్లంతా ఏకమై బాణాలు పట్టుకుని సిద్దంగా వున్నారు...ప్రతిపక్షం వైపు నుండి చూస్తే జగన్మోహనరెడ్డి ఒంటరిలాగ కనిపిస్తాడు. అయితే నేనెప్పుడూ ఒంటరి కాదు.. నాయకుడి మీద నమ్మకంపై నుండి పుట్టిన సైన్యం నాది...అందుకు ఈ సభ నిదర్శనం...చంద్రబాబు దుష్టసైన్యాన్ని చీల్చి చెండాడటానికి నా సైన్యం, నా కుటుంబ సభ్యులందరూ సిద్ధమేనా అంటూ అశేష జనవాహిని కేరింతలు, హర్షధ్వానాల మధ్య సిఎం జగన్ ప్రసంగం అత్యంత ఉద్వేగపూరితంగా సాగింది. శనివారం ఏలూరు జిల్లాలోని దెందులూరు జాతీయ రహదారిలో వైఎస్సార్సీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్లనాని అధ్యక్షతన ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని 50 నియోజకవర్గాల వైఎస్సార్సీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సిద్ధం ఎన్నికల శంఖారావం బహిరంగ సభలో సిఎం జగన్మోహన రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ గత 57నెలల పరిపాలనలో లంచాలు లేకుండా వివక్షకు తావులేని వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 175 ఎమ్మెల్యే, 25 మంది ఎంపిలను గెలవాల్సిన అవసరాన్ని తన ప్రజలకు వివరించేందుకే వచ్చానన్నారు. 1995వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు సిఎంగా పదవి చేపట్టిన నాటి నుండి 14 సంవత్సరాలు సిఎంగా కొనసాగిన కాలంలో ప్రజల భవిష్యత్‌కోసం ఏంచేశారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేందుకు ప్రక >>2

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టిడిపిలోకి!

**విజయవాడ ఫబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి :** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలుగు దేశం పార్టీలో చేరనున్నట్లు కీలక సమాచారం. ఈ నెల 8 తరువాత పార్టీ వసంత పార్టీ మారనున్నట్లు ఆయన అనుచరణ వర్గం చెబుతున్నారు. తన నియోజకవర్గంలో మంత్రి జోగి రమేష్ జోక్యంపై అసంతృప్తితో ఆయన పార్టీపై అలిగారు. రమేష్ కారణంగానే కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించట్లేదని ఆవేదనను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయన టడిపిలో చేరేందుకు సిద్దమయ్యారు. ఈ నెల 8 తరువాత ఆయన పార్టీ మారే అవకాశం ఉంది. సిద్దం తాను హాజరుకాబోనని కూడా ఆయన ఇప్పటికే స్పష్టంచేశారు. తన నియోజక వర్గంలో మంత్రి జోగి రమేశ్ జోక్యం చేసుకుంటున్నారంటూ వసంత కృష్ణ ప్రసాద్ గతంలో సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే సీఎం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదని సమాచారం. మరోవైపు వసంత కృష్ణప్రసాద్ ఇప్పటికే రెండు సార్లు నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే వైకాంగ్రెస్ పార్టీ బిసి వర్గానికి చెందిన జడ్పీటీసీ సభ్యుడు తిరుపతి రావు యాదవ్‌ను >>2

## విఆర్‌ఎలకు డిఎ రూ. 500కు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త ప్రతినిధి:** విఆర్‌ఏలకు ప్రభుత్వం శుభవార్తను తెలిపింది. వారికిచ్చే డిఎను రూ.300 నుండి రూ.500లకుపెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని సచివాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. డిఎను పెంచుతూ ఆదేశాలు ఇచ్చిన సిఎం జగన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వాట్సప్ గ్రూపుల్లో తన పేరిట తప్పుడు ప్రచారం జరుగుతోందని, రిటైర్మెంట్ రెండేళ్లు పెంచడం సహా పలు అంశాలలో ఫేక్ మెసేజ్ తిప్పుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదన్నారు. ఉద్యోగులకు 20 శాతం ఐఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామని, పీఆర్సీ,డిఏ బాయిలు సైతం ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. వచ్చే వారంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు చర్చలు జరుపుతారని, ఆ సమావేశంలో ఐఆర్ ప్రకటనసహాపలు డిమాండ్లపై ప్రకటన వచ్చే అవకాశం ఉందన్నారు.


## విశాఖలో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా
# తహశీల్దార్ దారుణ హత్య

## నిందితుని గుర్తించాం

### ఆరు గంటల వ్యవధిలోనే కేసు కొలిక్కి తెచ్చాం: పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



**విశాఖ క్రైం- ప్రభాత వార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన విశాఖ రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య హత్య కేసును ఆరు గంటల వ్యవధిలోనే ఛేదించినట్లు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్వోనుహత్యచేసిన నిందితుడుని గుర్తించినట్లు చెప్పారు. నిందితుడి వేటకై >>2


తహశీల్దార్ రమణయ్య (ఫైల్)

### ఇంటికి వెళ్లి మరీ దుండగుడి దాడి
### నేరస్తుల వేటకై రంగంలోకి దిగిన పది ప్రత్యేక బృందాలు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** ప్రపంచ పటంలోనే తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న విశాఖ మహా నగరంలో ప్రశాంతత కరువైంది. భూ మాఫియా చెలరేగిపోవడంతో తరచూ కిడ్నాప్‌లు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. తాజాతా భూ మాఫియా చేతిలో విశాఖ చినగదిలి రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య బలయ్యాడు. రమణయ్య నివాసం ఉంటున్న కొమ్మాదిలోనే చరణ్ క్యాస్టిల్ అపార్ట్‌మెంట్ వద్దే ఆయన హత్యకు గురయ్యారు. రమణయ్యపై గుర్తు తెలియని వ్యక్తి ఇనుపరాడ్డుతో దాడి చేయగా, ఎమ్మార్వో అక్కడికక్కడే కుప్పకూలారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు నందిగామ మండలం దిమ్మిలాడ గ్రామానికి చెందిన సనపల రమణయ్య (42) విశాఖ రూరల్ ఎమ్మార్వోగా పనిచేస్తూ కొమ్మాదిలోని ఎస్టీబీఎల్ థియేటర్ వెనుకఉన్న చరణ్ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం రమణయ్య విజయనగరం జిల్లా కొండపల్లి ఎమ్మార్వోగా బదిలీ అయ్యారు. శుక్రవారం నాడు కొండపల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల సమయంలో కొమ్మాదిలోని తన ఇంటికే చేరుకున్నారు. రాత్రి పది గంటల సమయంలో రమణయ్యకు ఫోన్ రావడంతో అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్నారు. పంచలు కట్టుకున్న ఇద్దరు వ్యక్తులు మాట్లాడి వెళ్లిన తర్వాత మరోవ్యక్తి తహశీల్దార్‌తో మాట్లాడే ప్రయత్నంచేశాడు. కొన్ని నిమిషాల వాగ్వాదం >>2

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

### ప్రణాళిక రూపకల్పన: సిఎస్ జవహార్ రెడ్డి

**విజయవాడ ఫిబ్రవరి3 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి గల గ్రామాలు, ఆవాసాల్లో మంచినీటికి ఇబ్బంది కలగకుండా వెంటనే తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహార్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన కరువు, విపత్తుల నిర్వహణపై తదనంతర చర్యలపై అధికారులతో సమీక్షించారు. ముందుగా రానున్న వేసవి దృష్ట్యా రాష్ట్రంలో తాగునీటికి ఇబ్బంది ఉండే గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా వెంటనే తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు సిద్దంగా ఉండాలని పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభి వృద్ధి శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ రక్షిత మంచినీటి పథకాలు ఇతర తాగునీటి సోర్సులన్నిటినీ పూర్తిగా అందుబాటులో ఉంచుకుని వేసవిలో ఎక్కడా తాడునీటికి ఇబ్బంది కలగకాండా ఉండేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా తీరప్రాంత మండలాల్లోని గ్రామాలు, గిరిజన మారుమూల ప్రాంతాల్లోని ఆవాసాల్లో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహార్ రెడ్డి స్పష్టం చేశారు. గత మిచాంగ్ తుఫానుకు దెబ్బతిన్న పంచాయితీరాజ్, ఆర్ అండ్బి తదితర రహదారుల మరమ్మత్తు పనులను వేగవంతంగా చేపట్టేందుకు కేంద్రం నుండి రావాల్సిన కరువు సహాయనిధులు మంజూరు అయ్యేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

మిచాంగ్ తుఫాన్ తదనంతరం ఎక్కడైనా పశువులకు దాణా కొరత ఉందా అని సిఎస్ జవహర్ రెడ్డి ఆరా తీయగా ప్రస్తుతం రాష్ట్రంలో దాణా కొరత లేదని వర్చువల్‌గా పాల్గొన్న వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వివరించారు. అదే విధంగా మిచాంగ్ తుఫానులో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇతర పరిహారానికి సంబంధించి కేంద్రం నుండి ఈ నెలలో నిధులు వచ్చే అవకాశం ఉందని సిఎస్ జవహార్ రెడ్డి పేర్కొన్నారు. కరువు ప్రభావిత మండలాలు సహా ఇతర ప్రాంతాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద తగిన ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పిఆర్ అండ్ ఆర్డీ అధికారులను ఆదేశించారు.



### మఠాధిపతులు, పీఠాధిపతుల సూచనలతో
## విస్తృతంగా ధర్మ ప్రచారం
### టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో భాగంగా పీఠాధిపతులు, మఠాధిపతులు, స్వామీజీల సముచితమైన సూచనలు,సలహాలు స్వీకరిస్తామని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. సనాతన హిందూ ధర్మప్రచారాన్ని చిత్తశుద్దితో ప్రజలకు చేరువచేస్తున్న తిరుమలతిరుపతి దేవస్థానంపై అవాస్తవ విమర్శల దాడి జరుగుతోందని స్వామీజీలకు విన్నవించారు. మీ ఆశీస్సులతో సలహాలు,సూచనలను శాసనంగా భావించి టిటిడి ధర్మప్రచారానికి పునరంకితం అవుతుందని ఆయన స్వామీజీలకు విన్నవించారు. తమవైపు నుండి ఏవైనా పొరబాట్లు జరిగి ఉంటే తగిన సూచనలు, సలహాలు ఇస్తే వాటిని సవరించుకోవడానికి సిద్దంగా ఉన్నామని చెప్పారు. తిరుమల ఆస్థానమండపంలో మూడురోజులపాటు జరిగే హిందూ ధార్మికసదస్సు శనివారం ఉదయం మఠాధిపతులు, పీఠాధిపతుల సమక్షంలో జ్యోతిప్రజ్వలన >>2

# 'డిఎస్సీ' ఆందోళన ఉద్రిక్తం


జిల్లా కలెక్టర్ కార్యాలయం లోపలికి చొరబడి నిరసనవ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

### 'అనంత'లో కదంతొక్కిన అభ్యర్థులు
### డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన
### బారికేడ్లు అడ్డుపెట్టినా కలెక్టరేట్ ముట్టడి

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో నిరుద్యోగులను దగా చేసే డిఎస్సీ కాదు.. మెగా డిఎస్సీ విడుదల చేయాలంటూ అనంతపురంలో శనివారం నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన డిఎస్సీ, టిటిసి అభ్యర్థులు, నిరుద్యోగులు, నగరంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. టవర్‌క్లాక్ నుంచి కలెక్టరేట్ వరకు వీరి ర్యాలీ కొనసాగింది. సిఎం డౌన్ డౌన్ దగా డిఎస్సీ వద్దు.. మెగా డిఎస్సీ ముద్దు అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్దకు వచ్చి బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు అడ్డంగాఉంచిన బారికేట్లను తొలగించుకొని, పోలీసులను దూసుకుంటూ లోపలికి వెళ్లారు. డివైఎఫ్ఐ నాయకులతో కలిసి కలెక్టర్‌కార్యాలయం ప్రాంగణంలో నిరుద్యోగ అభ్యర్థులు మళ్లీ బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. దీంతో పోలీసులకు నిరుద్యోగులకు తీవ్ర తోపులాటజరిగింది. చివరకువారిని పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు.

**నాలుగేళ్లుగా అదిగో డిఎస్సీ.. అంటూ ప్రభుత్వం నాన్చివేత..**

గతనాలుగున్నర సంవత్సరాలుగా అదిగో మెగా డిఎస్సీ ఇదిగో మెగా డిఎస్సీ అంటూ ఊరిస్తున్న చివరకు మినీ డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నయవంచన చేసిందని డివైఎఫ్ఐ రాష్ట్రనేత రామన్న విమర్శించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరుద్యోగులు >>2

4-2pg2exHMNWJQE.qxd:4-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:19 AM Page 1





విశాఖపట్నం నావల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్ఎస్ సంధాయక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తదితరులు

# 'డిఎస్సీ' ఆందోళన ఉద్రిక్తం

>> బైఠాయింపు సందర్భంగా డివైఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ.. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డిఎస్సీ కోసం డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స ఇళ్లు ముట్టడి, ఛలో సిఎం క్యాంపు కార్యాలయం ముట్టడి, దీక్షలు చేసిందని ఈ సందర్భంగానే వందలాది మందిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది తప్ప మెగా డిఎస్సీ ప్రకటించ లేదని డివైఎఫ్ఐ ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ల అప్రెంటీస్ విధానాన్ని తీసుకురావడం ఎమిటి అని ప్రశ్నించారు. ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటీస్ విధానాన్ని తీసుకు రావడం సరికాదన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న డిఎస్సీ అభ్యర్థులను, డివైఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వై.బాలకృష్ణ మాట్లాడుతూ.. 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులను భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి 10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డిఎస్సీని ప్రకటించాలని ఇది దగా డిఎస్సీ అని విమర్శించారు. మెగా డిఎస్సీ కోసం ఆందోళనలు కొనసాగుతున్నాయని తెలిపారు. అక్రమ కేసులు బనాయించిన నిర్భందిస్తే ఉద్యమాలు ఆగవు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# విస్తృతంగా ధర్మ ప్రచారం

>> చేసి ప్రారంభించారు. తొలిరోజు సదస్సుకు అధ్యక్షతవహించిన టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందుకు హాజరైన మఠాధిపతులు, పీఠాధిపతుల సూచనలు సలహాలతో మరింతగా ధర్మప్రచారాన్ని చేపడతామని ఉద్ఘాటించారు. భారతదేశం పవిత్రభూమి అని, ఇక్కడ వేదాలు ఆవిర్భావించాయన్నారు. సాక్షాత్తు విష్ణుమూర్తి శ్రీరామ,శ్రీకృష్ణ రూపాల్లో అవతరించారని చెప్పారు. ఈ దేశంలోనే ధర్మాచరణకు దిక్సూచిగా తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి స్వయంభువుగా అవతరించారని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో అనేక ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేయడంలో భావసారూప్యంఉన్న ఇతర హిందూ మతసంస్థల నిర్వాహకుల నుండి సముచితమైన సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. తాను తొలిసారి టిటిడి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో రెండు దఫాలు ధార్మిక సదస్సులు నిర్వహించామన్నారు. దళిత గోవిందం, మత్స్యగోవిందం, గిరిజన గోవిందం వంటి కార్యక్రమాల ద్వారా భగవంతుడిని భక్తుల చెంతకు తీసుకెళ్లామని చెప్పారు.

# మహాపోరుకు 'సిద్ధం'

>> టించే మ్యానిఫెస్టోలో కనీసం 10 శాతం హామీలను అయినా చంద్రబాబు నాయుడు హయాంలో అమలు చేశారా లేదా అనేది ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల సమరంలో వైఎస్సార్సీపీ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రతిపక్షాలు దాడి చేస్తుందని చెప్పారు. చంద్రబాబు హయాంలో అక్క చెల్లెమ్మలకు ఎప్పుడైనా నేరుగా సంక్షేమ కార్యక్రమాలకు సొమ్మును జమ చేశారా అంటూ ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత 57 నెలల్లో మొత్తం 124 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాల క్రింద రూ.2 లక్షల 55 వేల కోట్లు ఆయా ఖాతాలకు జమ చేయడం జరిగిందని వివరించారు. వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల చెంతకు తీసుకురావడం జరిగిందని చెప్పారు. కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామంలో చూసినా ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 540 రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో 4 లక్షల మంది వరకు మాత్రమే వున్న ప్రభుత్వ ఉద్యోగులు వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత మరో 2.13 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. ఈ సంక్షేమ పథకాలు, ఉద్యోగాల్లో కూడా తనకు ఇష్టమైన బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు 75 శాతం అవకాశం కల్పించామని చెప్పారు. ప్రతి నెల 1వ తేదీన చిరునవ్వుతో రాష్ట్ర వ్యాప్తంగా 66 మంది అవ్వ, తాతలకు నెలకు రూ.3 వేలు పింఛన్‌ను వాలంటీర్ల ద్వారా అందజేస్తున్నామన్నారు. లంచాలు లేని గ్రామ పాలన తీసుకువచ్చి, ఎటువంటి వివక్ష లేకుండా డిబిటి ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలోకి సొమ్ము జమ చేస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గత టిడిపి హయాంలో ఎప్పుడైనా అమలు చేశారేనని ప్రజలు ప్రతిపక్షాలను ప్రశ్నించాలన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించి ఇంగ్లీషు మాధ్యమంలో బోధన చేస్తూ సిబిఎస్ఇ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. గత 20 సంవత్సరాలుగా భూములపై ఎటువంటి హక్కులు లేని వారికి వైఎస్సార్సీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 35 లక్షల ఎకరాలను శాశ్వత భూహక్కులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో 68 శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మంత్రి పదవులు కల్పించడంతో పాటు డిప్యూటీ సిఎం, మండలి ఛైర్మన్, స్పీకర్ వంటి పదవుల్లో సైతం సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థల పట్టాలు అందించి 22 లక్షల ఇళ్లు నిర్మించి అక్కచెల్లెమ్మలకు అందించడం జరిగిందన్నారు. నామినేషన్ కాంట్రాక్టులకు చట్టం చేసి మహిళల ఆర్థిక పురోభివృద్ధికి వైఎస్సార్సీపీ సహకారం అందించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు నిర్మాణంలో వుండగా పారిశ్రామిక రంగంలో మరో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మాణ దశలో వున్నాయన్నారు. ప్రతిపక్షాలకు అసాధ్యం అనుకున్న పనులు సాధ్యం చేశామని, కుల మతాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక పార్టీ ఒక్క వైఎస్ఆర్‌సిపి పార్టీనే అని అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి వెళ్లి కార్యకర్తలు వివరించాలని కోరారు. జగన్ ఎప్పుడూ ఒంటరి కాదని, తన సైన్యం ప్రజలేనని అన్నారు. 'పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు మరోసారి వైకాపా పార్టీని గెలిపించుకునేందుకు కార్యకర్తలంతా సైన్యంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలపై, విద్యా వ్యవస్థపై పెత్తందారీ వ్యవస్థ దాడి చేస్తుందని, దానిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా వుండాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరో చారిత్రక విజయం అందుకునేందుకు వైఎస్సార్సీపీ సిద్ధంగా వుందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.

# నిందితుని గుర్తించాం

>> ఇద్దరు ఏసిపిలు, నలుగురు సిఐలు, ఇతర సిబ్బందితో కూడిన పది ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిసి టివి ఫుటేజ్, టెక్నికల్ ఆధారాలు, కాల్ లిస్ట్, వాట్స్ అప్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నిందితుడు విమానంఎక్కి వెళ్లినట్లు గుర్తించామన్నారు. ఎయిర్‌పోర్ట్ వెరిఫికేషన్ ఆధారంగా నిందితుడు విమానంలో ప్రయాణానికి టికెట్ బుక్ చేసిన ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. చాలా సార్లు ఎమ్మార్వో ఆఫీసుకి నిందితుడి వెళ్లినట్లు తేలిందన్నారు.

రాత్రి పది గంటల సమయంలో హత్యజరిగిందని, స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికే వెళ్లినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ భూవివాదాలే హత్యకు కారణమై ఉండొచ్చన్నారు. నిందితుడి అరెస్ట్ ఒక్కటే పెండింగ్ ఉందని కేసు మొత్తం ఛేదించబడిందనిపేర్కొన్నారు. త్వరలోనే హంతకుడిని పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

విశాఖ నగరంలో ల్యాండ్ గ్లాబింగ్ సమస్యలను తమ దృష్టికి తీసుకుని రావాలని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. స్పందన, వాట్స్ అప్ నెంబర్, డయల్ యువర్ సిపి కార్యక్రమా లలో ఫిర్యాదు చేయాలని తద్వారా ప్రిలిటికేషన్ కమిటి, రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారుల సమక్షంలో పరిష్కరించబడుతుందన్నారు.



'పద్మవిభూషణ్' సాధించిన ప్రముఖ నటుడు చిరంజీవి నివాసానికి వెళ్లి అభినందించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి, రామ్ చరణ్ తదితరులు

# భారత్‌ను ఒకే కుటుంబం, ఒకే పార్టీనుంచి విముక్తి చేసిన అద్వానీ: ప్రధాని మోడీ

**సంబల్‌పూర్,ఫిబ్రవరి 3:** దేశాన్ని ఒకే పార్టీ, ఒకే కుటుంబం హస్తాలనుంచి విముక్తిచేసిన మహనీయుడు లాల్‌కృష్ణ అద్వానీ అని, ఆయనకు భారతరత్న పురస్కారం ఆయన చేసిన సేవలకు గుర్తుగా వచ్చే పురస్కారం అని ప్రధానిమోడీ అన్నారు. ఒడిశాలోని సంబల్‌పూర్‌లో 70వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులుప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఇద్దరు ఎంపిలతో ప్రారంభం అయిన ఒక పార్టీ ఇప్పుడు దేశ చరిత్రలోనే అతిపెద్ద పార్టీగా నిలిచిందంటే ఆయన కృషిచేసిన మహనీయుడని గౌరవమని పేర్కొన్నారు. శనివారం రాజకీయ భీష్ముడు కురువృద్ధుడు లాల్‌కృష్ణ అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించిన వెంటనే ఆయనకు ఫోన్‌చేసి అభినందించిన మోడీ ఒడిశా సభలో మాట్లాడారు. ఒకప్పుడు బిజెపిని ప్రత్యర్థులు అంటరాని పార్టీగా భావించేవారని అటల్‌బిహారీ వాజ్‌పేయి, అద్వానీలు వారి జీవితాలనే పార్టీకి అంకితంచేసారని, ఈతరహా దుష్ప్రచారాన్ని ఖండిచి పార్టీని దేశంలోనే అత్యున్నత చోదకశక్తిగా మలచడంలో నిర్విరామకృషిచేసారన్నారు. వంశపారంపర్య వ్యవస్థ, కుటుంబ పాలన, ఒకే పార్టీ హస్తాలనుంచి దేశాన్ని విముక్తిచేయడంలో ఎల్‌కె అద్వాని విశేష కృషిచేసారని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత ఉన్నతంగా తీరినచదిద్దారని, జాతీయతాభావాన్ని దేశప్రజలందరిలోనూ పెంపొందించారని కొనియాడారు. అంతకుముందు సంబల్‌పూర్ ఐఐఎం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు.

## నా ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవమిది: అద్వానీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నతో కేంద్రం తనను గౌరవించడంపై రాజకీయ కురువృద్ధుడు, బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీ స్పందించారు. ఇది తన ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ భారతరత్న పురస్కారాన్ని అత్యంత వినయం, కృతజ్ఞతతో స్వీకరిస్తున్నాను. ఇది కేవలం నాకు మాత్రమే దక్కిన గౌరవం కాదు. జీవితాంతం సేవ చేయడానికి నేను నమ్ముకున్న సిద్ధాంతాలు, ఆశయాలకు దక్కిన గౌరవంఅని అద్వానీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ శుభ సమయంలో వెన్నుదన్నుగా నిలిచిన కుటుంబ సభ్యులు, ఈ లోకం విడిచి వెళ్లిపోయిన భార్య కమలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్న ఆయన వాళ్ల సహకారంతోనే ప్రజలకు సేవ చేయగలిగానని చెప్పారు. వాళ్లే తన బలమని అన్నారు. 14 ఏళ్లలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో వాలంటీర్‌గా చేరినప్పటి నుంచి స్వలాభం కోసం ఏనాడూ ఆలోచించలేదని, నిస్వార్థంగా దేశం కోసమే అంకితభావంతో పనిచేశానన్నారు. ఈ సందర్భంగా భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయతో కలిసి పనిచేసిన రోజులను ఆయన నెమరువేసుకున్నారు. తనకు ఇంతటి గౌరవం లభించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నాయకులు, సంఘ్ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎల్‌కె అద్వానీని భారతరత్నతో గౌరవిస్తున్నట్లు శనివారం ఉదయం ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా వెల్లడించిన సంగతి తెలిసిందే.

# టిడిపిలోకి!

>> ఇంచార్జ్‌గా ప్రకటించింది. సంక్షేమ పథకాలు పేదలకు బర్త్‌డే కానుక అందుతున్నాయని వసంత ఆరోపించిన బహిరంగంగానే విమర్శించారు.దీని వలన అభివృద్ధి జరుగడం లేదనే అభిప్రాయం వ్యక్తం చేసారు.

నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. పనులు చేసిన పార్టీ నేతలు ఆస్తులు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 244872
2nd Prize Rs.7000/- 61830
3rd Prize Rs.3500/-
04140 14315 23073 35290 44272
55825 76106 79560 83210 95978
4th Prize Rs.200/-
2017 2218 2222 3856 5243 6652 6895
7835 8568 8986
5th Prize Rs.100/-
0068 1165 1355 5680 6539 6970 7386
7900 9371 9917
6th Prize Rs.50/-
0136 1810 2706 3924 6278 7192 8500
0174 1828 2725 4077 6368 7221 8559
0284 1891 2909 4114 6409 7227 8569
0291 1919 3033 4360 6510 7230 8634
0301 1928 3107 4640 6651 7307 8780
0310 2124 3127 4656 6668 7365 8828
0535 2127 3263 4804 6700 7501 9335
0832 2252 3335 4906 6707 7788 9368
0929 2294 3344 5069 6724 8012 9536
1017 2318 3437 5382 6727 8066 9952
1312 2319 3619 5797 6875 8169
1409 2398 3648 5874 7007 8264
1567 2449 3832 5990 7014 8333
1688 2539 3886 6102 7186 8359
1774 2702 3897 6155 7188 8422

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 347331
2nd Prize Rs.7000/- 86157
3rd Prize Rs.3500/-
00578 09732 11052 25917 29752
39252 46782 61175 77672 79151
4th Prize Rs.200/-
0871 2951 2975 3032 4957 5689 6959
7056 7802 9287
5th Prize Rs.100/-
0150 1595 2085 2559 3651 4595 6442
7397 7530 9470
6th Prize Rs.50/-
0221 2240 3620 4580 5498 6702 8369
0411 2520 3691 4588 5793 6818 8536
1179 2549 3814 4708 5958 6820 8821
1278 2654 4037 4711 5990 6831 8928
1290 2696 4050 4721 6002 6856 8958
1361 2782 4075 4845 6150 6913 9080
1607 2868 4124 4948 6247 7084 9234
1655 3061 4138 5036 6250 7143 9394
1775 3262 4193 5218 6289 7176 9597
1896 3321 4204 5236 6438 7241 9696
1951 3387 4216 5274 6574 7318
2096 3405 4285 5288 6602 7606
2165 3438 4352 5384 6624 7766
2172 3508 4403 5432 6671 8031
2192 3575 4477 5434 6673 8160

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:03/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 756131
2nd Prize Rs.7000/- 65067
3rd Prize Rs.3500/-
01806 09338 25376 30316 34572
58213 76950 82807 83623 90571
4th Prize Rs.200/-
0943 2730 2933 4311 4757 5221 6689
8751 9847 9981
5th Prize Rs.100/-
0233 1084 4112 4275 4393 6937 8004
8827 8903 9199
6th Prize Rs.50/-
0173 1700 2595 3817 5014 6876 8663
0201 1719 2619 3856 5722 6886 9054
0266 1831 2798 3879 5749 7141 9313
0523 1899 2831 4011 5767 7327 9347
0558 2082 2862 4094 5819 7430 9387
0578 2091 3153 4097 5898 7569 9461
0722 2107 3250 4143 5950 7580 9648
0892 2181 3276 4211 6020 7739 9687
0916 2187 3283 4283 6115 7948 9770
1075 2191 3400 4513 6277 8233 9990
1106 2200 3443 4523 6288 8314
1181 2212 3510 4534 6528 8525
1453 2231 3676 4544 6740 8530
1454 2260 3752 4593 6773 8547
1692 2297 3761 4807 6795 8606

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 628999
2nd Prize Rs.7000/- 56323
3rd Prize Rs.3500/-
03788 17462 18054 45364 46334
50632 53215 78184 81080 93957
4th Prize Rs.200/-
1370 1383 2334 4021 5881 5908 6138
9168 9579 9705
5th Prize Rs.100/-
1223 2183 2737 4348 6915 7314 7995
8715 9592 9631
6th Prize Rs.50/-
0066 1862 3090 3971 5384 6450 8704
0068 1925 3199 4095 5476 6775 8782
0122 1990 3235 4109 5576 7001 8818
0146 2033 3308 4145 5600 7291 8883
0202 2054 3310 4271 5660 7332 8909
0369 2270 3351 4363 5666 7430 8974
0518 2277 3427 4373 5849 7789 9247
0592 2384 3481 4414 5929 7842 9275
0783 2406 3486 4562 5938 7967 9495
0805 2526 3505 4708 5999 7977 9546
0839 2766 3566 4811 6014 7984
0893 2775 3594 4888 6081 8141
0950 2795 3859 5095 6128 8281
1154 2921 3891 5220 6149 8316
1774 2939 3941 5250 6217 8390

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 174888
2nd Prize Rs.7000/- 97170
3rd Prize Rs.3500/-
07684 09086 39265 42871 46246
51003 51832 77474 84739 97162
4th Prize Rs.200/-
0508 0873 2383 2988 3234 3297 4627
7418 8294 8559
5th Prize Rs.100/-
0175 2071 4964 5593 7313 8004 8239
8381 9013 9694
6th Prize Rs.50/-
0112 2138 3206 4431 6382 7673 8959
0113 2264 3341 4455 6490 7748 9076
0396 2274 3400 4608 6517 7792 9100
0605 2474 3506 4686 6870 7835 9147
0651 2491 3513 4733 7002 7921 9198
0920 2518 3521 4809 7029 8094 9390
0980 2560 3541 4980 7065 8241 9427
1052 2604 3722 4994 7287 8244 9527
1116 2634 3736 5080 7293 8285 9808
1428 2687 3761 5098 7373 8409 9986
1706 2696 3901 5381 7389 8510
1734 2725 4105 5561 7390 8569
1899 2729 4176 5569 7555 8650
1916 2932 4181 5583 7576 8828
1937 3139 4194 5928 7603 8936

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 479852
2nd Prize Rs.7000/- 74077
3rd Prize Rs.3500/-
02319 11186 22629 31958 42901
47776 53466 79685 82723 93903
4th Prize Rs.200/-
1162 2111 3021 3677 5856 6766 7127
7285 8105 8920
5th Prize Rs.100/-
0464 0699 1394 1678 1743 2361 4636
6716 7800 9394
6th Prize Rs.50/-
0035 1918 3452 4874 6582 7636 8979
0190 1932 3493 4943 6667 7767 9040
0206 2005 3519 5006 6730 7969 9188
0302 2007 3570 5332 6741 8069 9349
0324 2057 3572 5529 6792 8162 9432
0523 2119 3585 5937 6794 8218 9478
0535 2223 3639 5960 6879 8257 9762
0639 2260 3817 6018 6889 8313 9788
0671 2503 4107 6186 6984 8699 9790
0851 2716 4204 6234 7002 8750 9811
1055 2720 4267 6250 7042 8776
1213 3033 4297 6269 7160 8838
1305 3140 4448 6297 7205 8855
1790 3152 4552 6399 7318 8950
1831 3210 4704 6559 7475 8977

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 556179
2nd Prize Rs.7000/- 46512
3rd Prize Rs.3500/-
13212 13541 41375 45886 46409
46844 49097 55435 87093 97056
4th Prize Rs.200/-
0023 0457 0854 3130 6154 6165 7506
7946 8390 8822
5th Prize Rs.100/-
0290 1174 1272 1414 3375 4362 5597
5948 6526 9811
6th Prize Rs.50/-
0001 1841 3005 4624 5615 7009 8925
0505 2172 3256 4675 5646 7035 8953
0560 2221 3278 4721 5671 7082 8965
0691 2228 3281 4755 5844 7182 9143
0706 2232 3395 4823 5861 7217 9392
0894 2285 3476 4857 5985 7319 9655
1148 2318 3618 4878 6078 7563 9686
1225 2330 3659 5006 6093 7666 9802
1277 2423 3824 5090 6358 7860 9852
1505 2442 3830 5273 6389 7941 9865
1560 2503 3860 5307 6559 7979
1740 2549 4170 5315 6613 8264
1747 2772 4246 5320 6928 8588
1777 2809 4482 5423 6936 8669
1831 2984 4504 5522 6959 8840

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 843530
2nd Prize Rs.7000/- 90287
3rd Prize Rs.3500/-
13225 21741 22445 22583 47346
55272 58081 85754 86719 95567
4th Prize Rs.200/-
0755 3191 3780 3982 4037 5142 6824
6982 9441 9755
5th Prize Rs.100/-
0521 1303 1813 2222 2238 4616 5212
6121 8345 8386
6th Prize Rs.50/-
0252 1768 3296 5304 6997 8328 9190
0258 1784 3650 5418 7063 8354 9407
0279 1824 3704 5430 7152 8412 9520
0575 1898 3729 5511 7276 8709 9579
0713 1904 3755 5636 7463 8713 9601
0716 1949 3892 5848 7552 8736 9695
0753 1994 4062 5866 7723 8750 9705
0793 2058 4186 5987 7799 8796 9813
1098 2059 4195 6017 7916 8850 9854
1235 2178 4510 6072 7939 8926 9968
1369 2312 4518 6704 7945 8987
1627 2548 4675 6735 7988 8993
1637 2615 4753 6857 8004 9022
1665 3025 4857 6939 8227 9044
1708 3100 5002 6976 8314 9093

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 125887
2nd Prize Rs.7000/- 45661
3rd Prize Rs.3500/-
06116 14184 17288 24404 44631
61019 66020 71079 75946 90118
4th Prize Rs.200/-
0185 0420 0474 1582 3621 4015 6022
8421 8735 9957
5th Prize Rs.100/-
0055 0788 2268 2485 3054 4146 6001
6473 8499 8800
6th Prize Rs.50/-
0138 1881 3633 4756 6470 7474 8962
0207 2055 3713 4791 6600 7558 9026
0223 2099 3725 4917 6732 7634 9070
0273 2335 3780 4957 6815 7665 9135
0470 2431 3793 5030 6832 7991 9215
0508 2435 3937 5297 6839 8092 9355
0737 2582 4000 5336 6842 8113 9374
0765 2653 4035 5487 7014 8219 9568
0800 2666 4242 5495 7030 8298 9742
1210 2934 4248 5560 7111 8604 9871
1502 2943 4301 5827 7206 8661
1525 3225 4471 6125 7242 8674
1787 3394 4534 6226 7244 8711
1811 3413 4540 6448 7273 8748
1842 3543 4653 6466 7434 8783

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 934633
2nd Prize Rs.7000/- 57343
3rd Prize Rs.3500/-
10840 20441 46524 53902 63936
80104 85183 87375 88610 94766
4th Prize Rs.200/-
1278 1776 2974 5203 6378 7165 7742
8240 8688 9449
5th Prize Rs.100/-
0200 0339 0844 2710 2733 2996 3320
3873 6975 7662
6th Prize Rs.50/-
0153 1717 3271 4763 6716 8241 9366
0262 1891 3457 4831 6744 8257 9440
0494 1895 3548 4960 7189 8286 9476
0686 1924 3731 4973 7224 8553 9552
0880 2123 3752 5344 7231 8614 9607
0941 2126 4046 5349 7403 8632 9720
0944 2364 4054 5444 7408 8762 9734
1028 2404 4145 5520 7434 8927 9892
1061 2677 4207 5781 7607 8997 9924
1452 2871 4227 5909 7690 9008 9937
1468 3007 4477 6299 7990 9051
1493 3013 4546 6418 8112 9139
1517 3032 4568 6591 8163 9200
1577 3093 4578 6592 8169 9264
1664 3205 4676 6601 8179 9362

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 169624
2nd Prize Rs.7000/- 25541
3rd Prize Rs.3500/-
14739 25430 36585 47167 58106
58832 69133 71382 82558 93371
4th Prize Rs.200/-
1065 1570 2452 2489 2655 3543 4105
4706 7547 8406
5th Prize Rs.100/-
0515 2079 2229 3825 5516 5583 6212
7979 8528 9108
6th Prize Rs.50/-
0025 1473 2321 4070 5802 7021 8558
0353 1491 2567 4090 5864 7089 8825
0424 1546 2687 4120 5908 7221 8867
0468 1628 2719 4231 5935 7349 9125
0543 1688 2945 4404 6047 7501 9390
0634 1714 3093 4431 6101 7539 9411
0832 1801 3179 4462 6222 7626 9448
0839 1891 3412 4577 6248 7650 9539
0903 1906 3506 4662 6301 7721 9610
0909 1959 3592 4806 6418 7893 9843
1013 1969 3600 4840 6747 8207
1016 2040 3641 5125 6851 8210
1137 2073 3833 5231 6877 8213
1347 2130 3955 5440 6887 8342
1472 2154 4030 5524 6939 8456

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 357918
2nd Prize Rs.7000/- 81256
3rd Prize Rs.3500/-
13944 24905 35868 46739 57233
68368 68954 79976 81805 92520
4th Prize Rs.200/-
1835 2606 2663 2702 3695 3909 3986
4534 7266 8621
5th Prize Rs.100/-
0273 2009 2023 2061 3785 5700 7264
8526 8656 9839
6th Prize Rs.50/-
0033 1903 3190 4019 6221 7436 9263
0096 1917 3304 4086 6295 7454 9329
0099 1983 3436 4535 6390 7464 9470
0141 2263 3437 4546 6394 7574 9578
0341 2273 3458 4716 6472 7637 9609
0579 2488 3488 4819 6670 7653 9657
0673 2510 3673 4923 6709 7663 9942
0815 2608 3697 4944 6821 7679 9947
1175 2641 3760 5154 6967 7725 9971
1247 2700 3761 5177 7032 7951 9977
1307 2711 3898 5326 7091 8134
1588 2880 3929 5604 7171 8154
1613 3007 3985 5900 7232 8333
1677 3076 3994 6017 7278 8896
1889 3087 4011 6115 7435 9108

# తహశీల్దార్ దారుణ హత్య

>> తర్వాత పదునైన ఆయుధంతో ఎమ్మార్వోపై పలు మార్లు దాడి చేశాడు. దీంతో వాచ్‌మెన్ కేకలు వేయడంతో దుండగుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన తహశీల్దార్ రమణయ్య అక్కడికక్కడే కుప్పకూలాడు. వెంటనే వాచ్‌మెన్ తహశీల్దార్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున సుమారు 3గం.ల సమయంలో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, డిసిపి-1, మణికంఠ ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మాస్క్ వేసుకున్న నిందితుడిని, ఎమ్మార్వో వారిస్తున్నట్లు అలాగే రాడ్‌తో తహశీల్దార్‌పై దాడి చేయడం వంటి దృశ్యాలు సిసి ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది.

తహశీల్దార్ రమణయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమణయ్య, గత పదేళ్లగా డిప్యూటీ తహశీల్దార్, కలెక్టరేట్‌లో ఏవోగా విధులు నిర్వహించారు. వజ్రపు కొత్తూరు, పద్మనాభం, విశాఖ రూరల్ చినగదిలి మండలాల్లో రమణయ్య ఎమ్మార్వోగా పనిచేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందనేదానికంటే ఇప్పుడు, విశాఖలో పోలీసుల పనితీరు, ప్రజల రక్షణపైనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒక ప్రభుత్వాధికారికే రక్షణ కరువైనపుడు , ప్రజల పరిస్థితి ఏంటనేప్రశ్నలు వినిపిస్తున్నాయి. విశాఖను ఎపి ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా చెబుతారు. దాంతో పాటు, విశాఖలో ల్యాండ్ మాఫియా ఆగడాలు గురించి కూడా తరచూ వార్తలు వింటూ ఉంటాం.. కాని... ఈ రెండింటితో విశాఖ పేరు బాగా వినిపించింది. మాఫియా ఆగడాల ద్వారానే ఇప్పుడు ఈ ఘటనతో మరోసారి భూ దందాలకు అడ్డాగా విశాఖ మారిందనడాన్ని రుజువు చేసింది.

# అద్వానీకి 'భారతరత్న'

>> రంతో గౌరవించనున్నాం. ఆయననతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపా. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించి.. ఉపప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంట్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వానీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగాఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.

**14 యేళ్లకే ఆర్ఎస్ఎస్‌లోకి..**

అద్వానీ పూర్తి పేరు లాల్‌కృష్ణ అద్వానీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆర్ఎస్ఎస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డిజి నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడిన అద్వానీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో ఢిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు.

**రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్‌లోకి..**

1970లో ఢిల్లీనుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతాపార్టీ ప్రధానకార్యదర్శి వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలైన అనంతరం రాజ్యసభలో కొంతకాలంపాటు ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.

**భారతీయ జనతా పార్టీని స్థాపించి..**

1980లో అద్వానీ సహా కొంతమంది జనసంఘ్ నేతలు జనతా పార్టీని వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ (బిజెపి)ని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలుచేపట్టారు. కానీ,ఆ ప్రభుత్వం 13రోజులకే కూలిపోయింది. తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి బిజెపి మళ్లీప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. 1999లో జరిగినఎన్నికల్లో గాంధీ నగర్ లోక్‌సభ స్థానంనుంచి అద్వానీ గెలిచారు.

## వారం - వర్జ్యం

తేది : 04-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
నవమి సా.5.50, విశాఖ ఉ.7.20,
వ.ఉ.11.25-1.04,
దు.సా.4.36-5.22 శ్రావణ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కార్యక్రమాలలో స్పష్టత లోపిస్తుంది. ప్రయోజనాలకు ముప్పువాటిల్లదు.

**వృషభం :** జీవిత భాగస్వామి సలహాలను సంప్రదింపులను పాటిస్తారు. రుణాలు తీరుస్తారు.

**మిథునం :** క్రయవిక్రయాలపట్ల ఆసక్తి చూపుతారు. నూతన వస్తు వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఇధనాన్ని ఇచ్చిపుచ్చుకునే విషయంలో జాగ్రత్తలు పాటించండి.

**సింహం :** ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగానే ఉంటుంది.

**కన్య :** రాయబారాలు మధ్యవర్తిత్వాలు చోటు చేసుకుంటాయి. సభలు, సమావేశాలు నిర్వహిస్తారు.

**తుల :** ఇంతకాలం మీకు రావలసిన ప్రయోజనాలకు అడ్డుపడుతున్నటు వంటి అధికారికి బదిలీ కలుగుతుంది.

**వృశ్చికం :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలపైన దృష్టిని సారిస్తారు.

**ధనుస్సు :** రాజకీయ పరపతి ఉపకరిస్తుంది. వీసా, పాస్‌పోర్ట్ వంటి వ్యవహారాలకు అనుకూలం.

**మకరం :** కీలక స్థానాలలోని వారి నుండి ముఖ్యమైన వాగ్దానాలను తీసుకుంటారు.

**కుంభం :** మీకు ఎదురైన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోగలుగుతారు.

**మీనం :** ఒక నిర్ణయాన్ని తీసుకునేటప్పుడు ఇతరుల సలహాలను కూడా పరిగణలోనికి తీసుకోవడం చెప్పదగినది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజధానిగా తిరుపతి

## కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్




గూడూరులో ప్రచారం చేస్తున్న చింతా మోహన్.


**గూడూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుపతిని రాజధానిగా చేస్తామని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్ స్పష్టం చేశారు. గూడూరులో శని వారం చింతామోహన్ ఆధ్వర్యంలో మార్పుకావాలి కాంగ్రెస్ రావాలి కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరులో ఆయన ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు పంచిపెట్టారు. అనంతరం టవర్‌క్లాక్ సెంటర్‌లో మీడి యాతో ఆయన మాట్లాడారు. 300ఏళ్ల క్రితం వీరబ్రహ్మేంద్రస్వామి రాసిన కాల జ్ఞానంలో కూడా తిరుపతి రాజధాని అవుతుందని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే తిరుపతి రాజధాని అవుతుందని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలతో పదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిం దన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు లక్షలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రానికి దుగరాజపట్నం, మన్నవరం భెల్ ప్రాజెక్టులను తీసుకొస్తే, దాన్ని రాష్ట్రప్రభుత్వాలు నిర్వీరనయం చేశాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళితుట పట్ల అంటరాని తనం రాజ్యమేలుతోందని విమర్శించారు. ఎలాం టినేరం చేయని దళితుడు, అమాయ కుడైన కోడికత్తి శీనును జగన్ ప్రభుత్వం ఐదేళ్లుగా జైల్లో నే ఉంచి అతని కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. అసలు కోడికత్తి సీనులో శీను ఉన్నాడు గాని కోడికత్తి లేదన్నారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న అప్పటి ఓ ఎమ్మెల్యే ఎయిర్ పోర్టులోకి బాటిల్లో రక్తాన్ని తీసుకొచ్చి జగన్‌మోహన్‌రెడ్డి చొక్కాకు పూసి కోడికత్తి డ్రామాలాడారన్నారు. చంద్రబాబు పేదలద్రోహి అని విమర్శించారు. బాబు పాల నలో పేదలు దగా పడ్డారని ఆరోపించారు. చంద్ర బాబు ఇళ్లు కట్టుకోమని పేదలకు చెప్పి, ఇళ్లుకట్టు కున్న పేదలకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుపతిని రాష్ట్ర రాజధానిగా చేస్తామన్నారు. తిరుపతి రాజ ధాని వద్దనే దమ్ము ధైర్యం జగన్, చంద్రబా బులకు ఉందా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంటా శ్రీనివా సులురెడ్డి,పట్టణ, మండల అధ్యక్షులు భాస్కర్‌రావు, దర్శి నాగభూషణం, తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మెదూరు శ్రీనివాసాచారి, ఐఎన్‌సీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రాపూరు బ్రహ్మయ్య, నియోజకవర్గ ఛైర్మన్ గుంటమడుగు సుబ్బరామ రాజు, పర్వ తాలశీను, అనిల్‌కుమార్, సయ్యద్ తాజుద్దిన్, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ భవన్‌కు వచ్చిన కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడు గవర్నర్‌కు వినతిపత్రం అందజేత

**విజయవాడ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి** :కోడికత్తి కేసులో గత ఐదేళ్లుగా జైల్లో ఉన్న నిందితుడు జనుపల్లి శ్రీను విడుదల కోసం అతడి కుటుంబ సభ్యులు ఆందోళన చేసారు. కోడికత్తి శ్రీను తల్లి సోదరుడు విజయవాడలో రాజ్ భవన్‌కు వచ్చారు. కోడికత్తి కేసులో తమకు న్యాయం చేయాలంటు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో ముఖ్యమంత్రి జగన్ కోర్టుకు హాజరై సాక్ష్యం చెప్పేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సాక్ష్యం చెబితే శ్రీను బయటికి వస్తాడని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కోడికత్తి శ్రీను కుటుంబానికి దళిత సంఘాలు ఇతర ప్రజా సంఘాలు అండగా నిలిచాయి. గవర్నర్‌ను కలిసిన వారిలో సమతా సైనిక్ దళ్ అఖిలపక్ష నేతలు కూడా ఉన్నారు. కోడికతినత కేసులో జగన్ సాక్ష్యం చెప్పకుండా జాప్యం చేస్తుండడంతో, శ్రీను జైల్లోనే మగ్గిపోతున్నాడని వారు గవర్నర్‌కు వివరించారు. ఏపీలో దళితులపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు జరుగుతున్నా యంటూ వివిధ ఘటనలను వారు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. కోడికత్తి కేసు వ్యవ హారంపై రాజ్ భవన్‌కు వచ్చిన వారిలో టీడీపీ సీనియర్ నేత వర్ల రామ య్య కూడా ఉన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశ చరిత్రలో ఇలాంటి కేసు ఎప్పుడూ చూడలేదని అన్నారు. జగన్ కుట్రపూరితంగానే శ్రీనును ఈ కేసులో ఇరికించారని ఆరోపించారు.

## పంజాబ్ గవర్నర్ పురోహిత్ రాజీనామా



**హర్యానా:** పంజాబ్ గవర్నర్ బన్వరీల్ పురోహిత్ తన పదవికి రాజీనామా చేశారు. పంజాబ్ గవర్నర్ పదవికి,కేంద్ర పాలిత ప్రాంతం ఛండీఘర్ అడ్మినిస్ట్రేటర్ పదవికి వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు పంపిన రాజీనామా పత్రంలో.. తన రాజీనామాను దయచేసి అంగీరించాలని కోరారు. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వం పంపినట్లు బిల్లులను ఆమో దించటంలో జాప్యం చేస్తున్న నేపథ్యంలో బన్వరీలాల్ పురోహిత్ గవర్నర్ పదవి రాజీనామా చేశారు. నవంబర్ 10,2023లో పంజాబ్ అసెంబ్లీ పంపిన ఐదు బిల్లులను బన్వరీలాల్ పురోహిత్ ఆమోదం తెలపకుండా జాప్యం చేశారు. దీంతో పంజాబ్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిం చింది. విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేయడాన్ని నిలదీసింది. అప్పటి నుంచి పంజాబ్ ప్రభుత్వానికి.. గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. బన్వరీలాల్ చండీఘర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిశారు.మరసటి రోజు నుంచి గవర్నర్ పదవికి రాజీనామా

## ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్న మహిళా జడ్జి



**బదయూన్(యూపి), ఫిబ్రవరి 3:** ఉత్తరప్రదేశ్‌లోని ఒక సివిల్‌కోర్టు న్యాయమూర్తి తన ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. బదయూన్ లోని ఆమెకు ప్రభుత్వం కేటాయించిన నివాసంలోనే ఆత్మహత్యకు పాల్ప డింది. జస్టిస్ జ్యోత్స న రాయ్ వాస్తవానికి మావు ప్రాంత నివాసి. అయితే ఆమెకు ఏడాది క్రితమే బదయూన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. శనివారం ఉదయం తలుపు తట్టిన ఆమె సన్నిహితులు, సిబ్బంది ఎంతకూ జవాబు రాకపోవడంతో పోలీసు లకు సమాచారం ఇచ్చారు. ఆత్మహతకకు పాల్పడినట్లు సమాచారంఅందడంతో జిల్లా జడ్జి, సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్, ఇతర న్యాయ అధికారులు జడ్జి నివాసానికి చేరుకున్నారు. అలాగే ఒక ఫోరెన్సిక్‌బృందాన్ని కూడా రప్పించారు. నమూనాలను సేకరించి ప్రయోగ శాలకు పంపించారు. ఏడాదిక్రితమే అయోధ్య నుంచి బదయూన్‌కు బదలీపై జస్టిస్ రాయ్ వచ్చారు. ఆమెకు ఇది రెండోపోస్టింగ్ కావడం గమనార్హం. జడ్జి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం గుప్పుమనడంతో భారీఎత్తున సిబ్బంది, న్యాయవాదులు ఆమె నివాసం వద్దకు చేరు కున్నారు. ఆత్మహత్యకు గల కార ణాలపై దర్యా ప్తుచేస్తు న్నట్లు పోలీసులు తెలి పారు. పోలీసులు ఆమె బంధువులను పిలిపించి ఆరాతీస్తున్నారు.

## 5,6 తేదీల్లో చంద్రబాబు 'రా..కదలిరా' పర్యటన

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్వ హిస్తున్న 'రా. కదలిరా' కార్యక్రమం తాజా వివ రాలను శనివారం సాయంత్రం పార్టీవర్గాలు వెల్ల డించాయి. ఈనెల 5,6 తేదీల్లో మూడు ప్రాం తాల్లో ఆయన 'రా కదలిరా' సభల్లో పాల్గొన నున్నారు. 5వ తేదీ అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో మాడుగుల, ఏలూరు పార్లమెంట్ పరిధిలో చింతలపూడి సభల్లో ప్రసంగిస్తారు. 6వ తేదీ చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని జిడి నెల్లూరు సభలో పాల్గొంటారు. ఇప్పటిదాకా 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 'రా కదలిరా' సభ లు జరిగిన విషయం విదితమే.

# 2024 ఎన్నికల్లో వైఎస్సార్ ఆలౌట్

### ప్రజా వ్యతిరేక సునామీలో జగన్ కొట్టుకుపోవటం ఖాయం

### ఓటమి భయంతోనే వైఎస్సార్సీ అవాకులు,చవాకులు

### రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్య



**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబు'రా కదలిరా..' సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైకాపా ఫ్యాన్ రెక్కలు విరిగి పోతున్నాయని, ప్రజావ్యతిరేక సునామీలో వైకాపా ప్రభుత్వం కొట్టుకు పోవటం ఖాయమనే భయం జగన్‌రెడ్డిలో కొట్టొచ్చినట్టు కన్పిస్తోందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యా ఖ్యానించారు. మారీచుడు యజ్ఞాన్ని భగ్నం చేసి నట్టు రాష్ట్ర అభివృద్ధిని, ప్రజాసంక్షేమాన్ని ధ్వం సం చేసిన మీకు ఓటనే ఆయుధంతోరాజకీయ సమాధికట్టటం ఖాయమన్నారు. యుద్ధానికి ముందే ఓటమి ఒపునపకున్న పిరికిపంద జగన్‌రెడ్డి మాపై విమర్శలు చేయట మా? అని ప్రశ్నించారు.. తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందు శాపనార్థాలు పెడుతున్న వైకాపా ఎమ్మెల్యేలే మీ ఓటమికి సజీవ సాక్ష్యాలని పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను కలిసేందుకు కూడా ఇష్టపడని జగన్ పెత్తం దారుడు కాక మరేంటని ప్రశ్నించారు.రాష్ట్రంలో సంక్షేమం కన్పిం చటం లేదని, ధరలు, పన్నులు, చార్జీల బాధుడుతో ప్రజలనడ్డి విరిచేయటమేనా? సంక్షేమం అంటే అని నిలదీశారు. 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తానని హామీ ఇచ్చి, జాబ్ క్యాలెండర్‌తో యువత భవితను ప్రశ్నార్థకం చేశారన్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెబుతూ, అదే నిజమని ఇన్నాళ్లూ నమ్మించిన జగన్‌రెడ్డిని మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా ఆలౌట్ అవ్వటం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అద్వానీకి 'భారతరత్న' సంతోషకరం: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతరత్న పురస్కారానికి ఎంపికైన భాజపా అగ్రనేత అద్వానీకి శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామని రాష్ట్ర టిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు శనివారం సాయంత్రం ప్రకటన చేశారు. అద్వానీ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. కష్టపడి నిబద్ధతతో పనిచేసిన వారికి గౌరవం దక్కుతుందనటానికి ఇదే ఉదాహరణ అని పేర్కొ న్నారు. ఆద్వానీ తన రాజకీయ రంగ ప్రవేశం నుంచి క్రియాశాల రాజకీయాల నుంచి వైదొల గేవరకు హుందాగా రాజకీయాలు చేశారన్నారు. కేంద్ర హోంమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా అద్వానీ దేశ ప్రజలకు అందించిన సేవలుఎన లేనివని కొనియాడారు.. 2004లో ప్రతిపక్షనా యకుడిగా పార్లమెంట్‌లో కీలక పాత్ర పోషిం చారని అచ్చెన్నాయుడు తన ప్రకటనలో పేర్కొన్నారు.

## అద్వానీకి 'భారతరత్న' హర్షణీయం: చంద్రబాబు

**అమరావతి, పిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'కు ఎల్‌కె అద్వానీ ఎంపిక కావటం అభినందనీయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎంతో ఆదర్శప్రా యమైన కృషి, దేశంపట్ల అంకితభావంతో ఎనలేని గుర్తింపు పొందారని ప్రశంసించారు. పండితుడు, రాజనీతిజ్ఞుడు అయిన అద్వానీ దేశానికి అసాధారణమైన కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిం దని, ఆయన నిజమైన ఆప్యాయత, స్వభావం ప్రతి ఒక్కరిపై శాశ్వత ముద్ర వేస్తుందని చంద్ర బాబు ట్వీట్ చేశారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
OPERATION CIRCLE : VISAKHAPATNAM

**e-Procurement Tender Notice**

Tenders are invited from APEPDCL for supply of LT Shackles, LT Cables, Primary Injection kits, LT TVR Meters, 8M/200 Kgs. PSCC Poles to Rajahmundry & Eluru Circles through ape-procurement. For further details please visit **www.apeprocurement.gov.in** Phone No: **0891-2582302,303,107** Email: **cgm_pmm@apeasternpower.com**

Advt-90 **Chief General Manager (P&MM)**

## శ్రీవారి ఆశీస్సులతో మంచి జరగాలి





**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీ స్సులతో తెలుగుప్రజలకుశుభాలు కలగాలని ,అం దరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకు న్నట్లు ప్రముఖులుతెలిపారు. శనివారం ఉదయం వేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో కేంద్ర సహాయమంత్రి మురుగన్, ఎంఎల్‌సి రాంగోపాల్‌రెడ్డి, సినీనటుడు శివారెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నుదుటిపై నామాలు, చెవుల్లో కాలిఫ్లవర్‌తో తెలుగుయువత వినూత్న నిరసన




**తిరుపతి,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 57నెలల కాలంలో నిరుద్యోగంపై కనీసం మాట్లాడకుండా...ఎన్నికల నోటిఫికేషన్ ముందు డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటిం చడం మోసం చేయడమేనని తెలుగుయువత నాయకులు అన్నారు. గత ఐదేళ్ళుగా ఉద్యోగాలు భర్తీచేయ లేని ఈ ప్రభుత్వం ఉన్నఫళంగా ఎన్నికలు ముందు ఉపా ధ్యాయ పోస్టుల భర్తీపై ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదీ వైసిపి నేతల మాయమాటల్లో మోసమే నని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినా యుడు, అధికారప్రతినిధి కంకణాల రజినీకాంత్‌నాయుడు, తెలుగుయువత నేతలు తోటవాసు, కృష్ణయాదవ్, హేమం త్‌రాయల్, కరణంసందీప్, వెంకటేశ్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రఫీ, శ్రీరామ్‌బాబి, పవన్, రాఘవ సంతోష్ వైసిపి ప్రభుత్వం నిరుద్యోగయువతను చేస్తున్న మోసంపై నుదుటిన నామాలు ధరించి, చెవుల్లో కాలిఫ్లవర్ పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఐదుసంవత్స రాలుగా తాడేపల్లిప్యాలెస్‌లో నిద్రపోతున్న వైఎస్ జగన్ ఎన్నికలు వస్తున్నాయని, ఈ తరుణంలో యువతను నమ్మిం చేందుకు డిఎస్‌సి గుర్తుచేసుకున్నారని మండి పడ్డారు. నిరుద్యోగుల చావుకు జగన్మోహ న్‌రెడ్డి కారణమని విమర్శించారు. డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల అంటూ బూటకపు ప్రకటనలు మంత్రి బొత్స సత్య నారాయణ చేయ దం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో 58వేల ఉపాధ్యా య పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 2019 ఎన్నికల సమ యంలో ప్రకటించిన జగన్ ఎన్నికల్లో గెలిచిన తరువాత 25వేల పోస్టులు భర్తీచేస్తామని మోసం చేశార న్నారు. ఇంతపనికిమాలిన మోసకారి ప్రభుత్వం దేశంలో ఎక్కడా ఉండదన్నారు. విద్యావ్యవస్థను సర్వనాశనం చేసి, పేదవిద్యార్థులకు చదువును దూరం చేశారని మండిపడ్డారు.

## వైఎస్సార్సీకి అభ్యర్థులే కరవు..

### జగన్ అహంకారంతో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు పక్కచూపులు -మీడియా సమావేశంలో మాజీ మంత్రి 'కన్నా' వ్యాఖ్యలు

**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి దురహంకారంతో వచ్చేఎన్నికల్లో వైకా పాకు అభ్యర్థులే దొరకరని, తనకు, తనపార్టీకి ఎదురైన పరాభవం భరించలేక జగన్ రాష్ట్రం విడిచి వెళ్లిపోవటం ఖాయమని మాజీ మంత్రి సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బ్రిటీషువారిని ఆదర్శంగా తీసుకున్న జగన్‌రెడ్డి ప్రజలిచ్చిన అధికారంతో రాష్ట్రాన్ని దోచేసి, దేశంలోనే గొప్ప ధనవంతుడ్ని కావాలన్న తన కోరికను నేరవేర్చుకోవటం కోసం అయిదేళ్ల దుర్మార్గపు పాలన సాగించారని 'కన్నా' దుయ్యబట్టారు. శని వారం టిడిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడి యాతో మాట్లాడారు.. జగన్ రెడ్డి విచ్చలవిడి దోపిడీ,అధికారం తలకెక్కిన అహంకారం కార ణంగా వైకాపా ఎమ్మెల్యేలు, ఎంపిలే పక్క చూపులు చూస్తున్నారని అన్నారు. వచ్చేఎన్నికల్లో వైకాపా తరపున పోటీకి అభ్యర్థులు దొరక్క పార్టీమూసేసి, జగన్‌రెడ్డే రాష్ట్రం విడిచి పోవటం ఖాయమన్నారు.

**CSB Bank**
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 801 | DUPPITURU | MERUGU SURESH | 4494504 | 1 | 43901.17 | 9.37 |
| 802 | DUPPITURU | YERIPALLI PRABHAKAR | 4508599 | 1 | 201175.39 | 41.05 |
| 803 | DUPPITURU | MERUGU RAJARAO | 4518072 | 1 | 44518.43 | 9.03 |
| 804 | DUPPITURU | CHAPPA GOVINDA RAO | 4519278 | 1 | 13196.48 | 2.77 |
| 805 | DUPPITURU | KOTHALA SWAMI | 4520209 | 1 | 25747.36 | 5.3 |
| 806 | DUPPITURU | GANAGALLA APPALARAJU | 4520503 | 1 | 65059.26 | 13.15 |
| 807 | DUPPITURU | KOTHALA JYOTHI | 4524728 | 3 | 410894.73 | 83.85 |
| 808 | DUPPITURU | KUNCHA RUPENDRA | 4525409 | 1 | 141865.72 | 28.96 |
| 809 | DUPPITURU | SURADA RAMANA | 4529710 | 1 | 210988.2 | 43.08 |
| 810 | DUPPITURU | CHINTAKAYALA DEMUDU | 4532490 | 1 | 162705.19 | 32.86 |
| 811 | DUPPITURU | MUMMADIVARAPU KAMESWARARAO | 4538577 | 1 | 57564.54 | 11.79 |
| 812 | DUPPITURU | KARUKU NAGARAJU | 4544996 | 1 | 114130.9 | 22.95 |
| 813 | DUPPITURU | MERUGU APPALARAJU | 4546014 | 2 | 242075.85 | 49.69 |
| 814 | DUPPITURU | SALAPU KUMARI | 4547952 | 1 | 174219.61 | 35.58 |
| 815 | DUPPITURU | PUKKALLA SOMARAJU | 4548523 | 2 | 32663.39 | 7.23 |
| 816 | DUPPITURU | CHAPALA SRIRAMULU | 4558566 | 1 | 152951.81 | 31.3 |
| 817 | DUPPITURU | KAMBALA CHIRANJIVI | 4566035 | 1 | 17576.81 | 3.6 |
| 818 | DUPPITURU | DHARMIREDDI SRINIVASARAO | 4566960 | 1 | 217807.57 | 44.18 |
| 819 | DUPPITURU | NANEPALLI NARASINGA RAO | 4570772 | 1 | 220782.68 | 44.48 |
| 820 | DUPPITURU | NANEPALLI SRIHARI | 4570814 | 1 | 111224.05 | 22.55 |
| 821 | DUPPITURU | PUKKALLA APPALARAJU | 4585000 | 1 | 105400.46 | 21.2 |
| 822 | DUPPITURU | YAJJALA RAJABABU | 4596227 | 2 | 132566.89 | 27.84 |
| 823 | DUPPITURU | BOLEM GANESH | 4601047 | 1 | 107141.11 | 27.67 |
| 824 | DUPPITURU | NAMBURI LALITHA | 4604358 | 2 | 168755.21 | 34.39 |
| 825 | DUPPITURU | SEERAM RAJU | 4624745 | 1 | 25399.17 | 5.15 |
| 826 | DUPPITURU | RAYI RAGHUBABU | 4627360 | 1 | 74417.9 | 15.16 |
| 827 | DUPPITURU | BADDI SRINU | 4633075 | 1 | 25513.29 | 5.2 |
| 828 | DUPPITURU | KUNDRAPU SIVAJI | 4640428 | 1 | 40699.51 | 8.32 |
| 829 | DUPPITURU | NAMBARI SREENU | 4641436 | 1 | 55308.14 | 11.4 |
| 830 | DUPPITURU | BATTI SAIRAM | 4641821 | 1 | 153860.66 | 31.69 |
| 831 | DUPPITURU | SESETTI AYYALA RAJU | 4651325 | 2 | 332532.94 | 67.11 |
| 832 | DUPPITURU | POLINATI BALA GANGADHAR | 4651520 | 1 | 53899.18 | 10.88 |
| 833 | DUPPITURU | UMMIDI SATISH | 4659863 | 1 | 44104.96 | 8.92 |
| 834 | DUPPITURU | DEVARA TULASI | 4660298 | 1 | 89519.54 | 18.37 |
| 835 | DUPPITURU | YEJJALA SRINIVAS | 4661858 | 1 | 128782.01 | 26.22 |
| 836 | DUPPITURU | PEMMADA LAXMI | 4661977 | 1 | 142460.49 | 28.94 |
| 837 | DUPPITURU | SAMMETTLA NANAJI | 4662910 | 2 | 142547.34 | 29.2 |
| 838 | DUPPITURU | YERUBANDI BHANU NAGA SAI | 4662932 | 1 | 117199.49 | 23.85 |
| 839 | DUPPITURU | SEERA SANYASIRAO | 4663002 | 2 | 333734.16 | 68.09 |
| 840 | DUPPITURU | YAJJALA KASUDU | 4664098 | 3 | 481257.66 | 98.46 |
| 841 | DUPPITURU | MOLLI RAMA NOOKA APPARAO | 4666821 | 2 | 173997.4 | 36.19 |
| 842 | DUPPITURU | PITHANI SRINIVASA RAO | 4675557 | 1 | 86902.62 | 19.7 |
| 843 | DUPPITURU | MERUGU TATARAO | 4675765 | 1 | 16429.94 | 3.4 |
| 844 | DUPPITURU | KOLLI BANUSAI ESWAR | 4676148 | 1 | 124699.14 | 25.6 |
| 845 | DUPPITURU | PERLA NOOKARAJU | 4676241 | 1 | 65197.62 | 13.48 |
| 846 | DUPPITURU | GANGIRI BABURAO | 7549029 | 2 | 385482.28 | 79.25 |
| 847 | DUPPITURU | DHARMIREDDY APPARAO | 7592391 | 1 | 509514.02 | 105.42 |
| 848 | DUPPITURU | GANAGALLA SOMESH | 7600837 | 3 | 514283.66 | 103.76 |
| 849 | DUPPITURU | DHARMIREDDI NARSINGARAO | 7607155 | 1 | 573165.25 | 115.42 |
| 850 | DUPPITURU | SENNAMSETTI GOWRI SANKAR RAO | 7612909 | 1 | 365185.78 | 74.38 |
| 851 | DUPPITURU | KADIMISETTY BHAVANI SHANKAR | 7616101 | 1 | 473743.65 | 95.6 |
| 852 | DUPPITURU | POLISETTI SAI TEJA | 7620197 | 1 | 386532.16 | 77.95 |
| 853 | DUPPITURU | JAMPA MENAKA | 7622667 | 2 | 253959.14 | 52.54 |
| 854 | DUPPITURU | BANDARU PADMA | 7633463 | 1 | 401569.26 | 83.29 |
| 855 | DUPPITURU | VANAPALLI SANYASI RAO | 7633979 | 2 | 276193.52 | 56.16 |
| 856 | DUPPITURU | YERIPALLI SATTAYYA | 7666517 | 2 | 1019319.42 | 208.06 |
| 857 | DUPPITURU | VATSAVAI SRINIVAS RAJU | 7689378 | 1 | 116069.4 | 23.53 |
| 858 | DUPPITURU | LALAM CHIRANJEEVI | 7742234 | 1 | 305778.03 | 72.05 |
| 859 | DUPPITURU | SETTI NANI | 7751020 | 1 | 458501.8 | 93.91 |
| 860 | KOTHAKOTA | YARRA SRINU | 4521602 | 1 | 24929.87 | 5 |
| 861 | KOTHAKOTA | RAGHAMANDA RAMA | 4532852 | 1 | 283488.25 | 57.3 |
| 862 | KOTHAKOTA | ULLI DEMUDU | 4542141 | 2 | 66396.17 | 15 |
| 863 | KOTHAKOTA | KOLANTI SATYAVATHI | 4573610 | 1 | 155183.16 | 33 |
| 864 | KOTHAKOTA | ADDHIPALLI ANANDH | 4575723 | 3 | 853813.71 | 174.1 |
| 865 | KOTHAKOTA | VEMAVARAPU RAMESH | 4581770 | 2 | 332814.97 | 81 |
| 866 | KOTHAKOTA | RONGALA VENKATESH | 4588114 | 1 | 193663.56 | 39 |
| 867 | KOTHAKOTA | NANDAMURI RAMA MURTHY DORA | 4599935 | 1 | 153293.11 | 36.8 |
| 868 | KOTHAKOTA | DONKA LOVA RAJU | 4607985 | 1 | 214253.21 | 45.8 |
| 869 | KOTHAKOTA | VISARAPU ALEKHYA | 4629850 | 2 | 279980.53 | 58.1 |
| 870 | KOTHAKOTA | VISARAPU VIJAYALACHA RAMARAJU | 4641898 | 1 | 205276.42 | 43.1 |
| 871 | KOTHAKOTA | NELLURI LAXMI | 4643402 | 1 | 14340.62 | 3.5 |
| 872 | KOTHAKOTA | CHAMBAKAYALA SURYA PRASANNA | 4643575 | 1 | 142634.95 | 28.7 |
| 873 | KOTHAKOTA | AMALAKANTI VARALAXMI | 4644325 | 1 | 220557.04 | 44.4 |
| 874 | KOTHAKOTA | APPANNA MADHAVI | 4644349 | 3 | 362438.18 | 73.2 |
| 875 | KOTHAKOTA | KOTA KONDABABU | 4645445 | 1 | 49680.12 | 11.9 |
| 876 | KOTHAKOTA | KODAM KUMARI | 4646387 | 1 | 110473.06 | 24.7 |
| 877 | KOTHAKOTA | BANTU RAJINI | 4648428 | 1 | 84588.97 | 17 |
| 878 | KOTHAKOTA | RAJANA AYODYA | 4652810 | 1 | 90881.17 | 21.6 |
| 879 | KOTHAKOTA | PASAPU SATYAVATHI | 4654463 | 1 | 81475.36 | 16.5 |
| 880 | KOTHAKOTA | KOORAKULA SUDHAKAR | 4655454 | 1 | 148402.39 | 30 |
| 881 | KOTHAKOTA | UGGINA MOHAN NARAYANA | 4659515 | 1 | 22078.98 | 4.6 |
| 882 | KOTHAKOTA | YELAAMARTHI VENKATESH | 4660600 | 1 | 192743.34 | 39.1 |
| 883 | KOTHAKOTA | YALAMARTHI SAI KALYANI | 4660663 | 1 | 197213.18 | 40 |
| 884 | KOTHAKOTA | MOGALATURTY NANAJI | 4661091 | 1 | 51329.53 | 10.4 |
| 885 | KOTHAKOTA | KOTA MANI | 4662104 | 1 | 76742.77 | 17.8 |
| 886 | KOTHAKOTA | VADDADI SRINU | 4663143 | 2 | 138210.47 | 28.1 |
| 887 | KOTHAKOTA | VANASETTI PRASAD | 4665538 | 1 | 26400.56 | 5.4 |
| 888 | KOTHAKOTA | PINAPATRUNI DURGAVASU | 4667099 | 1 | 176077.54 | 36.9 |
| 889 | KOTHAKOTA | MALICHETLA RAVI | 4669167 | 1 | 54593.7 | 11.2 |
| 890 | KOTHAKOTA | KONA MANI | 4670725 | 1 | 80139.76 | 20 |
| 891 | KOTHAKOTA | CHINNAM KRISHNA | 4672672 | 1 | 15157.18 | 3.1 |
| 892 | KOTHAKOTA | YEDDU ARUN KUMAR | 4674237 | 1 | 123967.44 | 25.5 |
| 893 | KOTHAKOTA | PADAMATA SANYASI SETTI | 4674383 | 1 | 214055.7 | 44 |
| 894 | KOTHAKOTA | ULLI VIJAY KUMAR | 4675430 | 1 | 54377.07 | 11.6 |
| 895 | KOTHAKOTA | SOMALA ATCHIBABU | 4676508 | 1 | 21843.58 | 5.5 |
| 896 | KOTHAKOTA | PENUGONDA SARATH | 7596175 | 1 | 354067.78 | 72.3 |
| 897 | KOTHAKOTA | PENTAPATI RAMAKRISHNA | 7600435 | 1 | 187223.69 | 52.4 |
| 898 | KOTHAKOTA | CHALLA SWAMI | 7604959 | 2 | 226599.2 | 46 |
| 899 | KOTHAKOTA | CHEBROLU SRINIVAS | 7605441 | 1 | 26542.47 | 5.4 |
| 900 | KOTHAKOTA | KOSIREDDI SARVESWARARAO | 7608560 | 1 | 171057.01 | 35 |
| 901 | KOTHAKOTA | RAMOJU SAI KUMAR | 7609359 | 1 | 12771.5 | 2.6 |
| 902 | KOTHAKOTA | GADABARI CHINNA RAJU BABU | 7612181 | 1 | 15288.34 | 3.1 |
| 903 | KOTHAKOTA | CHITRADA RAJU | 7613772 | 1 | 21851.08 | 6.8 |
| 904 | KOTHAKOTA | BAVIRI VANI | 7615532 | 2 | 43787.71 | 15.2 |
| 905 | KOTHAKOTA | GANJI RAJUKUMAR | 7630458 | 1 | 26053.59 | 5.3 |
| 906 | KOTHAKOTA | KONA RAJULAMMA | 7635309 | 3 | 413960.53 | 84.7 |
| 907 | KOTHAKOTA | KOSIREDDY LATCHA | 7643708 | 1 | 581426.09 | 118.4 |
| 908 | KOTHAKOTA | RAJANA RAMESH | 7668654 | 1 | 139789.82 | 34.1 |
| 909 | KOTHAKOTA | KOLANTI RAJUBABU | 7680114 | 2 | 300026.4 | 61.2 |
| 910 | KOTHAKOTA | KEDARISETTY CHINNA KAMAYYASETTY | 7732321 | 1 | 596579.47 | 122.4 |
| 911 | KOTHAKOTA | KORNNI NAGA SESHU | 7732759 | 1 | 356262.93 | 71.9 |
| 912 | VADLAPUDI | DOWLAPALLI JAMPANNA | 3999404 | 1 | 158525.14 | 32.9 |
| 913 | VADLAPUDI | INDALA SANDHYA | 4452386 | 2 | 840141.12 | 170.6 |
| 914 | VADLAPUDI | BODALA SIVAJI | 4461240 | 2 | 343590.83 | 71.1 |
| 915 | VADLAPUDI | KOLA UMA SHANKAR | 4491272 | 1 | 367649.39 | 75 |
| 916 | VADLAPUDI | SHAIK SHAFI | 4492571 | 1 | 103268.89 | 22.3 |
| 917 | VADLAPUDI | YEDURU ARJUN | 4500937 | 1 | 156224.46 | 32.1 |
| 918 | VADLAPUDI | DEERGHASI ADINARAYANA | 4528231 | 1 | 108297.01 | 22.5 |
| 919 | VADLAPUDI | RUDRA CHANDRA SEKHARAVARA PRASAD | 4531423 | 2 | 218065.76 | 48.4 |
| 920 | VADLAPUDI | TARINI RATNAKUMAR | 4536842 | 2 | 187700.81 | 38.9 |
| 921 | VADLAPUDI | CHITTURI SATYA RAJESH | 4537606 | 1 | 44435.26 | 9.3 |
| 922 | VADLAPUDI | GORSA SATTIBABU | 4541302 | 2 | 238827.91 | 48.5 |
| 923 | VADLAPUDI | BAJANGI KAMESWARARAO | 4541692 | 1 | 106926.95 | 21.8 |
| 924 | VADLAPUDI | ARAJALLA DASU | 4552186 | 1 | 205146.4 | 42.7 |
| 925 | VADLAPUDI | MALLA RAMADEVI | 4552529 | 1 | 113419.97 | 23.1 |
| 926 | VADLAPUDI | KIKKATA SATYAM | 4554586 | 1 | 49601.67 | 10.5 |
| 927 | VADLAPUDI | SABBAVARAPU VINEET | 4574702 | 2 | 212048.21 | 43.6 |
| 928 | VADLAPUDI | BHAMIDIPATI BHAVANI | 4576331 | 1 | 54358.42 | 11.4 |
| 929 | VADLAPUDI | ALLAM SYAMA SUNDAR RAO | 4610483 | 1 | 121597.51 | 24.6 |
| 930 | VADLAPUDI | ADADA SAIRAM | 4620810 | 1 | 115117.89 | 23.9 |
| 931 | VADLAPUDI | KONATHALA BHAGYANAGESWARI | 4624970 | 1 | 66409.03 | 13.7 |
| 932 | VADLAPUDI | THALLURI ANIL KUMAR | 4641107 | 1 | 20531.65 | 4.2 |
| 933 | VADLAPUDI | SURISETTY KUMARI | 4643089 | 2 | 75134.88 | 15.6 |
| 934 | VADLAPUDI | KANITHI HARI | 4643775 | 1 | 15191.77 | 4.9 |
| 935 | VADLAPUDI | DAMARASINGI UDAYKUMAR | 4645446 | 1 | 78381.8 | 16 |
| 936 | VADLAPUDI | GANTYADA KISHORE KUMAR | 4645741 | 1 | 217224.59 | 43.9 |
| 937 | VADLAPUDI | SURJA NAGA SUNITHA | 4645962 | 1 | 72323.58 | 14.6 |
| 938 | VADLAPUDI | SALLA SANDEEP | 4646389 | 3 | 266512.55 | 54.8 |
| 939 | VADLAPUDI | UTTARAVALLI MADHURI | 4650616 | 1 | 26634.2 | 5.6 |
| 940 | VADLAPUDI | MANDI AMMALU | 4650810 | 2 | 543951.64 | 112.7 |
| 941 | VADLAPUDI | GALI VENKATA NARASIMHA SANDHYA | 4663421 | 1 | 125940.72 | 25.8 |
| 942 | VADLAPUDI | SIMHADRI NOOKA RAJU | 4669240 | 1 | 14318.47 | 3 |
| 943 | VADLAPUDI | ADDURI VINOD | 4670539 | 1 | 13224.1 | 2.8 |
| 944 | VADLAPUDI | CHUKKA SRINIVASA RAO | 4671259 | 1 | 215593.37 | 44.6 |
| 945 | VADLAPUDI | KANDIPALLI VENKATESH | 4671282 | 1 | 211243.52 | 43.6 |
| 946 | VADLAPUDI | SARIPALLI GANAPATHI | 4674542 | 1 | 30513.61 | 6.3 |
| 947 | VADLAPUDI | BATTULA RAJA SEKHAR | 4675171 | 1 | 73759.78 | 16.4 |
| 948 | VADLAPUDI | NATRA SIRISHA | 7396861 | 1 | 331876.56 | 68.4 |
| 949 | VADLAPUDI | KONDAPALLI JAGADEESWARI | 7424440 | 1 | 50239.67 | 10.5 |
| 950 | VADLAPUDI | RAJESH PINAPOTHULA | 7509989 | 1 | 454348.45 | 93.2 |
| 951 | VADLAPUDI | LANKA GANGA BHAVANI | 7511106 | 2 | 443653.39 | 92.1 |
| 952 | VADLAPUDI | PONDRATI CHINNAMMUDU | 7544168 | 3 | 858779.1 | 175.6 |
| 953 | VADLAPUDI | BATTINA SRINU | 7554350 | 2 | 892178.89 | 183.6 |
| 954 | VADLAPUDI | DRONADRI VENKATA SATYANARAYANA | 7555240 | 1 | 13333 | 2.7 |
| 955 | VADLAPUDI | CHOTA SEBOKO | 7563272 | 2 | 983733.82 | 202 |
| 956 | VADLAPUDI | MALLEDI APPALA RAJU | 7585219 | 1 | 218631.56 | 45.38 |
| 957 | VADLAPUDI | BATTINA GANGATALLI | 7585307 | 1 | 539052.21 | 111.3 |
| 958 | VADLAPUDI | NAKKA SRINIVASA RAO | 7586221 | 1 | 179760.61 | 37.2 |
| 959 | VADLAPUDI | BALIREDDY VENKATA SURYA PRAKASH RAO | 7588727 | 1 | 187987.83 | 38.6 |
| 960 | VADLAPUDI | LANKE ANURADHA | 7590878 | 1 | 151183.38 | 31 |
| 961 | VADLAPUDI | BADDA NARASINGA RAO | 7595024 | 2 | 420966.23 | 86.9 |
| 962 | VADLAPUDI | JERRIPOTULA VARALAKSHMI | 7620048 | 1 | 138532.35 | 27.9 |
| 963 | VADLAPUDI | PANCHADARLA RAMAKRISHNA | 7627839 | 3 | 1078938.9 | 221.4 |
| 964 | VADLAPUDI | S V M SRINIVASAN | 7630936 | 1 | 1618741.46 | 336.3 |
| 965 | VADLAPUDI | S SHABERNA SREE | 7631009 | 1 | 1867125.42 | 388.6 |
| 966 | VADLAPUDI | YERRA PADMA SUGUNA MANI | 7650759 | 2 | 407513.84 | 82.6 |
| 967 | VADLAPUDI | MANDALI VISHNU VARDHAN RAO | 7673597 | 1 | 290843.97 | 72 |
| 968 | VADLAPUDI | PUCCHA APPALAREDDY | 7678456 | 2 | 708159.65 | 144.6 |
| 969 | VADLAPUDI | KURMAPU RAVI | 7679745 | 1 | 122047.12 | 25.1 |
| 970 | VADLAPUDI | REDDY LAKSHMI | 7690519 | 1 | 1274014 | 260.6 |
| 971 | VADLAPUDI | KANDREGULA SUSMITHA | 7692861 | 1 | 256116.66 | 52.3 |
| 972 | VADLAPUDI | K RAGA MANJARI | 7694144 | 2 | 879672.65 | 178.8 |
| 973 | VADLAPUDI | KANDREGULA RAJIV KUMAR | 7710207 | 1 | 461049.4 | 94.3 |
| 974 | VADLAPUDI | CHINIGE SUNITHA | 7712108 | 1 | 661291.44 | 134.4 |
| 975 | VADLAPUDI | SURJA HYMAVATHI | 7720693 | 3 | 1496379.47 | 309.6 |
| 976 | VADLAPUDI | MANEPALLI JASWITHA | 7728723 | 2 | 927176.79 | 187.8 |
| 977 | VADLAPUDI | VENNAM DAVID RAJU | 7730564 | 2 | 101594.02 | 20.5 |
| 978 | VADLAPUDI | PILLI RAMA KRISHNA | 7749390 | 1 | 91807.99 | 18.9 |
| 979 | VADLAPUDI | KAKI LEELA KUMARI | 7749525 | 1 | 394891.42 | 81.1 |
| 980 | VADLAPUDI | CHUKKA SURYANARAYANA | 7750672 | 2 | 3065620.8 | 651.7 |
| 981 | VADLAPUDI | CHUKKA SUSILA | 7750702 | 1 | 2680959.85 | 557.8 |
| 982 | VADLAPUDI | MAJJI RAMESH | 7751098 | 1 | 213677.28 | 43.8 |
| 983 | VADLAPUDI | DASARI USHA RANI | 7752958 | 1 | 423484.82 | 86.6 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

VISAKHAPATNAM | 04 February 2024

## గిరిజనులకు మేలు చేయాలన్నదే జగనన్న తపన
### కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త



గిరిజనులకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ తపనని ఆ దిశగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. రూ.23 లక్షల ఎస్ఎపిఎ నిధులతో పాడేరు మండలం గుడివాడ గ్రామంలో నిర్మించిన సామాజిక భవనాన్ని ఆమె స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి నేటి వరకు గిరిజనుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం మనం చూస్తున్నామన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే గత ప్రభుత్వాలు మన సంపదలను దోచుకుపోవడానికి కుదుర్చుకున్న బాక్సైట్ ఒప్పందం జీవో 97 రద్దు చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత పోడు వ్యవసాయం చేసుకుంటూ బ్రతకడమే కష్టంగా ఉన్నా గిరిజనులకు ఆర్ఓఎఫ్ పట్టాలిచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. ఇది చరిత్రలోనే రికార్డుగా పేర్కొన్నారు. ఇక ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ ఇవ్వని విధంగా గిరిజన ప్రాంతంలో సికిల్ సెల్ అనేమియా బాధితులకు ఆదుకోవాలని ఉద్దేశంతో వారికి పౌష్టికాహారం నిమిత్తం 10,000 పెన్షన్ ప్రతినెలా ఇస్తుందని పేర్కొన్నారు. ఇలా ప్రతి విషయంలోనూ గిరిజనులకు మేలు జరిగే నిర్ణయాలు జగన్మోహన్ రెడ్డి తీసుకున్నారని అందుకే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు మనమంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ ఇంజినీర్ అనుదీప్ పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఏఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, జిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మినుములు సరస్వతి, సర్పంచులు గొల్లోరి నీలకంఠం, కిల్లి కృష్ణ, జిలుగు బోయిన ఈశ్వరరావు, పసుపుల సత్యనారాయణ, ఎంపీటీసీలు కుంతూరు నరసింహమూర్తి, దోసూరు గంగరాజు, సీనియర్ నాయకులు రమణ, మోద బాబూరావు, మినుముల కన్నాపాత్రుడు, సమరెడ్డి ఊర్వశిరాణి, అల్లాడ నగేష్, కొట్టగుళ్లి నాగేంద్ర, రంగసింగి రామ్ నాయక్, స్థానిక సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, స్థానిక ఎంపిటిసి గంగపూజారి శివ పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలి

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులోని ఐటిడిఏ కార్యాలయం ముందు శని వారం రోజున కూడా రిలే దీక్షలు కొనసాగిం చారు. జిల్లా అధ్యక్షుడు వై విల్సన్‌బాబు అధ్యక్షతన ఈ రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ రిలే నిరసన దీక్షలో జిల్లా ఆఫీస్ బేరర్స్, ఆడిట్ కమిటీ మెంబర్లు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విల్సన్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయు లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు డిఏ, ఏరియర్లు, సరెండర్ లీవులు, పిఎఫ్, ఏపీ జీఎల్ఐ లోన్లు, 12వ పిఆర్సి 30శాతం ఐ.ఆర్ చెల్లించాలని, అప్రెంటిస్ విధానాన్ని 14 సంవత్సరాల పాటు పోరాడి రద్దు చేయించుకున్నాం. మరల ఇప్పుడు ఈ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల తర్వాత డిఎస్సీని ప్రకటిస్తూ రెండు సంవత్సరాలపాటు గౌరవ వేతనం ఇస్తామంటూ మరల అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశ పెడుతుంది ఈ ప్రభుత్వం ఈ అప్రెంటిస్ విధానాన్ని తొలగించి డిఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీక్షలో యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి మహేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఎన్నో సార్లు ఉద్యోగ సంఘాలు వినతులు విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం కావడంతోనే రిలే దీక్షలు చేపట్టవలసి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల ఆర్థిక బకాయిలు చెల్లించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు, జిల్లా సహాధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దేముడు, జిల్లా కార్యదర్శి జి.రామారావు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ కె.రఘునాథ్, జిల్లా ఐక్య ఉపాధ్యాయ పత్రిక బాధ్యులు కె ఆంధ్రయ అడ్డతీగల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, రాఘవులు, దేవీపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, చిన్ని బాబు, మారేడుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి కె కృష్ణారెడ్డి, పెదబయలు మండల అధ్యక్షులు యు గంగరాజు, జి.మాడుగుల అధ్యక్షులు శెట్టి గంగాధర్ పెదబయలు మండల అధ్యక్షుడు జి.సతీష్, సీనియర్ నాయకులు జి ప్రసాద్ నాగ ప్రసాద్, వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులు ముగిసిన...వేతనాల్లేవ్
### రైతు భరోసా కేంద్రాల ప్రత్యేక సిబ్బంది గగ్గోలు డబ్బుల కోసం జిల్లా లో 140 మంది ఎదురు చూపు


పాడేరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతు భరోసా కేంద్రాల్లో తాత్కాలిక ప్రాతిపదికన నియమించిన సిబ్బందికి వేతనాలు అందక అవస్థలుపడు తున్నారు. కేవలం 2 నెలల కాల పరిమితికి వీరిని నియమించారు.. గడువు పూర్తయినా వేత నాలు చెల్లించకలేదని ఆవేదన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం ఏటా మార్పులు చేస్తుంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తరువాత సహకార సంఘాలను పక్కన పెట్టి, ధాన్యం కొనుగోలు బాధ్యతలను రైతు భరోసా కేంద్రాలకు అప్పగించింది. దీనికి సంబంధించిన పనులు ఖరీఫ్, రబీ సీజన్లో రెండు నెలలు చొప్పున పనిచేసేలా టెక్నికల్ అసిస్టెంట్ (టీ ఏ), డేటా ఎంట్రీ ఆపరేటర్ (డిఏ) పోస్టులను సృష్టించింది. పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఈ కొలువులను తాత్కాలికంగా భర్తీ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్లకు 15 వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 12 వేలు చొప్పున వేతనం చెల్లించాలని నిర్ణయించారు. ధాన్యం తేమ శాతంతో పాటు నాణ్యత పరిమాణాలు లెక్కించడం, వాటిని తూకం వేసి, ట్రక్ షీట్ రషీద్ పొంది, మిల్లులకు కేటాయించే బాధ్యతలను వారికి అప్పగించారు. ఈ ఏడు అల్లూరి జిల్లాలో ధాన్యం, రాగుల కొనుగోలు కోసం సుమారు 140 మందిని రెండు నెలలు పనిచేసేలా నియమించారు. రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విధులు నిర్వహించారు. రంపచోడవరం, చింతూరు, పాడేరు డివిజన్ లలో ధాన్యం మరియు రాగులు కొనుగోళ్లు పూర్తయిన ఇప్పటి వరకు జీతాలు అందజేయకపోవటంతో తాత్కాలిక సిబ్బంది ఆందోళన చెందు తున్నారు. కాగా ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీకను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు రెండు నెలల జీతాలు విడుదల చెయ్యాలని వినతిపత్రం అందించిన స్పందన సూన్యం అని వారు వాపోతున్నారు. వేతనాలు త్వరగా చెల్లించాలని కోరుతున్నారు.

## గిరిజన యువ ప్రగతి సంస్థ వ్యవస్థాపకులు కుర్ర బోయిని సింహాచలంకు సోషల్ సర్వీస్‌పై 'డాక్టరేట్'

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



2011 సంవత్సరంలో గిరిజన ప్రాంతంలో సేవా చేయాలనే ఉద్దేశంతో గిరిజన యువ ప్రగతి అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి గత 11 సంవత్సరాలు పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న గిరిజన యువ ప్రగతి సంస్థ వ్యవస్థాపకులు కుర్ర బోయిని సింహాచలంకు డాక్టరేట్ యునైటెడ్ నేషన్ భూషణ్ యూనివర్సిటీ ఫర్ పొలెన్ స్టడీస్, సౌత్ కొరియా వారు డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా చెన్నైలో ప్రముఖ హోటల్లో రిజిస్ట్రార్ చేతుల మీదుగా కుర్రబోయిన సింహాచలంకు ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టరేట్‌ను ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ సమస్య చాల ఎక్కువ ఉండటం గమనించి నిరుద్యోగ సమస్య నిర్మూలించాలి అనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి 10 వేల మంది నిరుద్యోగులకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి 8 వేల మందికి ఉపాధి కల్పించడం.. 11 సంవత్సరాలుగా నిరుద్యోగ నిర్మూలన అనే అంశం పై కృషి చేయడం వలన డాక్టరేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల యూనివర్సిటీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ అవార్డు ప్రదానం చేసిన యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు, యూనివర్సిటీ ప్రముఖులకు సింహాచలం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న గుజరాత్, రాజస్థాన్ ఎమ్మెల్యేలు

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



మన్య ప్రజల ఇల వేల్పు పాడేరు శ్రీమోదకొం డమ్మ వారిని గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన గిరిజన ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. అలాగే పురాతన శివాలయంలో శ్రీ భ్రమరాంబ నీలకంఠేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, రామారావు, ఆలయ కమిటీ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేపీ నాయకులు తమర్ల ప్రసాదుచరణ్, ముఖి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను కలిసిన “మేడేటి”

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడేటి శంకర్ ఢిల్లీలో జరిగిన ప్రత్యేక నిరసన కార్యక్రమంలో భాగంగా మర్యాద పూర్వకంగా కలిశారు. శంకర్ తో పాటు పీసీసీ ప్రధాన కార్యదర్శి జగత శ్రీను కూడా ఉన్నారు.

## వ్యవసాయానికి పగటిపూట విద్యుత్ సౌకర్యం కల్పించండి.. ఏఈకి వినతి...

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ పంపు మీటర్లకు ఉదయం నుంచి సాయంత్రం వరకు నీరు పెట్టుకునేందుకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఏఈ కృష్ణకి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అర్ధరాత్రి సమయంలో నీటి సరఫరా ఇవ్వడం వలన పాములు పెడితే ఎక్కువగా ఉంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని సాయంత్రం వరకు వ్యవసాయానికి నీరు పెట్టుకునేం దుకు అవకాశం కల్పించాలని రైతులు కోరారు. స్పందించిన ఏఈ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేస్తానని చెప్పారు. ఏఈని కలిసిన వారిలో రైతులు అయినంపూడి సురేష్ వర్మ, కొలుకులూరి సురేష్ వర్మ, మాజీ సర్పంచ్ గింజల రాంబాబు, ఇందుకూరి నాగమణి రాజు, సూర్యనారాయణ రాజు తదితరులు ఉన్నారు.

## మెరక ప్రాంతపు విద్యుత్ సమస్యను వైవి దృష్టికి తీసుకెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులు...

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



వైఎస్సార్ ఉత్తరాంధ్ర జిల్లాలు కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ నాయకత్వంలో మెరక ప్రాంతపు విద్యుత్ సమస్యపై ఆయన దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. ఈ మేరకు నానాజీ వైవి సుబ్బారెడ్డికి మండలంలోని గొడి చెర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి 18 గ్రామాలకు విద్యుద్ సమస్య, అక్కడ విద్యుత్ సబ్ స్టేషన్ సుమారు 8 సంవత్సరముల క్రితం ఏర్పాటు చేసారు. సదరు గొడిచెర్ల సబ్ పరిధిలో మెరక గ్రామాలకు మధ్యలో రైల్వే ట్రాక్ ఉండడంతో రెండు ట్రాకులు మధ్య నుంచి మీదగా లైన్లు అండర్ గ్రౌండ్ కేబుల్ చేసి జగన్నా థపురం, దొంకాడ, రేబాక, కొత్తూరు, రమణయ్యపేట, దోసలపాడు, చీడిక, కొత్తూరు తదితర గ్రామాల కు నిరంతరం విద్యుత్ సరఫరా చేయవలసియున్నది. 10-10-2023 తమ శాఖ ఎస్ఇ రాజశేఖర్ వారు సదరు గ్రామాలను పరిశీలించి నక్కపల్లి ఏఈ వారికి ఎస్టిమేషన్ తయారు చేసి పంపించ వలసినదిగాఆదేశించియున్నారు. సదరు గ్రామాలకు నిరంతరం విద్యుత్ నిమిత్తం రూ.17,41,600లు నక్కపల్లి ఏఈ వారు అనకాపల్లి ఎస్ఈ వారికి నివేదిక పంపించియున్నారు. గతంలో విశాఖపట్నం సియండి తే.30-10-2023, తే.29-1-2024న ఆర్జీ సమర్పించి ఉన్నామని వైవికి వివరించారు. ఈ మేరకు స్పందించిన వైవి సుబ్బారెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కృషి చేస్తామని గ్రామస్తులకు నాయకులకు హామీ ఇచ్చారు. ఈ విషయంపై వైవి సుబ్బారెడ్డి స్పందించిన తీరు పట్ల రామకృష్ణ, నానాజీ, సర్పంచ్ కొండలరావు, మెరక ప్రాంతపు నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.


## సీఐ విజయ్‌కుమార్‌ని సత్కరించిన మత్స్యకారులు....

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబటి విజయ్ కుమార్‌ను ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య ఆధ్వర్యంలో మత్స్యకార జేఏసీ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఉన్న పలు మత్స్య కార సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయనను కలిసిన వారిలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు అర్జల్లి శ్రీను, అనకాపల్లి జిల్లా రాజకీయ వ్యవహారాల కార్యదర్శి గరికిన. నూకరాజు, అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు పెదకాపు తాతారావు, నక్కపల్లి మండల అధ్యక్షులు పిక్కి నూకనాథం, నక్కపల్లి మండల యూత్ కార్యదర్శి గరికన జగదీష్ తదితర మత్స్యకారులు జేఏసీ సంఘ నేతలు పాల్గొన్నారు.

## బొత్సను కలిసిన వీసం



నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ విశాఖలోని శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా ఆయన దృష్టికి నక్కపల్లి మండలం మెరక ప్రాంతపు తరచూ ఏర్పడుతున్న విద్యుత్ సమస్య దిగు ప్రాంతంలో ఉన్న గ్రామాల కు పగటిపూట వ్యవసాయ బోరులకు విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు కృషి చేయమని ఆయనతో మాట్లాడారు. ఉన్నతాధికారు లతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే కంబాల జోగులు పల్లెల్లో విస్తృత పర్యటన...
### ఆదరిస్తున్న పార్టీ కార్యకర్తలు... ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు....

నక్కపల్లి, ఫిబ్రవరి3, ప్రభాతవార్త




రాజాం శాసనసభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పాయకరావు పేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు పరిచయ కార్యక్రమం పల్లె గ్రామాల్లో విస్తృతంగా జరుగుతుంది. శని వారం ఎస్.రాయవరం మండలం సైతారు పేట, ధర్మవరం అగ్రహారం, పెనుగొల్లు, వమ్మ వరం, గెడ్డపాలెం, తిమ్మాపురం, ఐ.గోకుల పాడు గ్రామాల్లో వైకాపా రాజ్యసభ అభ్యర్థి, ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు గొల్ల బాబూరావు ప్రత్యేక శ్రద్ధతో భుజం తట్టి ప్రోత్సహిస్తూ కార్యకర్తలకు జోగులను పరిచయం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో పాయకరావుపేట ఎంతో అభివృద్ధి చెందిందని ఆ అభివృద్ధిని చూసి రానున్న కాలంలో జోగులు నాయకత్వంలో రెండో దఫ్ఫు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధి చేసుకునేందుకు ఆయనను ఆదరించాలని బాబురావు ఎంతో మీకు జోగులు కూడా మీ ఇంటి వాడేనని నన్ను ఆదరించినట్లు తనని కూడా ఆదరించాలని ప్రతి ఒక్కరికి చెప్పారు. పార్టీ మండలం అధ్యక్షులు బొలిశెట్టి గోవింద్, శ్రీపతిరాజు, రామచంద్ర రాజు, జెడ్పీటీసీ కాకరదేవి, ఎంపిపి లోవలక్ష్మి, కొణతాల శ్రీనివాసరావు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, ఉమ్మడి విశాఖ జిల్లా మధ్యకార సంఘం చైర్మన్ మాత గురునాథం, మధు వర్మ, గుర్రం నానాజీ, వైస్ ఎంపీపీ అప్పన్న, మాజీ జెడ్పిటిసి నీలాద్రి, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ సందీప్, అద్దేపల్లి నూక నాయుడు, బాబిల ఆధ్వర్యంలో సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు జోగులకు అండగా ఉంటామని చెప్పడంతోపాటు ఘనంగా సత్కరిస్తున్నారు. కొంకుపూడి రామకృష్ణ ఉన్నారు. ముందుగా జోగులు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చంద్రబాబు రా కదలి రా సభను విజయవంతం చేయాలి
### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఈ నెల 5న మాడుగుల నియోజకవర్గంలో జరిగే చంద్రబాబు రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శనివారం అయ్యన్న నివాసం వద్ద నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ ఈ సభకు నర్సీపట్నం నియోజకవర్గం నుండి భారీ ఎత్తున తరలివెళ్లాలన్నారు. సీఎం జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకూ సుమారు 11లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. చేసిన అప్పులకు సంవత్సరానికి 80 వేల కోట్లు వడ్డీ కడతున్నారన్నాను. మరో 3 నెలల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. ఆ దిశగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జి రాజాన వీర సూర్యచంద్ర, నియోజకవర్గ పరిశీలకులు ఎంవివి.ప్రసాద్, మురళీకృష్ణరాజు, గొల్లపూడి పెద్దిరాజు, మండల నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎస్.రాయవరం మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం జరిగిన పరిచయ కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబురావు నాయకత్వంలో శాసనసభ్యులు, ప్రస్తుత సమన్వయకర్త కంబాల జోగులను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా పలుచోట్ల సత్కరించిన దృశ్యం... -నక్కపల్లి, ప్రభాతవార్త

### అమ్మ నీ బిడ్డ...నా ప్రాణ తమ్ముడును ..
## ఇంటికి తీసుకొచ్చా.. చూడమ్మా... ఎమ్మెల్యే గొల్ల బాబురావు..

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



అమ్మ నీ బిడ్డ.. నా తమ్ముడు ను.. నీకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటికి తీసుకొచ్చానమ్మా.. చూడమ్మా అంటూ.. పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, రాజ్యసభ అభ్యర్థి గొల్ల బాబూరావు మం డల వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తి తల్లితో మాట్లాడుతూ కన్నీరు పర్వతం అయ్యారు .. మండల వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తి జనవరి రెండో తేదీన రోడ్డు ప్రమాదానికి గురై



విశాఖపట్నం ఎంబి ఆసుపత్రిలో చికిత్స పొంది నెల రోజుల అనంతరం ఇంటికి తీసుకొచ్చిన విష యం తెలిసినదే.! నరసింహమూర్తికి ప్రమాదం జరిగినప్పటి నుంచి తీసుకొచ్చేంత వరకు ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రతిరోజు తన ఆరోగ్య పరిస్థితిలపై అందుతున్న మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి నేరుగా వెళ్లి పరిశీలించిన విషయం తెలిసినదే.! ఈ మేరకు నరసింహమూర్తి తల్లికి నా తమ్ముడిని తీసుకొస్తానని, చెప్పి ఆ మేరకు ఆసుపత్రి నుంచి నేరుగా తన కారులో తన ఇంటికి తీసుకు వచ్చి తల్లికి అప్ప చెప్పి అమ్మ ఇదిగో తమ్ముడని చెప్పే అప్పచెప్పారు. ఆ సందర్భంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తను కాపాడుకునే విషయంలో తనకు పూర్తిస్థాయిలో ధైర్యం కల్పించిన ఉత్తరాంధ్ర రీజన్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్‌లతోపాటు పార్టీ ముఖ్య నాయకులకు రుణపడి ఉంటానని చెప్పారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జరిగిన కష్టాన్ని గుర్తించి స్పందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 15 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేసి ఎప్పటికప్పుడు తన ఆరోగ్యం మీద పార్టీ పెద్దలు అడిగి తెలుసుకున్న విషయం మరిచిపోలేనిదని జగన్మోహన్ రెడ్డికి పార్టీ పెద్దలకి నరసింహ మూర్తి కుటుంబమే కాకుండా తను కూడా రుణపడి ఉంటానని చెప్పారు. నరసింహమూర్తి త్వరగా కోలుకోవాలని యధావిధిగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. పూర్తిగా కోలుకున్న తర్వాత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వద్దకు తీసుకెళ్తానని చెప్పారు. నరసింహమూర్తి కుటుంబీకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే గొల్ల బాబురావు పార్టీ పెద్దలకు రుణపడి ఉంటామని ఎన్నటికీ మరిచిపోమని అన్నారు. నరసింహ మూర్తిని పరామర్శించిన వారిలో శ్రీపతిరాజు మాత గురునాధరావు, పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, నూకు నాయుడు, సురకాసుల గోవిందు, గొర్ల నాగ అప్పలరాజు, అల్లు పార్వతి, రమణ, మల్లె లోవరాజు, శ్రీరామచంద్ర రాజు ఉన్నారు.

## దళితులకు అండగా టిడిపి....

నక్కపల్లి, ఫిబ్రవరి3, ప్రభాతవార్త



దళిత వర్గాలకు వారి సంఖ్యామానికి ఈనాడు ఏనాడైనా టిడిపి అండగా ఉంటాదని రానున్న కాలంలో వారి అభ్యున్నతకు చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని దళిత నాయకులు ఇంటింటికి తీసుకువెళ్లాలని రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని క్రిష్ టౌన్ షిప్ వద్ద ఆమె స్వగృహం వద్దలోని వివిధ దళిత సంఘాల నాయకులతో టిడిపి భవిష్యత్తు కార్యచరణపై ఇంటింటికి తీసుకెళ్లే మేనిఫెస్టో వివరాలపై చర్చించారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు పలు విషయాలను ఆమెకు వివరించగా వాటి పరిష్కారాలపై, నియోజకవర్గ పరిధిలో పార్టీ భవిష్యత్ ప్రణాళికలపై చర్చించడం జరిగింది. టిడిపి ప్రభుత్వ హయాంలో దళితుల అభ్యున్నతికి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అనేక పథకాలు గురించి గుర్తు చేయడమే కాకుండా, భవిష్యత్తులో దళితులు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పార్టీ తీసుకోబోయే అన్ని పథకాల గురించి తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, దళిత సంఘ నాయకులు శాంతమ్మ, విలియం కేరి, కుంచె మధు, గాంధీ, ఏడిద సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## అనితమ్మ పరామర్శ..



నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం, సీతంపాలెం గ్రామానికి చెందిన ఈగల బాబ్జి కుటుంబాన్ని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత శనివారం పరామర్శించారు. బాబ్జి తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసినదే. ఈ విషయం తెలుసుకున్న ఆమె వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, మాజీ ఎంపిటిసి గొన్నగాల రామకృష్ణ, గూడుపు ఉన్నారు.

## స్పందించిన అధికారులు...

నక్కపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మెరక ప్రాంతానికి విద్యుత్ సమస్య అధికంగా ఉందని ప్రధానమైన రైల్వే ట్రాక్ అడ్డుగా ఉండడం వల్ల ఏర్పడి ఇబ్బందులను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు ఆ గ్రామ పెద్దలతో కలిసి ఉత్తరాంధ్ర వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేయమని కోరిన విషయం తెలిసినదే.! ఈ మేరకు స్పందించిన సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ట్రాన్స్‌కో ఎస్సీ శనివారం సాయంత్రం సమస్యను చోట పరిస్థితులను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్టిమేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్సీతో పాటు ట్రాన్స్‌కో అధికారులు ఉన్నారు.

## ఘనంగా జోన్-6 జెడ్సీ పొందూరు సింహాచలంకు సన్మానం



గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్-6 కమిషనర్‌గా పొందూరు సింహాచలం విధులు నిర్వహించిన అనంతరం బదిలీపై పార్వతీపురం మన్యం జిల్లాకి ట్రాన్స్‌ఫర్ అవుతున్న సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. శాలువా కప్పి, పుష్పగుచ్చానిచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద శనివారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ జోనల్ కమిషనర్ సింహాచలం నియోజకవర్గంలోని 20వార్డలలో అభివృద్ధి, సంక్షేమంలో పూర్తిగా సహకారం అందించారాని కొనియాడారు. ఆయన మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట రామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారిటిపూడి పరదేశి, డీసీఎంఎస్ మాజీ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి, వార్డ్ కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, మహమ్మద్ ఇమ్రాన్, బొడ్డు నరసింహ పాత్రుడు, రాజన్ రామారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలి
### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర.

నర్సీపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



పార్టీ బలోపేతమే ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర కోరారు. శనివారం నర్సీపట్నంలో నర్సీపట్నం మండల పార్టీ రూరల్ అధ్యక్షులు మోపాడ చిరంజీవి అధ్యక్షతన పార్టీ నాయకులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ కూటమి విజయానికి కార్యకర్తలు శ్రమించాలన్నారు. రూరల్ లోని 12 పంచాయతీల్లో పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. జీరో పొలిటిక్స్ పవన్ కళ్యాణికే సాధ్యమన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం రాష్ట్రం కోసమే ఆయన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. అటువంటి మన నాయకుడికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సామిరెడ్డి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సేవాపతి నాయుడు. బంగారు నాయుడు, సుబ్బల నాని, పరవాడ లోవరాజు, పరవాడ శ్రీను, అనిమిరెడ్డి రమణ, బయపురెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎస్సైను కలిసిన జనసేన నాయకులు

నర్సీపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నర్సీపట్నం రూరల్ ఎస్సై భీమరాజును నర్సీపట్నం మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రూరల్ అధ్యక్షులు మోపాడ చిరంజీవి ఆధ్వర్యంలో వీరంతా ఎస్సైకు పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు పుష్ కాట్స్ పంపిణీ



నర్సీపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

శనివారం నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు పుష్‌కాట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కొనేటి రామకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీని పారిశుధ్య రహితంగా తీర్చిదిద్దాలని వారు కోరారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## అనకాపల్లి టిడిపి ఎంపి టికెట్ చింతకాయల విజయ్‌కు కేటాయించండి

### నర్సీపట్నం టీడీపీ సీనియర్ నాయకులు నేతల నాగేశ్వరరావు



నర్సీపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ నుంచి పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ తరపున మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌కు టికెట్ కేటాయించాలని నర్సీపట్నం టీడీపీ సీనియర్ నాయకులు నేతల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ఇక్కడి విలేకరులకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అయ్యన్న కుటుంబం పార్టీ గెలుపోటముల సైతం వెన్నంటే ఉండి సేవలు అందిస్తున్నారన్నారు. పార్టీ కష్టకాలంలో వెన్నంటి ఉండి ధైర్యం నింపిన కుటుంబమన్నారు. ఆ కుటుంబంలోని ఉన్నత విద్యావంతుడు వాక్ చతురత గల నాయకుడిగా విజయ్ గుర్తింపు పొందారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సభలు, సమావేశాల్లో తన గళాన్ని ఎంతో వైవిద్యంగా వినిపించారని గుర్తు చేశారు. జిల్లా సమస్యలపై పట్టు, అవగాహన ఉన్న నాయకుడిగానే కాకుండా కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నిత్యం తోడుగా ఉంటున్నారన్నారు. సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించే సత్తా గల నాయకుడన్నారు. వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి ఎంపి బరిలో టీడీపీ నుంచి విజయ్‌కు అవకాశం ఇస్తే గెలుపు గుర్రం ఎక్కినట్టే అవుతుందన్నారు. అటువంటి విజయ్‌కు ఈ సారి అనకాపల్లి పార్లమెంట్ టికెట్ ఇస్తే తామంతా గెలిపించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు.

## ఈనెల 9నుంచి భాజపా పల్లెకుపోదాం



గాజువాక ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

గ్రామ స్థాయి నుంచి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను ఈ నెల్ 9 నుంచి మూడు రోజుల పాటు నియోజకవర్గ పరిధిలో పల్లెకు పోదాం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు భాజపా జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపనా చౌదరితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నప్పటికీ అవి తామే చేసినట్లుగా వైకాపా నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. నరేంద్ర మోదీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,రాష్ట్రంలో భాజపా అధికారాన్ని సాధించడం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సోంబాబు, నాయకులు గూటూరు శంకరరావు, దీనంకొండ కృష్ణంరాజు, సిరసపల్లి నూకరాజు, బొండా ఎల్లాజీ, నాగేశ్వరరావు, ముసలయ్య, తాతారావు, సత్తిబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటు పేరుతో ఒకేసారి దోపిడీ సిపిఐ

### అదివాసులకు ఉచిత విద్యుత్ అందించాలి

### -సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అమర్, కూడ రాధాకృష్ణ డిమాండ్

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

ఉచిత కరెంటు పేరుతో ఒకేసారి నిలువు దోపిడీ చేస్తున్నారని, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అమర్, కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ఆదివాసులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గొప్పగా ఈ ప్రభుత్వం ఢంకా బజాయించి ఆర్బటంగా ప్రచారం చేస్తుంది. అయితే కొంతకాలంగా మైనస్ బిల్లులతో ఆదివాసులకు మోసం చేస్తూ, ఒకేసారి వెయ్యి రూపాయల నుంచి రూ.5వేల, రూ.10వేల వరకు ఆదివాసులపై విద్యుత్ బిల్లుల భారం మోపుతున్న పరిస్థితి ఉంది. మైనస్ బిల్లులు వస్తూ ఒకేసారి వేల రూపాయల్లో విద్యుత్ బిల్లు రావడంతో విద్యుత్ బిల్లులు ఆదివాసులు కట్టుకోలేక ఆర్థిక స్తోమత లేక లబోదిబోమంటున్న పరిస్థితి ఆదివాసి ప్రాంతంలో ఉంది. ఆదివాసులకు ఉచిత విద్యుత్ పేరుతో ఒకేసారి దోపిడీకి పాల్పడటం సరైనది కాదని, ఆదివాసులకు ఉచితంగా విద్యుత్ అందించాలి. లేనిపక్షంలో విద్యుత్ బిల్లులు వేల రూపాయలలో వచ్చిన వారితో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. లక్ష్మణరావు, అఖిలు రావణ్ పాల్గొన్నారు.

## వి.ఆర్.పురం తహశీల్దార్‌గా మౌలానా ఫాజిల్



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

వి.ఆర్.పురం తహశీల్దార్‌గా సయ్యద్ మౌలానా ఫాజిల్ నియమితులయ్యారు. ఇటీవల వరకు వి.ఆర్.పురం తహశీల్దార్‌గా పనిచేసిన శ్రీధర్ ఎన్నికల నియమావళిలో భాగంగా పదోన్నతిపై వేరే జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం తహశీల్దార్‌గా పనిచేస్తున్న మౌలానా ఫాజిల్ ఇక్కడకు రానున్నారు. ఫాజిల్ సోమవారం వి.ఆర్.పురం తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఫాజిల్ ఎన్నికలు ముగిసే వరకు మాత్రమే, వి.ఆర్.పురం తహశీల్దార్‌గా కొనసాగి, ఆ తరువాత తిరిగి మళ్లీ నర్సాపురం తహశీల్దార్‌గా వెళ్లనున్నారు.

## 2024-25 విద్యా సంవత్సరమునకు 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ప్రవేశము కొరకు దరఖాస్తు



పేఎం పాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యాసంవత్సరమునకు 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో (ఆంగ్లమాధ్యమం) ప్రవేశము కొరకు బాలురు, బాలికలు నుండి దరఖాస్తులు కోరుచున్నామని విశాఖపట్నం, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల గురుకుల విద్యాలయాల సమన్వయ కర్త ఎస్.రూపవతి తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో గల బాలికల పాఠశాలలైన సిఓఈ మధురవాడ, మేఘాద్రిగెడ్డ అలాగే బాలుర పాఠశాల అయిన డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, శ్రీకృష్ణాపురం, అనకాపల్లి జిల్లాలో గల బాలికల పాఠశాలలైన కోశాం, నర్సీపట్నం, కొక్కిరాపల్లి, తాళ్లపాలెం, నక్కపల్లి అలాగే బాలుర పాఠశాలలైన గొలుగొండ, దేవరాపల్లి, సబ్బవరం మొత్తం 11 పాఠశాలలకు దరఖాస్తులను కోరడమైనదని కావున ఆసక్తి గల విద్యార్థులు జనవరి 25 నుండి ఈ నెల23 సాయంత్రం 5గం.ల వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలెనని హెచ్‌టిటిపిఎస్:// ఏపిబ్రూగ్‌సెట్. ఏపిసిఎఫ్‌ఎస్ఎస్.ఇన్, 5వ తరగతి ప్రవేశము కొరకు హెచ్‌టిటిపిఎస్://ఏపిబ్రాగ్‌సెట్. ఏపిసిఎఫ్‌ఎస్ఎస్.ఇన్. ఇంటర్ ఇంటర్మీడియట్ మొదటి సం.కొరకు 0891-2799641ను సంప్రదించగలరని తెలిపారు.

## రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అడ్డతీగల మండల యుటిఎఫ్ నాయకులు



అడ్డతీగల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం నాయకులు పిలుపు మేరకు పాడేరు ఐటిడిఏ ఎదురుగా తలపెట్టిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షల్లో అడ్డతీగల మండల యుటిఎఫ్ శాఖ నాయకులు పాల్గొన్నట్లు యుటిఎఫ్ మండల అధ్యక్షులు కుంజం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఖాళీగా ఉన్న 18 వేల ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని ఒకరోజు దీక్షలో పాల్గొని డిమాండ్ చేసినట్టు తెలిపారు. గతంలో పోరాడి ఆప్రెంటిస్ విధానాన్ని రద్దు చేసుకోగా కానీ ఇప్పుడు ప్రభుత్వం మరలా అప్రెంటిస్ విధానం అంటూ ఆనడం హాస్యాస్పదమని ఈ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ అడ్డతీగల మండల శాఖ నుండి జిల్లా కార్యదర్శి జి.జేకోరావు, అడ్డతీగల మండల అధ్యక్షులు కుంజం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె.వి.రాఘవులు, ట్రెజరర్ ఎస్. జగదీష్, జిల్లా కౌన్సిలర్ ఎస్. నాగప్రసాద్ పాల్గొన్నట్టు తెలిపారు.

## ఘనంగా జోన్-6 జెడ్సీ పొందూరు సింహాచలంకు సన్మానం



గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్ -6 కమిషనర్‌గా పొందూరు సింహాచలం విధులు నిర్వహించిన అనంతరం బదిలీపై పార్వతీపురం మన్యం జిల్లాకి ట్రాన్స్‌ఫర్ అవుతున్న సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. శాలువా కప్పి, పుష్పగుచ్చానిచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద శనివారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ జోనల్ కమిషనర్ సింహచలం నియోజకవర్గంలోని 20వార్డులలో అభివృద్ధి, సంక్షేమంలో పూర్తిగా సహకారం అందించారని కొనియాడారు. ఆయన మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట రామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారిటిపూడి పరదేశి, డీసీఎంఎస్ మాజీ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి, వార్డ్ కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, మహమ్మద్ ఇమ్రాన్, బొడ్డు నరసింహ పాత్రుడు, రాజన్ రామారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలను పాటించండి



మాధవధార, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం గంభీరం వద్ద గ్రామంలో వాళతాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు వాహన తనిఖీ అధికారి గణేష్ కడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్షంగా నడపడం వలన, ద్విచక్ర వాహనం నడిపేటపుడు హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం వలన ఎక్కువగా జరుగుతున్నాయని దాని వలన వారొక్కరీ కాకుండా వారి కుటుంబం ఆసరా లేకుండా పోతుందని, కనుక ప్రతి ఒక్కడు విధిగా ద్విచక్రవాహనం నడిపినపుడు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రముల వాహనాలు నడిపేటపుడు. సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం వాకలాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో రహదారి భద్రత నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనముల తనిఖీదారులు మన్మోహన్, బి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఉత్తమ విద్యార్థులకు

## బొత్స గురు నాయుడు, మజ్జి రామారావు మెమోరియల్ ప్రతిభా పురస్కారాలు



మాధవధార, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో గత సంవత్సరం విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 18మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు, సర్టిఫికేట్, మెడల్‌ను దివ్యశ్రీ మజ్జి రామారావు, మాతృశ్రీ కళా వతమ్మ, దివ్యశ్రీ బొత్స గురు నాయుడు, మాతృశ్రీ ఈశ్వరమ్మ దంపతుల మెమోరియల్ స్కాలర్షిప్-2024 ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్య విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి , కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు, మజ్జి అనురాధ, గురు నాయుడు దంపతులు, రామారావు దంపతుల చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. తరువాత ఝాన్సీ లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అంతా క్రమశిక్షణతో మెలిగి, చదువుపట్ల శ్రద్ధ కనపరుస్తూ తల్లి తండ్రులను గౌరవిస్తూ ఉన్నతమైన జీవితాన్ని పొందాలని అన్నారు. శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా ఎక్కువమంది బాగా చదివి వచ్చే విద్యా సంవత్సరంలో ఈ స్కాలర్షిప్‌ను అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులు మాట్లాడుతూ విద్యని, ఉపాధిని అందిస్తున్నటువంటి సత్య విద్యా సంస్థలకు ఎంతగానో ఋణపడి ఉంటామని, ఈ విధంగా స్కాలర్షిప్ ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహించటం మాకు ఇంకా స్ఫూర్తిగా వున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నో అనుమానాలు ..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో జరిగిన తహశీల్దార్ రమణయ్య హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారడంతో విశాఖలో శాంతి భద్రతలు లోపించాయంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. రెవెన్యూ ఉద్యోగుల సంఘం కూడా హత్యను తీవ్రంగా ఖండించి ధర్నా నిర్వహించారు. ఈ క్రమంలోనే కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు 24గంట్లలు గడవకముందే హత్యచేసిన నిందితుణ్ని గుర్తించినట్టు వెల్లడించారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఎమ్మార్వో హత్య కేసులో ఎన్నో అనుమానాలు రేకెత్తుతున్నాయి.

### ఆ ఇద్దరు ఎవరు..?

మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న ఎమ్మార్వో రమణయ్యను అతి దారుణంగా ఇంటికి వచ్చి మరీ ఆగంతకుడు హతమార్చి దర్జాగా వెళ్ళిపోయాడు. ఈ దృశ్యాలు సీసీ టివి ఫుటేజ్‌లలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆగంతకుడితో ఎమ్మార్వో కొంత సేపు వాగ్వివాదం జరిపినట్టు కూడా ఫుటెజ్‌లో కనిపిస్తుంది. ఒక్కసారిగా రాడ్‌తో ఎమ్మార్వోపై దాడి చేసి హతుడు పరారయ్యాడు. ఈ కోణంలోనే పోలీసులు దృష్టి సారించి హంతకుడిని గుర్తించినట్టు మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. అయితే సీసీ ఫుటేజ్‌లో ముందుగా ఎమ్మార్వోతో మాట్లాడిన పంచలు ధరించిన ఇద్దరు వ్యక్తుల విషయం ఏంటి..? వారు ఎమ్మార్వోతో మాట్లాడుతున్నప్పుడు మాస్క్ ధరించిన హంతకుడు గేటు బయట దాక్కొని ఉన్నాడు. ఎమ్మార్వోతో మాట్లాడిన తర్వాత ఆ ఇద్దరు వ్యక్తులు బయటకు వెళ్తున్నప్పుడు మాస్క్ ధరించిన ఆగంతకుడు లోపలి వచ్చాడు. ఆ సమయంలో ఆ ఇద్దరు వ్యక్తులు వెనక్కి తిరికి ఆగంతకుడ్ని ఆగి చూసి తర్వాత తెలుపు రంగు కారులో వెళ్లిపోయారు. ఇదిలా ఉండగానే మాస్క్ ధరించిన వ్యక్తి చేతులు కట్టుకొని వినయంగా తహశీల్దార్‌తో మాట్లాడడం ఫుటేజ్‌లో కనిపించింది. తర్వాత ఎమ్మార్వో రమణయ్య ఆగంతకుడుని గట్టిగ హెచ్చరించడం ఆ క్రమంలోనే అతిదారుణంగా ఎమ్మార్వోను హత్యచేసినట్టు ఫుటేజ్ లు స్పష్టంగా కనిపించింది. అయితే పంచలు కట్టుకొన్నా ఆ ఇద్ద్రూ వ్యక్తులకు ఈ వ్యవహారంలో సంభందం లేనట్టుగా పోలీసుల దర్యాప్తులో తేలడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### చీపురుపల్లిలో 7 ఎకరాల ల్యాండ్ వ్యవహారమేంటి ..?

తహశీల్దార్ రమణయ్య హత్య రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ హత్యపై రమణయ్య సోదరుడు రాజేంద్ర స్పందించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చీపురుపల్లిలో 7 ఎకరాల ల్యాండ్ కోసం కొంతకాలంగా తమని చంపేస్తామని బ్రోకర్ ప్రసాద్ బెదిరిస్తూ వచ్చినట్టు చెప్పారు. శుక్రవారం రాత్రి వాచ్‌మేన్ ఫోన్ నుంచి కాల్ చేసి మరోసారి బెదిరించారని చెప్పారు. సాయంత్రం లోపు చంపేస్తామని వార్నింగ్ ఇచ్చారని అన్నారు. దీంతో భయపడి తాను ఇంట్లోనే ఉన్నానని, కానీ ఇలా తన సోద రుడ్ని చంపుతాడని ఊహించలేదని బాధ వ్యక్తం చేశాడు. ఎమ్మార్వో సోదరుడు స్పందన బట్టి చూస్తే ఎమ్మార్వో రమణయ్యకు కొందరిని నుండి ముందుగానే త్రెడ్ ఉన్నట్టు తెలుస్తుంది.. మరి ఎమ్మార్వోని అలాగే ఆయన సోదరుడిని బెదించిన వారెవరు.. పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు చేశారా..? వారిని విచారించారా..? లేదా..? ఈ హత్య ఘటనతో విపక్షాలు తీవ్ర విమర్శలు చేయడం, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ధర్నాకు దిగడంతో పోలీసులు ఒత్తిడికి లోనై ఒకే కోణంలో కేసును పూర్తి చేసినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.

### రియల్ ఎస్టేట్ వ్యవరహారమేంటి..


రియల్ ఎస్టేట్ అంశాలే ఎమ్మార్వో రమణయ్య హత్యకు దారితీసినట్లు సీపీ రవిశంకర్ వెల్లడించారు. ఎమ్మార్వో సనపాల రమణయ్యకు, నిందితుడికి రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నాయన్నారు. దీనికి సంబంధించి నిందితుడు ఎమ్మార్వో ఆఫీసుకు కూడా వెళ్లినట్లు గుర్తించామని, సీసీటీవీ ఫుటేజీ కూడా దొరికిందన్నారు. ఘటన తర్వాత నిందితుడు ఎయిర్ పోర్టు వైపు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజిలో తేలిందనీ, రైల్వే టికెట్లు కూడా బుక్ చేశాడని సీపీ రవిశంకర్ వెల్లడించారు. మరోవైపు నిందితుడికి సంబంధించిన వాట్సాప్ సమాచారం కూడా సేకరించినట్లు వైజాగ్ సీపీ తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసేందుకు పది బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతానికి నిందితుడు వైజాగ్ దాటి వెళ్లాడన్న సీపీ.. ఎక్కడున్నా కూడా త్వరలోనే అరెస్ట్ చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇన్ని వివరాలను వెల్లడించిన పోలీసులు అసలు రియల్ ఎస్టీ గొడవేంటవి చెప్పలేదు. ఆ భూమి ఏ ప్రాంతానికి చెందిందని గానీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందని గానీ వెల్లడించలేదు.

## గంజాయితో ముగ్గురు యువకుల అరెస్టు

గొలుగొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఉన్న చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు గంజాయి తరలిస్తూ పట్టు పడ్డారని ఎస్సై ఉపేంద్ర తెలిపారు. వీరి వద్దనుండి నాలుగు కేజీలు గంజాయితోపాటు ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. గుంటూరు జిల్లాకు చెందిన కార్తీక్, మోహన్, జ్యోతిబాబు కాలినడకతో నడిచి వెళుతుండగా అనుమానస్పదంగా కనిపించడంతో బ్యాగులను తనిఖీ చేయగా గంజాయి గుర్తించామన్నారు. ముగ్గురుపై కేసు నమోదు చేసివ రిమాండ్‌కు తరలించామని ఎస్సై ఎం.ఉపేంద్ర తెలిపారు.

## సీఐలను కలిసి అభినందనలు తెలిపిన తిలక్





గాజువాక, ఫిబ్రవరి3,ప్రభాతవార్త

గాజువాక సిఐగా శ్రీనివాసరావు గోపాలపట్నం సీఐగా సురేష్‌లు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం వారిని ది జాతీయ కన్స్యూమర్ రైట్స్ దక్షిణ భారత విభాగం కోఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ ఎంవిఎస్ జి.తిలక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐలు ఎం.శ్రీనివాసరావు కె.సురేష్‌లు ఏ స్టేషన్‌లో విధులు నిర్వహించిన అంకితభావం, నిబద్ధతతో పనిచేసి అక్కడ ప్రజల ఆధరాభిమానాలు పొందారని, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతారని తిలక్ కొనియాడారు.

## కళంజియ సమాఖ్య ఆధ్వర్యంలో "వాకథాన్"



గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

దాన్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం ఏదో ఒక సామాజిక అంశంపై వాకథాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా మల్కాపురం కళంజియ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం నూతన సామాజిక క్రమం వైపు అనే అంశంపై "వాకథాన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వందలాది మంది కళంజియ మహిళలు మరిడిమంభ కళ్యాణ మండపం నుంచి ఒక ప్రదర్శనగా, జనతాకాలని దుర్గాదేవి ఆలయం నుంచి మరొక ప్రదర్శనగా గౌరీపార్వతి ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం గౌరీ పార్వతి ఆలయ ప్రాంగణంలో సభ నిర్వహించడం జరిగింది. ముందుగా కళంజిగా మహిళలందరూ "ధర్మం, సమానత్వంపై ఆధారపడిన పేదరికం లేని సమాజాన్ని సృష్టించడానికి అవసరమైన కొత్త సామాజిక క్రమాన్ని రూపొందించడంలో నేను హృదయపూర్వకంగా నా వంతు పాత్రను పోషిస్తాను, పర్యావరణాన్ని పరిరక్షిస్తాను అనే ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్యాంక్ ఆఫ్ ఇండియా గాజువాక మేనేజర్ సుధీర్ పాల్గొని మాట్లాడుతూ కళంజియ మహిళలంతా ఎంతో క్రమశిక్షణగా తమ ఆర్థిక అభివృద్ధికి, సమాజ రుగ్మతలపై కృషి చెయ్యడం గర్వంగా ఉందని అభినందనలు తెలిపారు. అలాగే ఇన్సూరెన్స్ యొక్క అవసరం గురించి చెప్పడం జరిగింది, వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ నుంచి రమాప్రభ మాట్లాడుతూ కళంజియం కార్యక్రమాలతో పాటు, ఆరోగ్య, జీవనోపాధి, విద్యా కార్యక్రమాలపై కూడా మహిళలంతా కలిసి పని చెయ్యడం చాలా గొప్ప విషయమని, ఈరోజుల్లో యువత మద్యం, డ్రగ్స్ బారిన పడుతున్నారని,దానిపై మనమంతా కలిసి పని చేయాలని, దానికి తమ సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. వైజాగ్ రూరల్ రీజియన్ కొఆర్డినేటర్ కె.రామ్ కుమార్, కోస్టల్ కో ఆర్డినేటర్ ధనలక్ష్మి, క్యూర్ ప్రాజెక్ట్ లోకేష్, జీవనోపాధి కో ఆర్డినేటర్ రజనీ, సమాఖ్య నాయకులు ఆదిలక్ష్మి, కళంజియ పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేత కార్యక్రమం

### మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చింది జగన్ సర్కార్ మాత్రమే -డ్వాక్రా సంఘాలను మోసం చేసింది చంద్రబాబే -వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

రూపాయి అప్పు కట్టొద్దు అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకున్న ప్రతి రుణాన్ని మాఫీ చేస్తామని ఓట్లు వేయించుకొని డ్వాక్రా సంఘాలను నిట్ట నిలువునా మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు మాత్రమేనని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. దశల వారిగా డ్వాక్రా సంఘాల రుణాలు మాఫీ చేసి ఆడబిడ్డలను ఆర్థిక భరోసానిచ్చి ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పునరుద్ఘాటించారు. శనివారం జీకేవీధి మండల కేంద్రంలోని వైఎస్సార్ ఆసరా సంబరాలను నిర్వహించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జీకేవీధి మండలంలో 292 గ్రూపులకు గాను 2,995 డ్వాక్రా సంఘ సభ్యులు కోటి 5 లక్షల రూపాయలు నాలుగో విడతగా రుణమాఫీ చేశారని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి గారిని పార్టీ వైఎస్ఆర్సిపి అని తప్పుడు హామీల నుంచి ప్రజలను మోసగించే పార్టీ టిడిపి అని నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని ఈ వ్యత్యాసాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. ఈరోజు సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందిస్తున్న ప్రతి రూపాయి పారదర్శకంగా అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రూపాయి అవినీతి లేని పాలన జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. మీ కుటుంబంలో మంచి జరిగిందని అంటేనే తనను గెలిపించండి అంటూ జగన్మోహన్ రెడ్డి ఎంతో ధైర్యంగా అడగ గలుగుతున్నారని అన్నారు. ఎలక్షన్లు వస్తే తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టే వారిని చూస్తాము గాని ఇలాంటి ధైర్యంగా మేలు జరిగిందంటేనే ఓటు వేయండి అని అడిగే నాయకులను ఇప్పటి వరకు చూడలేదన్నారు.

### మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చింది జగన్

వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, అమ్మఒడి వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చింది జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆమె పేర్కొన్నారు. మన పరిస్థితులను మార్చిన జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యంత మెజారిటీని అందించి మరో మారు ముఖ్యమంత్రి పీఠాన్ని బహుమానంగా అందించేందుకు మహిళా మణులంతా సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, స్థానిక సర్పంచ్ కొర్రా సుభద్ర, స్థానిక ఎంపిటిసిలు పసుపులేటి నాగమణి, రాజులమ్మ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు జీకేవీధి మండల వైసిపి అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జేసిఎస్ మండల కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, సీలేరు ఎంపీటీసీ సాంబమూర్తి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అడపా విష్ణుమూర్తి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మచ్చల మత్స్యరాజు, అల్లూరి జిల్లా సీనియర్ నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్, జీకేవీది యువ నాయకులు వంతల అరుణకుమార్, రామారావు వైయస్సార్సీపి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయితీలో పీవీటిజీలు

## పీఎం జన్‌మన్ గృహాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ కుందేరి రామకృష్ణ



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా పీవీటిజిలకు మంజూరైన గృహాలను గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. ఆయన దామనపల్లి పంచాయతీలోని భీమవరం, దొడ్డికొండ, తదితర గ్రామాలను గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పాడల్‌తో కలిసి సందర్శించి, గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామనపల్లి ఎంపీటీసీ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి



గాజువాక,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య చేసినటువంటి ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గాజువాక బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో న్యాయవాధులు శనివారం నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ మద్దతు తెలిపి మాట్లాడుతూ ఈ చట్టం రద్దు చేసే వరకు పోరాటాలు చేస్తామని, ఈ చట్టం వలన అన్ని విధాలుగా అన్యాయం జరుగుతుందన్నారు. న్యాయవాదులు వెన్నెల ఈశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 61వ వార్డులో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ



గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

జీవీఎంసీ 61వ వార్డు పరిధి పల్లివీధి నందు బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహిం చారు. శనివారం వార్డ్ తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడారు. వార్డ్ తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేశ్, జిల్లా తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి, మహిళా నాయకురాలు మజ్జి శ్యామల, వార్డు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్తల్లారా....గాలి మాటలు....గాలి కబుర్లు నమ్మకండి

### నోటిఫికేషన్ వచ్చేవరకు నేనే ఎమ్మెల్యేని : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

కార్యకర్తలు నిరుత్సాహం పడద్దని నోటిఫికేషన్ ఇచ్చేవరకు నేనే ఎమ్మెల్యేగా కొనసాగుతానని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. శనివారం బీసీ రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద గాజువాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి ప్రచారం చేయాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపడుతూ రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి బాటలో తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగిరెడ్డి అన్నారు. టికెట్ అనేది ఎవరికి బీఫారం చేతికిస్తే వారికి ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీరు చేయాలి తప్ప గాలి మాటలు, గాలి కబుర్లు వినవద్దని, వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024లో మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయడానికి పార్టీ శ్రేణులు సైనికుల పనిచేయాలని, ఎవరు కూడా నిరుత్సాహం పడద్దని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు చింతల చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డిలు మాట్లాడుతూ గత 30సం.ల నుండి పెండింగ్లో ఉన్న గాజువాక హౌస్ కమిటీ, అలాగే ఏపీఎస్సీ భూములు, కర్ణవానిపాలెం నిర్వాసితుల భూములు సమస్యలను పరిష్కరించి, అలాగే గాజువాకలో ఉన్న 20 వార్డులలో కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లుతో అభివృద్ధిబాట పట్టించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని మనమందరం అభినందించే విషయమని అని అన్నారు. రేపు ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫామ్ ఎవరుకు వచ్చిన గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అభ్యర్థులు గెలిపించుకోవడానికి కృషి చేయాలి తప్ప అవగాహన లేని ఆరోపణలు మానుకోవాలని, అలాగే ప్రోటో కాల్‌ని జీవీఎంసీ అధికారులు పాటించాలని సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి, మాజీ డీసీఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, రాజన రామారావు, కేబుల్ మూర్తి, మహమ్మద్ ఇమ్రాన్, నాయకులు ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లపు ప్రసాద్, గుడివాడ లతీష్, భోగాది సన్యాసిరావు, రాజన వెంకట్రావు, గొందేశి వెంకటరమణారెడ్డి, భూపతి రాజు శ్రీనివాస్, పూర్ణానంద శర్మ, యువశ్రీ, కులుకూరు మంగ రాజు, మంత్రి శంకర్ నారాయణ, ములకలపల్లి వెంకటేష్, అండి బొయిన అప్పారావు, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, మద్దల అప్పారావు, మహేశ్వర్ రెడ్డి, మామిడి శీను, పలా పెంటరావు, వారాది వెంకటరావు,రావాడశివ, బొడ్డగోవింద్, ముల్లిచిన్నా, వంగలపూడి శీను, దుర్గమ్మ, మంత్రి మంజుల, పాల్గొన్నారు.


## నాతవరం ఎంపీడీవోగా రాంబాబు బాధ్యతలు స్వీకరణ



నర్సీపట్నం(నాతవరం) ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నాతవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జె.రాంబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మం డలం నుంచి సార్వత్రిక ఎన్నికల బదిలీపై ఇక్కడకు వచ్చారు. మండల పరిషత్ కార్యా లయ ఏఓ పి.పార్థసారధి, ఈఓపిఆర్డి నరసింహమూర్తి, ఏపీవో చిన్నారావు, మండల విద్యాశాఖ అధికారులు టి.అమృత్ కుమార్, కే.వరహాల బాబు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మైనంనాగ గోపి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## నాతవరం తహశీల్దార్‌గా రమేష్ కుమార్



నర్సీపట్నం(నాతవరం), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నాతవరం మండల తహశీల్దార్ ఎన్.రమేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో శ్రీకాకుళం 0.0 స్పెషల్ తహశీల్దార్‌గా పని చేసేవారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఎస్వీఎస్ నాయుడు, శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. మండలంలో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు రెవెన్యూ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్ఛాలుతో అభినందనలు తెలిపారు.

# విశాఖలో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా....



విశాఖ క్రైం – ప్రభాతవార్త

ప్రపంచ పటంలోనే తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న విశాఖ మహా నగరంలో ప్రశాంతత కరువైంది. భూ మాఫియా చెలరేగిపోవడంతో తరచూ కిడ్నాప్‌లు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. తాజాతా భూ మాఫియా చేతిలో విశాఖ చినగదిలి రూరల్ తహాశీల్దార్ సనపల రమణయ్య బలయ్యాడు. రమణయ్య నివాసం ఉంటున్న కొమ్మాదిలోనే చరణ్ క్యాస్టిల్ అపార్ట్‌మెంట్ వద్దే ఆయన హత్యకు గురయ్యారు. రమణయ్యపై గుర్తు తెలియని వ్యక్తి ఇనుపరాడ్డుతో దాడి చేయగా, ఎమ్మార్వో అక్కడికక్కడే కుప్ప కూలారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు నందిగామ మండలం దిమ్మిలాడ గ్రామానికి చెందిన సనపల రమణయ్య (42) విశాఖ రూరల్ ఎమ్మార్వోగా పనిచేస్తూ కొమ్మాదిలోని ఎస్టీబీఎల్ థియేటర్ వెనుక ఉన్న చరణ్ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం రమణయ్య విజయనగరం జిల్లా కొండపల్లి ఎమ్మార్వోగా బదిలీ అయ్యారు. శుక్రవారం నాడు కొండపల్లి తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల సమయంలో కొమ్మాదిలోని తన ఇంటికే చేరుకున్నారు. రాత్రి పది గంటల సమయంలో రమణయ్యకు ఫోన్ రావడంతో అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్నారు. పంచలు కట్టుకున్న ఇద్దరు వ్యక్తులు మాట్లాడి వెళ్లిన తర్వాత మరో వ్యక్తి తహాశీల్దార్‌తో మాట్లాడే ప్రయత్నం చేశాడు. కొన్ని నిమిషాల వాగ్వాదం తర్వాత పదునైన ఆయుధంతో ఎమ్మార్వోపై పలు మార్లు దాడి చేశాడు. దీంతో వాచ్‌మెన్ కేకలు వేయడంతో దుండగుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన తహాశీల్దార్ రమణయ్య అక్కడికక్కడే కుప్పకూలాడు. వెంటనే వాచ్‌మెన్ తహాశీల్దార్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు వెంటనే తహాశీల్దార్ రమణయ్యను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున సుమారు 3గం.ల సమయంలో తహాశీల్దార్ మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, డీసీపీ–1, మణికంఠ ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మాస్క్ వేసుకున్న నిందితుడిని, ఎమ్మార్వో వారిస్తున్నట్లు అలాగే రాడ్‌తో తహాశీల్దార్‌పై దాడి చేయడం వంటి దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది. తహాశీల్దార్ రమణయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమణయ్య, గత పదేళ్లుగా డిప్యూటీ తహాశీల్దార్, కలెక్టరేట్‌లో ఏవోగా విధులు నిర్వహించారు. వజ్రపు కొత్తూరు, పద్మనాభం, విశాఖ రూరల్ చినగదిలి మండలాల్లో రమణయ్య ఎమ్మార్వోగా పనిచేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందనేదానికంటే ఇప్పుడు, విశాఖలో పోలీసుల పనితీరు, ప్రజల రక్షణపైనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒక ప్రభుత్వాధికారికే రక్షణ కరువైనపుడు, ప్రజల పరిస్థితి ఏంటనేప్రశ్నలు వినిపిస్తున్నాయి. విశాఖను ఏపీ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చెబుతారు. దాంతో పాటు, విశాఖలో ల్యాండ్ మాఫియా ఆగడాలు గురించి కూడా తరచూ వార్తలు వింటూ ఉంటాం.. కాని... ఈ

## ఇంటికి వెళ్లి మరీ దుండగుడి దాడి -సంఘటన స్థలానికి చేరుకున్న సీపీ, జేసీపీ, డీసీపీ -నేరస్తుల వేటకై రంగంలోకి దిగిన పది ప్రత్యేక బృందాలు

రెండింటితో విశాఖ పేరు బాగా వినిపించింది. మాఫియా ఆగడాల ద్వారానే ఇప్పుడు ఈ ఘటనతో మరోసారి భూ దందాలకు అడ్డాగా విశాఖ మారిందనడాన్ని రుజువు చేసింది.

# నిందితుడ్ని గుర్తించాం....

### ఆరు గంటల వ్యవధిలోనే కేసు కొలిక్కి తెచ్చాం... రంగంలోకి పది ప్రత్యేక బృందాలు

### -తహశీల్దార్ హత్యకు రియల్ ఎస్టేట్, భూ వివాదాలే కారణం -నిందితుడు విమానం ఎక్కి వెళ్లినట్టు తేలింది -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్

విశాఖ క్రైం– ప్రభాతవార్త

రాష్ట్రంలో సంచలనం రేపిన విశాఖ రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య హత్య కేసును ఆరు గంటల వ్యవధిలోనే ఛేదించినట్లు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్వోను హత్య చేసిన నిందితుడుని గుర్తించినట్లు చెప్పారు. నిందితుడి వేటకై ఇద్దరు ఏసీపిలు, నలుగురు సిఐలు, ఇతర సిబ్బందితో కూడిన పది ప్రత్యేక బృం దాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ టివి ఫుటేజ్, టెక్నికల్ ఆధారాలు, కాల్ లిస్ట్, వాట్స్ అప్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నిందితుడు విమానం ఎక్కి వెళ్లినట్లు గుర్తించామన్నారు. ఎయిర్‌పోర్ట్ వెరిఫికేషన్ ఆధారంగా నిందితుడు విమానంలో ప్రయాణానికి టికెట్ బుక్ చేసిన ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. నిందితుడిపై గతంలో ఏమైనా కేసులు ఉన్నాయా? అనేది పరిశీలిస్తున్నా మన్నారు. అన్ని ప్రాంతాల్లో నిందితుడి కోసి గాలిస్తు న్నామని చెప్పారు. చాలా సార్లు ఎమ్మార్వో ఆఫీసుకి నిందితుడి వెళ్లినట్లు తేలిందన్నారు. నిందితుడు మరింత దూరం పారిపోతాడనే కారణంతోనే కొన్ని వివరాలను చెప్పట్లేదని సిపి రవిశంకర్ వెల్లడించారు. రాత్రి పది గంటల సమయంలో హత్య జరిగిందని, స్థానికులు ఇచ్చిన సమాచారాంతో పోలీసులు అక్కడికే వెళ్లినట్లు తెలిపారు. హత్యకు ఆర్థిక లావాదేవీలు కారణమని భావిస్తున్నామన్నారు. రియల్ ఎస్టేట్ భూవివాదాలే హత్యకు కారణమై ఉండొచ్చన్నారు. హత్యకు ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నారని, తనతో మాట్లాడడానికి వచ్చిన వారికి తహశీల్దార్ సెండాఫ్ చెప్పడానికి వెళ్లగా అదే విధంగా అదనుగా నిందితుడు హత్య చేశాడని సిపి వివరించారు. నిందితుడి అరెస్ట్ ఒక్కటే పెండింగ్ ఉందని కేసు మొత్తం ఛేదించబడిందని పేర్కొన్నారు. త్వరలోనే హంతకుడిని పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

### భూ కబ్జా సమస్యలను మా దృష్టికి తీసుకురండి...

విశాఖ నగరంలో ల్యాండ్ గ్లాబింగ్ సమస్యలను తమ దృష్టికి తీసుకుని రావాలని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పందన, వాట్స్ అప్ నెంబర్, డయల్ యువర్ సీపీ కార్యక్రమాలలో ఫిర్యాదు చేయాలని తద్వారా ప్రిలిటికేషన్ కమిటి, రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారుల సమక్షంలో పరిష్కరించబడుతుందన్నారు. రెవెన్యూ అధికారుల సమాచారాంతో స్పెషల్ బ్రాంచ్, ఇంటిలిజెన్స్ బృందాలను అప్రమత్తం చేస్తూ పెద్ద పెద్ద ల్యాండ్ వ్యవహారాలపై దృష్టి పెడుతున్నట్లు సీపీ తెలిపారు.

# రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ పై అవగాహన



ఆరిలోవ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో మూడేళ్ళలోపు పిల్లలలో సంభవించే రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యునిపుణులు డా॥ వీరేందర్ సచ్‌దేవా, డా॥ స్వాతికలికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు మాట్లాడుతూ ప్రాథమిక దశ లక్షణాలు గుర్తించాలని, కంటి పరిమాణంలో వ్యత్యాసాలు, ఎరుపుదనం లేదా కనురెప్పలు వాపులు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రులు కంటివైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కంటి క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తించటం కీలకమని, ఎందుకంటే ఈ వ్యాధి కంటికి మాత్రమే పరిమితమైతే జీవించే అవకాశం 90శాతం కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. అదే కంటికి మించి ఈ వ్యాధి వ్యాపిస్తే ప్రాణహాని 70శాతంకు పడిపోతుందన్నారు. ఈ వ్యాధి మెదడుకు సోకితే పరిస్థితి దారుణంగా మారుతుందన్నారు. డా॥ వీరేందర్ సచ్‌దేవా మాట్లాడుతూ.. ఈ క్యాన్సర్ చికిత్సకు మూడు పద్దతులు పాటిస్తారని, మొదటిది ప్రాణాలు కాపాడటం, రెండవది కళ్ళను రక్షించటం, మూడవది దృష్టి (చూపు) కాపాడటం చేస్తారన్నారు. ఈ క్యాన్సర్‌కు వివిధ రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, చిన్న కణితులకు లేజర్ లేదా ఫ్రీజింగ్ థెరపీసాధారణంగా సరిపోతుందన్నారు. ఈ వ్యాధి గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# భారతదేశ కీర్తిని నలుదిశలా చాటిచెప్పిన వివేకానందుడు ఆదర్శనీయుడు

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

తిధి ప్రకారం వన్‌టౌన్ శ్రీస్వామి వివేకానంద సంస్థ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే గణేష్‌కుమార్ హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ మహిళలను వాసుపల్లి గణేష్‌కుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నసమా రాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పేదవారికి 150 దుప్పట్లును, ముస్లి నాయకులు యాసిన్ బాబ్జి అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని నలుదిశలా చాటిచెప్పి భారత దేశ కీర్తిని పెంచి, మానవసేవే మాధవ సేవగా, రామకృష్ణపరమహంస ప్రియ శిష్యులుగా, యువతకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'ప్రేమ మందిరం' పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది. ముందుగా ప్రముఖులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ గాయనీ, గాయకులు పలు చిత్రాల్లోని సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

# రూ.167.47 లక్షల అంచనాతో రహదారికి శంఖుస్థాపన

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నగరంలోని 95వ వార్డుపరిధిలో ఉన్న పలు కానీవాసుల చిరకాల స్వప్నం ఈడేరేలా శనివారం ఉదయం పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు కలిసి మహతి స్కూల్ నుంచికంఫర్ట్ హోమ్స్ వరకు తారురోడ్డు నిమిత్తం బిఆర్‌టిఎస్ వద్ద శంఖుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ సిఎం వైయస్ జగన్ చొరవతో జివిఎంసి నిధులు రూ.167.47 లక్షల అంచనా విలువతో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ దేముడు మాట్లాడుతూ త్వరలో నిర్మాణానికి ఉపక్రవమిస్తామన్నారు. సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ చందుయాదవ్, కంఫర్ట్ హోమ్స్ వైఎస్సార్‌సిపి నాయకులు రామారావు, జ బలరాం నాయుడు ప్రోద్బలంతోఈ కార్యక్రమం త్వరితగతిని ప్రారంభానికి నోచుకుందని సంతోషం వ్యక్తం చేసారు. కంఫర్ట్‌హోమ్స్ నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వివిరమణమూర్తి, కె.ధర్మారావురెడ్డి మాట్లాడుతూ వానవస్తే రోడ్లు చిత్తడిగా మారి నడిచేందుకు, వాహనాల రాకపోకలకు ఉండేదని, గత కొంతకాలంగా జివిఎంసితో అవిశ్రాంత పోరు సలిపిన కారణంగా ఈ ఫలితం దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో వి.రామకృష్ణ, బిటి.రావ్, భాస్కర్, మాధవ్, వెంకట్రావు పాల్గొన్నారు.

# బీసీ లందరూ ఐక్యంగా ఉండాలి



అగనంపూడి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

పెద్దమడక రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో జయహో బీసీ కార్యక్రమం 85వ వార్డు అధ్యక్షులు క్రరి దశేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పార్లమెంట్ ఇంచార్జ మోత్కపల్లి శ్రీభరత్ హాజరయ్యా ఇరువురు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్టీ రామారావు బీసీలకు 24పర్సంటేజ్ రిజర్వేషన్ను ఇవ్వగా దానిని చంద్రబాబునాయుడు 34శాతం మరల పెంచి బీసీలకు ఎక్కువ రాజ్యాధికారం చేకూర్లేఆ లబ్ధి చేకూర్చడం జరిగింది. వైసీపీ జగన్ మరలా 24 పర్సంటేజ్ కుదించి 16,800 మందికి స్థానిక సంస్థలో బీసీలు పోటీ చేసే హక్కును కోల్పోయారని అంతేకాకుండా బీసీ కార్పొరేషన్ ద్వారా 3700కోట్ల రూపయాలను సబ్సిడీ ద్వారా బీసీలకకు అందిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చి బీసీలకు నామ్ కివాస్తుంగా 56చైర్మన్ లను 712డైరెక్టర్లను నియమించి ఒక్క రూపాయి కూడా బీసీలకు కేటాయించకుండా మోసం చేయడం జరిగిందిని ఆదరణ పథకం ద్వారా చంద్రబాబునాయుడు 9640వేల కోట్ల రూపాయలను 90పర్సంటేజ్ సబ్సిడీ తో బీసీ కులవృత్తులదారులకి పనిముట్లు అందించడం జరిగిందని బీజీ సబ్ ప్లాన్ ద్వారా 75వేల కోట్ల రూపాయలను టీడీపీ ప్రభేఉత్వం అందిస్తే ఆ యొక్క నిధులను అమ్మఒడి పథకానికి దారి మళ్లించడం జరిగిందని టీడీపీ ప్రభుత్వం లో బీసీలకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలాగా చేస్తే వైసీపీ ప్రభుత్వం బీసీల నాయకులు పై 300మందిపై దాడులు చేసి 74మందిని హత్య చేయించి ఎనిమిది వందల మంది పై అక్రమ కేసులు పెట్టి బీసీలను అనగ తొక్కడం జరిగిందని దానికోసం నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగా బీసీలకు కూడా ప్రత్యేక రక్షణచట్టాన్ని అమలు చేసే విధంగా మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ 88 కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు విశాఖ పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయకుమార్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు రాష్ట్ర యాత కన్వీనర్ వనము శ్రీనివాసు గాజువాక బీసీ గాజువాక అధ్యక్షులు శివప్రసాదరావు వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, పార్లమెంటు కార్యదర్శి గంతకోరు అప్పారావు, సీనియర్ నాయకులు కరణం సత్యారావు, టిఎన్టియుసి నాయకులు, బలిరెడ్డి సత్యనారాయణ, కుర్రాయి నాగార్జున గొడ్డి గురుమూర్తి బొబ్బరి సూర్య, బీసీ సెల్ వార్డు అధ్యక్షులు మొల్లి కోటేశ్వరరావు, ముచ్చురాజు, బంధం దనాబాబు ఈగల పోలినాయుడు, పొన్నగంటి వెంకటరమణ, ఉరుకూటి రామనాయుడు, ఎలమంచలి రమణ, ఉల్లిపాయల శ్రీను, రాంబాబు, గుర్రం రాంబాబు, ఈగల లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ ఇండియా 143 పరుగుల...

విశాఖసిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

విశాఖవేదికగా భారత్ – ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు లో రెండో రోజు ఆట ముగిసింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 28 పరుగులతో ఆట నిలిచింది. అంతకుముందు ఇంగ్లాండ్‌కు243 పరుగులకే అందరనీ టీమ్‌ఇండియా ఔట్ చేసింది. తొలి ఇన్నింగ్స్ లో అధిక్యం143 పరుగులతో కలిపి మొత్తం లీడ్ 171 రన్స్‌కు చేరుకుంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 396పరుగులు చేసింది శనివారం ఆట మొదలైన సమయానికి క్రీజ్‌లోకి యశస్వి జైస్వాల్ 179పరుగులతో, అశ్విన్ 5 పరుగులతో ఆట ప్రారంభించారు. భారత్ ఆటగాళ్లు ఆచితూచి ఆడారు జైస్వాల్ నెమ్మదిగా ఆడుతుండగా అశ్విన్ 2 బౌండరీలు కొట్టాడు. యశ్వస్వి డబుల్ సెంచరీ 277 బంతుల్లో ఈ మార్క్ ను అందుకున్నారు. టెస్టు కెరీర్‌లో ఇదే తొలి డబుల్ సెంచరీ చేసారు. చిన్న వయసులో డబుల్ సెంచరీ చేసిన మూడో భారత్ బ్యాటర్‌గా నిలిచారు. తరువాత అండర్సన్ బౌలింగ్‌లో 209 పరుగులకు ఔటయ్యారు దీంతో క్రీజ్‌లోకి బుమ్రా వచ్చారు కానీ ఎంతో సేపు క్రీజ్‌లో నిలవలేకపోయారు. రెహాన్ బౌలింగ్‌లో 6 పరుగులు మాత్రమే చేసి క్యాచ్ఇచ్చి వెనుతిరిగారు. తరువాత ముకేశ్‌కుమార్ ఆటకు వచ్చారు రెండో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులకు ఆలౌటైంది. అనతరం ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ప్రారంభించింది. క్రీజులోకి జాక్‌క్రాలే , బెన్ డకెట్ వచ్చారాగా బుమ్రా మొదటి ఓవర్ వేసారు. తొలి ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఇంగ్లాండ్ దూకుడుగా ఆడింది 2వ ఓవర్లో ముకేశ్ కుమార్ 2 ఫోర్లు సహా 10 పరుగులిచ్చారు. రెండో రోజు తొలి సెషన్ ముగిసిన సమయానికి ఇంగ్లాండ్ 32 పరుగులు చేయగా క్రీజ్‌లో క్రాలే 15 పరుగులతో , డకెట్ 17 పరుగులతో ఉన్నారు. ఇంగ్లాండ్‌స్కోర్ 59 పరుగులకు భారత్ తొలి వికెట్ దక్కించుకున్నారు. దూకుడుగా ఆడుతున్న బెన్ డకెట్ కుల్‌దీప్ బౌలింగ్‌లో స్లిప్ లో ఉన్న పటీదార్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యారు. అనతరం క్రీజ్‌లోకి ఒలీపోప్ వచ్చారు. 14 ఓవర్లకు ఇంగ్లాండ్ ఓపెనర్ జాక్ క్రాలే హాఫ్ సెంచరీ సాధించారు. భారత్ కట్టుదిట్టంగా బంతులు వేస్తున్నా ఇంగ్లాండ్ బ్యాటర్లు పరుగులు సాధించారు. 23 ఓవర్లులో 118 పరుగులు ఇంగ్లాండ్‌రెండో వికెట్ కోల్పోగా 26 ఓవర్లులో ఇంగ్లాండ్ మూడో వికెట్ ను జోరూట్‌ను బుమ్రా వెనక్కి పంపారు . తరువాత ఓలీ పోప్ 23 పరుగులతో బుమ్రా క్లీన్ బౌల్డ్ చేయగా 136పరుగుల వద్ద ఇంగ్లాండ్ నాలుగో వికెట్‌ను నష్టపోయింది. దీంతో భారత్ బౌలర్లు పుంజుకున్నారు. వెంటనే 4 వికెట్లను పడగొట్టారు. రెండో రోజు మూడో సెషన్ ఆట ప్రారంభమైన సమయానికి 155 పరుగులు చేయగా క్రీజులోకి బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ వచ్చారు. ఇంగ్లాండ్ స్కోర్ 159కి ఐదో వికెట్ కోల్పోయింది. దీంతో వరుసుగా వికెట్లు కోల్పోతూ కష్టాల్లో పడింది, కులదీప్ వేసిన బంతికి బెన్‌ఫోక్స్ క్లీన్ బౌల్డయ్యారు. క్రీజ్‌లోకి రెహాన్ వచ్చారు. భారత్ బౌలర్ల దాటికి ఇంగ్లాండ్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ చేరారు. 43 ఓవర్లుకు 214 పరుగులతో వెనుకంజలో ఉండగా మూడో సెషన్ ప్రారంభమైన కొద్ది సేపటికే ఇంగ్లాండ్ కీలక వికెట్లు కోల్పోయింది. భారత్ చివరి 12 ఓవర్లలో 50 పరుగులిచ్చి 3 వికెట్లు తీశారు. ఇంగ్లాండ్ 52 ఓవర్లకు 239 పరుగులు తీయగా తొమ్మిదో వికెట్ కోల్పోయింది. బుమ్రా వేసిన బంతిని ఆడబోయిన హార్ట్‌లీ 21 పరుగులు చేయగా ఫస్ట్ స్లిప్‌లో గిల్ చేతికి చిక్కారు. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 253 పరుగులకు ఆలౌటౌంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో జాక్ క్రాలే 76, బెన్ స్టోక్స్47 పరుగులు చేయగా మిగతా వారు సత్తా చూపలేకపోయారు. భారత్ బౌలర్లలో బుమ్రా అద్భుతంగా బంతులు సంధించి 6 వికెట్లు ను కూల్చారు. మరోవైపు స్పిన్నర్‌కులదీప్ 3 వికెట్లు పడగొట్టగా అక్షర్ పటేల్‌కు ఇక వికెట్ దక్కింది.

# ఉచిత ప్రవేశం ... భారీగా తరలివచ్చిన విద్యార్థులు



### నేడు 9 గంటలలోపు వచ్చిన విద్యార్థులకే ప్రవేశం

విశాఖసిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

వైజాగ్‌లో జరుగుతున్న భారత్ ఇంగ్లాండ్ రెండో టెస్టు మ్యాచ్‌ను తిలకించేందుకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించేలా ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ అభినందించారు. ఉచిత ప్రవేశం వల్ల ఆర్థికంగా ఇబ్బందులున్న వారకి మ్యాచ్ చూసే అవకాశం దర్కిందని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు మొత్తం విద్యార్థులను మ్యాచ్‌కోసం తీసుకొచ్చారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాధ్‌రెడ్డి ద్విచక్రవాహనంలో వెళ్లి స్టేడియం చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు, ఫుడ్‌స్టాల్స్ తదితర వాటిని పరిశీలించారు. స్టేడియం చుట్టుపక్కల వున్న గేట్ల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా పెద్ద ఎత్తున బందోబుస్తు ఏర్పాటు చేయాలని ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాధ్‌రెడ్డి ద్విచక్రవాహనంలో వెళ్లి స్టేడియం చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు, ఫుడ్‌స్టాల్స్ తదితర వాటిని పరిశీలించారు. స్టేడియం చుట్టు పక్కల వున్న గేట్ల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాధ్‌రెడ్డి పోలీసులను కోరారు. విద్యార్థులకు 9 గంటల వరకే అనుమతి ....స్టేడియం వద్దకు ఆదివారం ఉదయం 9 గంటలలోపు వచ్చిన వారికి మాత్రమే ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ముందుగా నిర్ణయించినప్పటికీ శనివారం దాదాపు మూడువేల మంది విద్యార్థులు అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ముందస్తు చర్యగా రెండు గేట్ల ద్వారా స్టేడియంలోకి పంపిలా చర్యలు తీసుకుంటున్నారు.

# నేవీ అమ్ములపొదిలో ఐఎన్ఎస్ సంధ్యాయక్...

జ్ఞానాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నేవీ అమ్ములపొదిలో చేరిన ఐఎన్ఎస్ సంధ్యాయక్ హైడ్రోగ్రాఫిక్ సర్వే యుద్ధనౌకను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జాతికి అంకితం చేశారు. భారత సముద్ర జలాల్లో నేవీ కీలక భూమిక పోషిస్తున్నట్లు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. సముద్రాల్లో దాడులకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహారించడంతో పాటు భారత చట్టాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. భారత్ నావికాదళ నౌకల్లో ఐఎన్ఎస్ సంధ్యాయక్ వెజల్ చేరినట్టు శనివారం విశాఖపట్టణంలో జరిగికన కమీషనింగ్ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దీనిలో భాగంగా ఆయన భారత్ నేవీకి సంబందించి పలు అంశాలను వెల్లడించారు. రక్షణశాఖకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు భారత్ పెద్ద పీట వేస్తుందన్నారు. రక్షణశాఖ అవసరాలకై నాణ్యతా ప్రమాణాలతో పాటు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. భారత్ ఆత్మనిర్భన్‌లో భాగంగా నేవీ అనేక మార్పులు చేపడుతున్నట్టు మంత్రి తెలిపారు. విశాఖపట్టణం నేవల్‌డాక్‌యార్డులో శనివారం ఉదయం ఐఎన్ఎస్ సంధ్యాయక్ వెజల్ నౌక కమీషనింగ్ కార్యక్రమంలో రక్షణ మంత్రి పాల్గొని దేశ నౌవికాదళ శక్తి, సామర్థ్యాలను వివరించారు. ప్రపంచ దేశాలు మన నావికాదళ శక్తియుక్తులను కొనియాడుతున్నట్టు మంత్రి తెలిపారు. రక్షణమంత్రికి తూర్పు నౌకాదళం నేవీ యుద్ధ వీరులు సైనిక వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా నిర్వహించిన పేరడ్‌లో మంత్రి పాల్గొని సెల్యూట్ చేశారు. రక్షణ మంత్రికి దేశ నౌకాదళ ప్రధానాదికారి అడ్మిరల్ ఆర్. హరికుమార్, తూర్పు నౌకాదళపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్‌లు గౌరవ వందనాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా రక్షణ మంత్రి మాట్లాడుతూ సముద్రంలో భారత ప్రజలు ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. చోరీలు, డెకాయిట్ వంటి సంఘటనలు సముద్రాల్లో జరిగితే నేవీ తక్షణమే స్పందించి అలాంటి వారిపై చర్యలకు ఉపక్రమిస్తుందన్నారు. హిందూ మహాసముద్రంలో రక్షణ కోసం భారత్ అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ట్రేడ్ డెలప్‌మెంట్ అంశాలపై కూడా భారత్ పూర్తి పోకస్ పెట్టినట్టు ఆయన తెలిపారు. రవాణా వాహక నౌకలకు డెకాయిట్ వంటి సమస్యలు ఏర్పడితే నేవీ స్పందించి తన ఆదీనంలోకి తీసుకుంటుందన్నారు. రక్షణదళానికి అవసరమైన వాటిని కొనుగోలులో డిఫెన్స్ అకౌంట్స్ విభాగం కూడా నాణ్యతాప్రమాణాలతో పాటు తక్కువదరలకు లబించే వాటికోసం మార్కెట్ సర్వే కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. హిందూ మహాసముద్రంలో భారత్ నేవీ ద్వారా సెక్యూరిటీని పటిష్టపరిచిం దన్నారు. దీంతో ఈ మార్గంలో ఏచిన్న ఇబ్బంది ఏర్పడినా భారత నేవీ ముందుగా స్పందిస్తుందన్నారు. మారిటైం పైరసీ, స్మగ్లింగ్ తదితర తప్పుడు మార్గాల్లో ప్రజలు వెల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళ ప్రధానాదికారి అడ్మిరల్ ఆర్. హరికుమార్ మాట్లాడుతూ గత పదేళ్లల్లో భారత్ నేవీ 23 యుద్ధనౌకలను రూపొందించినట్టు ఆయన తెలిపారు. ఆత్మనిర్భన్ ఫోర్స్‌ను అమల్లోకి తీసుకొచ్చిన అనంతరం నేవీ తన శక్తిని మరింతగా పెంచుకుంటుందన్నారు. వరల్డ్‌క్లాస్ యుద్ధ నౌకలు మన దేశంలో ఉన్నట్టు ఆయన తెలిపారు. ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధ నౌక నాలుగు సీరీస్‌లో ఇది తొలినౌకగా ఆయన తెలిపారు. ఈ యుద్ధ నౌక డిసెంబర్ 5, 2021న లాంచనంగా లాంచ్ చేసినట్టు, కొల్‌కత్తాలోని గార్డెన్ రీచ్‌షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీరింగ్ (జిఆర్ఎస్ఇ) సంస్థ తయారు చేసిన ఈ నౌక డిసెంబర్ 4, 2023లో నేవీకి అప్పగించారు. అనంతరం సీట్రైల్స్ ఇతర సాంకేతిక అంశాలు పూర్తి అధ్యయనం తర్వాత ఫిబ్రవరి 3, 2024న రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధ్యాయక్‌ను జాతికి అంకితం ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు నౌకాదళం ప్రధానాదికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, జిఆర్ఎస్ఇ ఉన్నతాదికారులు, నేవీ ఉన్నతాదికారులు, డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత నౌకాదళం సేవలు నిరుపమానం



### గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

దేశ రక్షణకు భారత నౌకాదళం చేస్తున్న సేవలు నిరుపమానం అని వారి కుటుంబాలకు అండగా ఉంటామని ముఖ్యంగా నౌకాదళంలో పనిచేసే వారి సేవలకు గుర్తింపుగా నామ మాత్రపు ఫీజులతో డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యాఅభ్యాసం చేసేందుకు సహకారం అందిస్తున్నట్లు గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. భారత నౌకాదళంకు చెందిన నేవీ వెల్ఫేర్ అండ వెల్‌నెస్ అసోసియేషన్ తో శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే నౌకాదళం కుటుంబాలనకు అండగా నిలవడం బాద్యతగా భావించి ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా నేవీ వెల్ఫేర్ అండ్ వెల్‌నెస్ అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. కాగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్, నేవీ వెల్ఫేర్ అండ్ వెల్‌నెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు కళాహరికుమార్ తూర్పు విభాగం అధ్యక్షురాలు సంధ్యా పెండార్కర్, నౌకదళ విద్యా విభాగం కమాడోర్ జి రాంబాబు అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైద్య కళాశాల, ఇతర విభాగాలలో నిబంధనలకు అనుగుణంగా నౌకాదళం సిబ్బంది పిల్లలకు ప్రవేశాలు కల్పిస్తారు. అలాగే విశ్వవిద్యాలయంలోని విభాగాలకు రక్షన సాంకేతిక పరిజ్ఞానం పై భోదన, పరిశోధనలకు నౌకాదళం సహకారం అందిస్తుంది. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, తూర్పు నౌకదళంపర్సనల్ సర్వీసెస్ కంట్రోలర్ వైస్ ఎడ్మిరల్ గురుచరణ్‌సింగ్, కలింగ కమాడోర్ ప్రదీప్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా గీతం సముద్ర తీర ఉత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

గీతం డీమ్ విశ్వవిద్యాలయం యువతలో విజ్ఞన నైపుణ్యాలతో పాటు సాంస్కృతిక, క్రీడలను ప్రొత్సహించడానికి ఏటా షోర్ ఫెస్ట్ పేరిట నిర్వహించే సముద్ర తీర ఉత్సవం శనివారం రుషికొండ తీరంలో అట్టహసంగా ప్రారంభం అయింది. వందలాది మంది విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొనడానికి తరలి రావడంతో గీతం ప్రాగణంలో యువజనోత్సాహవం అంబరాన్ని తాకింది, సముద్ర ప్రాణులను రక్షించుకోవడం తీర ప్రాంత పరిశుభ్రతల ప్రాధాన్యత తెలిపే విధంగా రుషికొండ బీచ్ ఇసుక తిన్నెలపై ప్రారంభ కార్యక్రమానికి నిర్వహించడం విశేషం గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ ముఖ్యఅతిదిగా హాజరై ఈ ఉత్సవాలను ప్రారంభించారు. లింగ వివక్షత లేని సమాజం ఆరోగ్య కరమైన జీవనం మంచి నడవడిక అంశాలను ఈ ఉత్సవానికి నినాదంగా ఎంచుకోవడం అభినందనీయమన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్‌లు వివిధ విభాగాల డీన్‌లు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేశారు. తీర ప్రాంత ఉత్సవంలో భాగంగా భారత నౌకాదళం అధ్వర్యంలో వీనుల విందైన సంగీతాన్ని నేవీ బ్యాండ్ బృందం ఆలపించడం యువతలో ఉత్సాహన్ని నింపింది అలాగే వివిధ వేదికలపై సమకాలీన అంశాలపై ప్రముఖలతో ప్రసంగాలను ఏర్పాటు చేశారు. గీతం లోని క్రీడా మైదానాలు స్టేడియంలలో విద్యార్థులకు పోటీలను నిర్వహించారు సాయంత్రం ఉత్సవ వేధకపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి.

ప్రభాత వార్త

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటీలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– ఇంటర్ లేదా డిగ్రీ
– స్థానికంగా నివాసం
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GS No 162552L Cook Gollur AppaRao presently serving at unit 532 SS&TC (GREF) PIN 930532 c/o99APO at Tinbathi more, Siliguri Jalpaiguri dist (W.B) that my wife actual and correct name is GOLLUR URMILA but in my service record I have got recorded my wife name as URMILA instead of GOLLUR URMILA. Hence I declare by the affidavit dt 22.11.2023 at dist visakhapatnam special metropolitan magistrate visakhapatnam (A.P) that GOLLUR URMILA and URMILA is the same person having single identity I.e my Wife. -Gollur Apparao.

(Ro.No.47877)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



## అక్రమ అరెస్టులను ఖండించిన బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్



8లో

## ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రికెట్ మ్యాచ్ ఫైనల్‌కు చేరుకున్న ఈస్ట్

ఫైనల్ మ్యాచ్ తిలకించి క్రీడాకారులకు అభినందనలు తెలిపిన ఎంపీ ఎంవివి



8లో

# టీమ్ ఇండియా 143 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

యశ్వస్వి 277 బంతుల్లో డబుల్ సెంచరీ -ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 253 పరుగులకు ఆలౌటొంది -భారత్ బౌలర్లలో బుమ్రా అద్భుతంగా 6 వికెట్లు కూల్చారు



6లో



## నేవీ అమ్ములపొదిలో ఐఎన్ఎస్ సంధ్యాయక్...

జాతికి అంకితం చేసిన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. -హిందూ మహాసముద్రంలో ఫ్రీట్రేడింగ్‌కు ప్రత్యేక రక్షణ ... -మారిటైం పైరసీ, స్మగ్లింగ్ వంటి వాటిలో ప్రజలు పాల్గోనవద్దన్న మంత్రి... -నేవల్ డాక్‌యార్డులో సైనిక వందనాన్ని స్వీకరించిన రక్షణశాఖ మంత్రి...



9లో

## ప్రశాంతతకు మారుపేరు విశాఖ నగరం

ఇప్పుడు విశాఖలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు -గతంలో విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ కుటుంబ సభ్యుల కిడ్నాప్ కలకలం రేపింది : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కామెంట్స్



8లో

## తహశీల్దార్ దారుణ హత్య


తీవ్ర దిగ్భ్రాంతికి లోనయిన ముత్తంశెట్టి



8లో

## సర్వే ఏదైనా మళ్ళీ జగనే సిఎం

న్యూస్ ఏరీనా ఇండియా సర్వే వెల్లడి -మంగళగిరి టూరిస్ట్ లోకేష్ : ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

రాష్ట్రంలో జరిపిన అన్ని సర్వేలు ప్రజల మద్దతు వైఎస్ జగన్మోహనరెడ్డి సారథ్యంలోనివైఎస్సార్ సిపికే ఉన్నట్టు వెల్లడించాయని, ఈ మేరకున్యూస్ఏరీనా ఇండియ సంస్థ నిర్వహించిన సర్వేలోఏపిలో వెస్సార్సీపిదే మళ్ళీ అధకారం అని స్పష్టమయ్యిందని నివేదికలో వెల్లడయ్యిందని రాజ్యసభ సభ్యుడు , వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియలోశనివారం పలుఅంశాలు వెల్లడించరు. నివేఇకలో 49.4 శాతం ఓట్‌షేర్‌తో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ 122 సీట్లు కైవసం చేసుకుంటుందని పేర్కొందని అన్నారు. హైదరాబాద్‌లో నివసిస్తూ తెదేపానే నారాలోకేష్ మంగళగిరికి టూరిస్ట్‌లా వచ్చ పోతున్నాడని, మిగతా 8లో

## స్వప్రయోజనం కోసమే సీఎం జగన్ ఆరాటం

రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించకపోవడం దారుణం -బీజేపీ నిరసన కార్యక్రమం



8లో

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ముత్తంశెట్టి





8లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

50వ వార్డులో నూతన డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం -నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం



8లో

విశాఖలో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా

## తహశీల్ధార్ రమణయ్య దారుణ హత్య

ప్రశాంతతకు మారుపేరైన విశాఖ మహా నగరంలో ల్యాండ్ మాఫియా కోరలు చాచింది.. మాఫియా తన ఉనికిని చాటుకునేందుకు ఏకంగా మండల మెజిస్ట్రేట్ (తహశీల్దార్)నే అతి దారుణంగా హత్య చేసింది.... రద్దీగా ఉన్న ప్రాంతంలో ఎమ్మార్వో ఇంటికి వెళ్ళి మరీ హత్య చేసి దర్జాగా తిరిగెళ్లారు.. ఈ ఘటనతో యావత్ రెవెన్యూ యంత్రాంగం మొత్తం ఉలిక్కి పడింది. మండల మెజిస్ట్రేట్ ప్రాణాలకే భద్రత లేకపోవడంతో విశాఖలో పోలీసుల పనితీరు, ప్రజల రక్షణపైనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



6లో

## జోన్-2లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



8లో

## గర్భాశయ ముఖ్యద్వార క్యాన్సర్‌పై అవగాహన




విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఈనెల 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ కేజీహెచ్ రేడియాలజీ విభాగం ఆంకాలజీ డిపార్ట్మెంట్ సంయుక్తంగా గర్భాశయ ముఖ్య ద్వార కాన్సర్ పై శనివారం రేడియేషన్ ఆంకాలజీ హాల్లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపర్నేంట్ డాక్టర్ అశోక్‌కుమార్ ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిబాబు చైతన్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిబాబు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ మిగతా 8లో

## ఎన్నో అనుమానాలు....

దాడి చేసింది ఒకరైతే... మరి ఆ ఇద్దరు ఎవరు... రమణయ్య సోదరుడి స్పందనపై పోలీసుల ఆరా ఎక్కడ -చింతపల్లి ల్యాండ్ వ్యవహారంలో బెదిరించింది ఎవరు? హంతకుడికి ఎమ్మార్వోకి మధ్య రియల్ ఎస్టేట్ వ్యవహారమేంటే...?



5లో

## ఏపీ టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవం

ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఏపీ టిట్కో, మహావిశాఖపట్నం నగరపాలక సంస్థ డబ్బంద, నడుపూరు అప్పికొండ, ములగాడ, బర్మాకాలనీ విశాఖపట్నం టిట్కో గృహసముదాయాలు ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం డబ్బందా ప్రాంతములో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని తొలుతుగా జ్యోతి ప్రజ్వాలన కార్యక్రమం అనంతరం టిట్కో గృహ సముదాయముల ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు ఉభయలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మిగతా 8లో

## ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రికెట్ మ్యాచ్ ఫైనల్‌కు చేరుకున్న ఈస్ట్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ టోర్నమెంట్ జిల్లా స్థాయి ఫైనల్ మ్యాచ్ శనివారం విశాఖ గాజువాక నియోజకవర్గం జట్లు మధ్య ఆంధ్ర యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్లో జరిగింది. ఈ టోర్నమెంట్లో ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ విచ్చేసి తొలుతుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేశారు. ఈ మేరకు మ్యాచ్ను తిలకించి క్రీడాకులును ఉత్తేజ పరిచారు ఈస్ట్ నియోజకవర్గంలో స్థానిక జీవీఎంసీ 23వ వార్డు ప్రాంతానికి చెందిన క్రీడాకారులును ఎంవివి సత్యనారాయణ అభినందించారు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తూర్పు నియోజకవర్గం క్రీడాకారులు నిర్ణీత 8వ ఓవర్లలో 73పరుగులు తీయగా గాజువాక నియోకవర్గం క్రీడాకారులు బ్యాటింగ దిగ నిర్ణీత 8వ ఓవర్‌లో 43పరుగులకు వెనుతిరిగారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచన క్రీడారారులుకు అంతర్జాతీయంగా క్రీడల్లో పాల్గొనే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారని అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారని అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగం కల్పించే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేస్, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం సిద్ధంగా ఉన్నా కావలసిన స్థలాన్ని అప్పగించని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు బీజేపీ విశాఖ శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్‌కు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. అలాగే ఏపీ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ మాట్లాడుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ పార్లమెంట్ విభాగంలో రైల్వే జోన్ ఆలస్యానికి కారణం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించపోవడమే అని స్పష్టం చేసార న్నారు. కానీ దీనికి భిన్నంగా విశాఖ జిల్లా కలెక్టరు మాత్రం తాము భూమిని కేటాయించినా రైల్వే వారు తీసికోలేద నడం అవాస్తమని అన్నారు కనుక రాష్ట్ర ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుపాటి పురంధేశ్వరి సూచన మేరకు శాంతియుతంగా ధర్నా చేస్తుంటేబీజేపీ కార్యకర్తలన అక్రమ అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని ఈ విషయాన్ని ఏపీ భాజాపా తీవ్రంగా ఖండిస్తుందని మాధవ్ అన్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు బాజాపా బెదిరేది లేదని రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ పేర్కొ న్నారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి, రాష్ట్ర నాయకులు ప్రకాష్‌రెడ్డి సుహాసినీ ఆనంద్ బీజేవై ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిలీప్ నాయుడు,పోలిమేరు శ్రీను,నాగరాజు, రామమోహన్ దామోదర్ యాధవ్ పాల్గొన్నారు.

## ప్రశాంతతకు మారుపేరు విశాఖ నగరం

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ప్రశాంతతకు మారుపేరు విశాఖ నగరం అని, ఇప్పుడు విశాఖలో ఎప్పుడు ఏమి జరుగుతుందో ప్రజలు భయపడుతున్నారు అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విశాఖ ఎంపీ వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త కుటుంబ సభ్యులు కిడ్నాప్ కలకలం రేపిందని మీడియాకు వివరించారు. ఇప్పుడు ఎంఆర్ఓ రమణయ్య హత్య దారుణం అని తెలిపారు. ఈ విధంగా రోజుకొక ఉధంతం బయటకు వస్తుందాని ఆక్షేపించారు. విశాఖ నేర రాజధాని గా తయారవుతుందని ఏద్దేవా చేశారు. ఎంపీ కిడ్నాప్ వ్యవహారం ప్రభుత్వం సిరియస్ గా తీసుకోలేదని తెలిపారు. విశాఖలో ప్రైవేటు వ్యక్తుల దందాలు బాగా పెరిగాయని అన్నారు. భూమాఫీయా రెచ్చిపోతుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.విశాఖలో నేరాలు పెరిగాయని కేంద్రం హోంశాఖ మంత్రే చెప్పారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ది లేదని అని ఆరోపించారు. ఎమ్మార్వోకు రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటీ అని ప్రశ్నించారు. ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేయించి నిందుతులను కఠినంగా శిక్షించాలి అని అన్నారు. గంటా శ్రీనివాసరావు శనివారం ఉదయం కేజీహెచ్ మార్చురీ వద్ద తహశీల్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ రమణయ్య హత్య ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, సమగ్ర చర్యలు తీసుకోవాలని ఆ బాధ్యత తమదేనని ఈసందర్భంగా తెలిపారు.ఇటువంటి సంఘటనలు రామలసీమ ప్రాంతాల్లోనే జరిగేవి కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రశాంతమైన విశాఖ లో కూడా ఇటువంటి సంఘటనలు జరగడం పునరావృత్తం కావడం ఎంతో శోచనీయం చంద్రబాబు నాయుడు హయాంలో ఇటువంటి సంఘటనలు జరిగితే వెంటనే హోం మంత్రి, డిజిపి పోలీసులు సిబ్బందిని పంపించి విచారణ జరిపి దోషులకు వెంటనే శిక్ష పడేలా చేసేవారు అని అన్నారు. ఈ హత్య ఉదంతంపై సమగ్ర విచారణ జరిపి నేరస్తులను శిక్షించాలని కోరారు. ఈపాలన లో కేవలం నేరస్తులకు భూమాఫియా చేసే వాళ్లకు విచ్చలవిడిగా ఉంది దీనికి తోడు గంజాయి వంటి మారక ద్రవ్యాలు అందుబాటులోకి విచ్చలవిడిగా రావడం ఈ ప్రభుత్వం వైఫల్యం అని తెలుస్తుందన్నారు. విశాఖలో ఇటువంటి భూ సంబందిత మాఫియా హత్య విచ్చలవిడిగా జరుగుతుంటే ప్రజలు అటు అధికారులు భయభ్రాంతులకు గురువుతుంటే ప్రభుత్వం ఎందుకు దీనిపై సీరియస్ గా చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ ముఖ్యమంత్రికి కేవలం బటన్ నొక్కడం ఇతర అక్రమ కబ్జాలు వాటిపై దృష్టి సారించారే తప్ప ఇటువంటి రక్షణ చర్యలు పై దృష్టి సారించలేదన్నారు. ఎంపీ కుటుంబాన్ని వాళ్ళ ఇంటి నుంచి కిడ్నాప్ చేసి 48గంటల తర్వాత విడిచిపెడితే వాటిపై ఎటువంటి సమగ్ర విచారణ గాని ఎటువంటి చర్యలు గాని చేపట్టలేకుండా నిశ్శబ్దంగా ఉన్నారంటే ఇది కేవలం వారి యొక్క కను సన్నల్లో జరుగుతుందా అనేది అనుమానాలు వస్తున్నాయి. మొన్నీ మధ్య సాక్షాత్తు కేంద్ర మంత్రి ఈ ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో ఎప్పుడు లేని విధంగా భూకబ్జాలకు హత్యాదంతాలకు నిలయమైందని వెంటనే వీటిపై సమగ్ర విచారణ జరిపించి నేరస్తులపై కఠిన చర్యలు జిరగితే ఇవి ఎంతైనా సరే నిలుపుదల చేయగలమని లేకుంటే ప్రజలు భద్రత కే ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు. తహసీల్దార్ రమణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడటం జరిగిందన్నారు. ఇంకా ఆ షాక్ నుంచి తేరకోలేదన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మాపార్టీ తరఫున వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలుపుతూ మరోక్కసారి ఈ ముఖ్యమంత్రికి మేము డిమాండ్ చేస్తున్నది వెంటనే హోం మంత్రిని, బిజెపిని పంపి సమగ్ర విచారణ జరిపి నేరస్తులకి కఠిన శిక్ష విధించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మరళీనగర్ 47లక్షలు 50వేలు రూపాయల వ్యయంతో నిర్మించిన డా. వైఎస్ ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపిహెచ్‌సి) ప్రారంభోత్సవం, వంశీ నగర్లో 49లక్షల 90వేలు రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగర మేయర్ హరివెంకటకుమారి విశాఖ ఉత్తర నియోజకవర్గ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈకార్య క్రమంలో డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు జిల్లా రజని కంపిపాము కృష్ణారావు డిఎంహెచ్ఓ జగదీష్, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, కె అనిల్‌కుమార్ రాజు, కె వి యస్ శశికళ కోట్యన్ సభ్యులు సేనపతి అప్పారావు, ఈశ అమ్మిరాజు, ఏతు సతీష్, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు, మాస్టర్ జెసిఎస్ మండల కన్వీనర్ నీలి రవి, 50వ వార్డు నాయకులు పి సునీత, బాగాతి విజయ్, యం లక్ష్మి, శ్రీనివాసరావు రాజారావు విశ్వనాధరావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ దారుణ హత్య

7వ పేజీ తరువాయి...

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో మధురవాడ సానపల్లి రమణయ్య చరణ్ క్యాసిల్ అపార్ట్మెంట్ వద్ద నిన్న అర్ధరాత్రి దినగరి రూరల్ తహసీల్దార్ సనపల రమణయ్యపై కొంతమంది దుండగులు రాడ్ లతో దాడి చెయ్యగా అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎమ్మెల్యే పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విశాఖ ప్రశాంతంగా ఉండే ప్రాంతంలో ఈ సంఘటన జరగడం చాలా దారుణమైన విషయం అని పోలీసులు విచారణ జరుపుతున్నారని దోషులను పట్టుకుని తగిన శిక్ష విధించాలని ప్రభుత్వం తరపున తాహసీల్దార్ కుటుంబానికి ఆదుకుంటామని వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని తెలిపారు.

## గర్భాశయ ముఖ్యద్వార క్యాన్సర్‌పై అవగాహన

7వ పేజీ తరువాయి...

అధ్యక్షురాలు డాక్టర్ షీరిన్ రహమాన్ అంకాలజిస్ట్ డాక్టర్ కుమారి, మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కుమారి, మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ శిల్ప తదితరులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నియంత్రణ దిశగా ఇందులో 9 నుంచి 14ఏళ్ల ఆడపిల్లలకు ఉచిత వ్యాక్సిన్ చేయించేందుకు చైతన్య స్రవంతి ముందుకొచ్చిందని ఈ వ్యాక్సిన్ రెండుసార్లు వేస్తారు 14ఏళ్ళ దాటిన వివాహం అయిన వారికి మూడుసార్లు వ్యాక్సిన్ వేస్తారు. ఇందుకయ్యే ఖర్చును చైతన్య స్రవంతి ముందుకొచ్చింది ఈ వ్యాక్సిన్ రెండుసార్లు వేస్తారు. 14ఏళ్ళు దాటిన వివాహం అయిన వారికి మూడుసార్లు వ్యాక్సిన్ వేస్తారు. ఇందుకయ్యే ఖర్చును చైతన్య స్రవంతి భరిస్తుందని డాక్టర్ శీరిన్ రహమాన్ చెప్పారు. తరువ పాప్ స్మియర్ టెస్ట్ ఎయిడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని తొలి దశలో గుర్తించే అవకాశం ఉందని వ్యాధికి తగిన చికిత్స అందజేసే అవకాశం ఉందని వక్తలు తెలిపారు.

## ఏపీ టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవం

7వ పేజీ తరువాయి...

తమ సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈప్రాంతంలో వైయస్సార్ జగనన్న నగర్ అర్బన్ ఆధ్వర్యంలో ఏపీ టిట్కో గృహాలను నిర్మాణం చేపట్టడం హర్షణీయమని ప్రతి పేదవానికి సొంతిల్లు కల నెరవేర్చిన ఘనత ఏపీ ముఖ్యమంత్రి కి ప్రతి పేదవాడి రుణపడి ఉంటాడని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత కేవలం ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ, జడ్ పిటీసీ, గ్రామ సర్పంచ్‌లు, టిట్కో కో చైర్మన్ ప్రసన్నకుమార్‌రెడ్డి, లబ్దిదారులు స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మారుమూల 'బూదరాళ్ళ'కు రోడ్లుమహర్దశ..!

**ఎనిమిదిరోడ్ల నిర్మాణాల ప్రతిపాదనలకై అధికారుల సర్వే**

కొయ్యూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీలోని పలుగ్రామాలకు రోడ్లు మహర్ధశ పట్టనుంది. ఈమేరకు పంచాయితీలోని ప్రధానమైన ఎనిమిదిరోడ్ల నిర్మాణాలకుగాను శనివారం ప్రతిపాదనలకై సర్పంచ్ సాగినముత్యాలమ్మ, వార్డుమెంబరు సాగినసంజీవ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగుఅధికారులు సర్వే చేసారు. వీటిలో బాలరేవుల నుండి నూకరాయితోట, బాలరేవుల నుండి కునుకూరు, కునుకూరు నుండి గోధుమలంక. ముకుడుపల్లి నుండి కిండంగి, గరికబండజంక్షన్ నుండి గరిమండ, గరికబండజంక్షన్ నుండి కొర్రపాడు, గరికబంద నుండి అన్నవరం, కన్నవరం నుండి రాజులపాడు రోడ్ల నిర్మాణాలకై ఇంజనీరింగుఅధికారులు పిఆర్ఎఐయు డిఇ, బూదరాళ్ల ఇవజనీరింగుఅసిస్టెంట్లు పవన్, ప్రసాద్ తదితరులు ఈ సర్వేలో పాల్గొన్నారు. కాగా ఈ రోడ్లునిర్మాణాలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే మారుమూల బూదరాళ్లపంచాయితీలో చాలావరకు రోడ్డుసమస్య తీరినట్టవుతుంది.

## 'మంచినీటిబోరు' తొలగింపుపై సర్పంచ్ నిరశన



**గ్రామసభ నిర్వహించాలంటూ అధికారులకు ఫిర్యాదు**

కొయ్యూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త

మండలంలోని రాజేంద్రపాలెంలో వివాదం కొనసాగుతున్న ఓ స్థలానికి సంభంధించి ఉన్నతాధికారుల నుండి ఇంకా ఎటువంటి స్పష్టమైన ఆదేశాలులేకుండానే ఒకవర్గంవారు ఆ స్థలాన్ని ఆక్రమించుకునే ప్రయత్నంచేయడంతోపాటు ఆ స్థలంలోని పంచాయితీకి చెందిన మంచినీటిబోరును దౌర్జన్యంగా ధ్వంసం చేసారంటూ సర్పంచ్ పీటాసింహాచలం ఆగ్రహం వ్యక్తంచేస్తూ అధికారులకు ఫిర్యాదుచేసారు. గ్రామంలో గతకొంతకాలంగా భూవివాదం సాగుతోందని, అయితే ఈ వివాదంలో చివరికి ఎవరికి భూమిదక్కినా తమకు అభ్యంతరంలేదని, అయితే ఇంకా ఉన్నతాధికారులు ఈ వివాదానికి సంభంధించి ఎటువంటి ఆదేశాలు జారీచేయకుండానే ఒకవర్గంవారు స్థలాన్ని చదునుచేసే నెపంతో పంచాయితీకి చెందిన మంచినీటిబోరును దౌర్జన్యంగా ధ్వంసం చేయడం అన్యాయమన్నారు. ఈ స్థలాన్ని అప్పగించేముందు దండోరా వేయడంతోపాటు, గ్రామసభ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ విషయమై అవసరమైతే జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తామని హెచ్చరించారు. బోరును పరిశీలించిన కార్యక్రమంలో పంచాయితీకార్యదర్శి శ్రీనివాస్, టిడిపినేత ఎస్‌కెబిఖాన్, గిరిజననేత కాకరచిన్నారావు పాల్గొన్నారు.

## వైసిపినేత పర్యటనకై వృద్ధులను ఇబ్బందిపెడతారా?

**బిజెపి గిరిజనమోర్ఛా జిల్లాఉపాధ్యక్షులు రీమెలచంద్రరావు**

కొయ్యూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త



పాడేరునియోజకవర్గ వైసిపి కన్వీనర్ ఎం.విశ్వేశ్వరరాజు పర్యటనకోసం పింఛనుదారులైన వృద్ధులను, వితంతువులను ఇబ్బందిపెట్టడం ఎంతవరకు సమంజసమని బిజెపి గిరిజనమోర్ఛా జిల్లాఉపాధ్యక్షులు రీమెలచంద్రరావు ప్రశ్నించారు. శనివారం మండలంలోని అంతాడలో వైసిపిపాడేరు కన్వీనర్ విశ్వేశ్వరరాజు పర్యటన సంధర్భంగా అంతాడపంచాయితీలోని చుట్టుప్రక్కల గ్రామాల్లోని పింఛనుదారులను కాలినడకన అంతాడకు రప్పించారని ఆరోపించారు. పింఛన్లు ఇంటివద్దే, 1వతేదీరోజే ఇస్తున్నామని చెపుతున్న వైసిపిప్రభుత్వం ఈ విషయమై ఏంచర్య తీసుకుంటుందో? చూడాలన్నారు. పార్టీప్రచారంకోసం పింఛనుదారులను వాడుకోవడం ఏమిటన్నారు. పార్టీనేత వచ్చినప్పుడు పార్టీకార్యకర్తలను తరలించుకోవాలన్నారు. ప్రభుత్వసొమ్ముతో ఇస్తున్న పింఛన్లను పార్టీనేత చేతులమీదుగా ఇవ్వడం తగదన్నారు. పింఛన్లసొమ్ము వైసిపిదికాదని ఎద్దేవాచేసారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు చంద్రరావు హెచ్చరించారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కలెక్ట్టర్ ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సౌజన్యంతో మదురవాడ చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో దివ్యాంగులు కు ఉచిత వాహనాలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లా కలెక్ట్టర మల్లికార్జునరావు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్ట్టర్ మల్లికార్జున రావు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఉపకరణాలు ను పర్యవేక్షించి దివ్యాంగులుతో మాట్లాడి వారి జీవనశైలితో పాటు సమస్యలు ను అడిగితెలుసుకోవడం జరిగింది. కార్యక్రమం ను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సౌజన్యంతో సిఎస్ఆర్ నిధులు ద్వారా నియోజకవర్గం లో వారి వారి అంగవైకల్యం సమస్యలు కలిగిన 280మంది దివ్యాంగులు గుర్తించి వారికి ఉచితంగా ట్రై సైకిళ్లు మోటార్ వీల్ సైకిల్స్ వికలాంగులకు జైపూర్‌లో తయారు చేయబడిన ఆర్టిఫీషియల్ కాళ్ళు వినికిడి శక్తిలేనివారికి వినికిడి చెవి పరికరాలు విభిన్న ప్రతిభావంతులు కు ల్యాబ్ టాప్‌లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అని వీటి వలన వారి నిత్య జీవనశైలి లో వారి దారి మనుగుడకు అనుగుణంగా ఉపయోగకరంగా ఉంటుంది. అని మానవ సేవే మాధవ సేవ అని విధంగా పక్కవాడికి సహాయం చేయాలనంటే మంచి మనసు ఉండాలని అన్నిఅవయవాలుసక్రమంగా ఉన్నప్పటికీ ఈరోజుల్లో కొంత మంది ఇతరులు పై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ శారీరకంగా అంగవైకల్యం కలిగి ఉన్నప్పటికీ మానసికంగా ఎంతో ఆత్మవిశ్వాసంతో ధైర్యం కలిగి ఎవరిపై ఆధారపడకుండా జీవిస్తున్నారు. అని అన్నారు.కనీసం సమాయ సహకారలు అందించాలని ఇంత చక్కని కార్యక్రమంకి శ్రీకారం చుట్టి ఉచిత ఉపకరణాలు అందించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వార పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తెలిపారు. అనంతరం రాష్ట్రంలోనే విస్తీర్ణంలో అలాగే విద్యార్థులు శాతం కలిగి ప్రధామ స్థానంలో మౌలిక సదుపాయాలు ను మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది అనే విషయంపై పర్యవేక్షణంచి విద్యాభోధన మధా హ్నం భోజన పంపిణీ పై విద్యార్థులుతో సంభాసించి వారిని అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు మధ్యాహ్న భోజనం విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు లు చేశారు. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్ట్టర్ మల్లికార్జున ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ దివ్యాంగులు శాఖ డైరెక్టర్ మాధవి, జీవీఎంసీ అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఏదైనా మళ్ళీ జగన్ సిఎం


అటువంటి వారు ఇక్కడి ప్రజలకు వద్దని అన్నారు. ఏడాదిలో 365 రోజులు అందుబాటులో ఉండే స్థానికుడు గంజి చిరంజీవి ప్రజల అవసరాలు తీర్చగలడని, టూరిస్ట్ కావాలో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

### విదేశాల్లోని బాతీయ విద్యార్థుల భద్రత బలోపేతం కావాలి,..

ఇటీవల అమెరికాలో మరో భారతీయ విద్యార్థి మృతితీవ్ర ఆందోళన కల్గిస్తుం దని, ఏడాదికాలంలో ఇది నాలుగో సంఘటన అని దీంతో విదేశాలకుఉన్నత చదువులకై వెళ్తున్న భారతీయ విద్యార్థుల భద్రతపై అనేక సందేహాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి భద్రతా చర్యలు పటిష్టం చేయాలని కోరారు. భారతీయులు చదువుతున్న ఆయా దేశాల ప్రభుత్వాలతో మాట్లాడి విద్యార్థుల భద్రతకుచర్యలు చేపట్టాలని కోరారు. ఏడాదిలో నలుగురు విద్యార్థుల మృతితో దేశవ్యాప్తంగా విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. విద్యార్థుల భద్రత గురించి తక్షణమేయా దేశాలతో చర్చించాల్సిన అవసరం ఉందని ఆలాగే విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత దృష్ట్యా మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలని విజయసాయిరెడ్డి సూచించారు.

## జోన్-2లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



విశాఖ నగర ప్రజాలకు క్రీడా ప్రాంగణాలను అందుబాటులో తీసుకొచ్చేందుకు గానూ ప్రతి జోన్‌లో స్టేడియం లను జీవీఎంసీ అభివృద్ధి పరుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ తెలిపారు. శనివారం ఆయన జోన్ 2 ఆరిలోవ వద్దహెల్త్ సిటీ సమీపంలో ఖాళీ స్థలాన్ని జీవీఎంసీ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా జోన్ 2 వార్డు 13 లో గల ఆరిలోవ వద్ద హెల్త్ సిటీ సమీపంలో ఇండోర్ స్టేడియంను నిర్మించి ప్రజలకు అందుబాటు లోనికి తీసుకువచ్చేందుకు 2.8ఎకరాల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు ఈ ప్రాంతంలో ప్రజల క్రీడా సౌలభ్యం కొరకు ఇండోర్ స్టేడియం ను అతా ్యధునికంగా నిరి ్మంచేందుకు ప్రణాళికులు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును అదేశించారు. ఈ ప్రతిపాదిత స్థలంలో ఉన్నచెట్లను ఆటంకపరచకుండా రక్షణ గోడను ఏర్పాటు చేస్తూ స్టేడియంలో క్రీడలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు మౌలిక సదుపాయాలు ఉండేటట్లు ప్రణాళిక సిద్ధం చేసి నివేదికను సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు అనంతరం హెల్త్ సిటీ రోడ్లను పరిశీలించి రోడ్లకు ఇరువైపులా పచ్చదానిన్ని పెంపొందించేందుకు కావలసిన ఏర్పాట్లు చేపట్టాలని శాంసన్ రాజుకు సూచిస్తూ ఈ హెల్త్ సిటీ ప్రాంతంలో నిత్యం పరిశుభ్రతా పనులు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ కిషోర్ ను కమిషనర్ ఆదేశించారు అనంతరం వార్డు 12లో శ్రీకాంత్ నగర్ లేఔట్ సమీపంలో ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఆ ప్రదేశాంలో పార్కు నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేయాలని శాంసన్ రాజు ను ఆదేశించారు. వార్డు 12లో పెదగదిలి నుంచి తోటగురువు వెళ్లే మార్గములో 60అడుగుల రోడ్డు విస్తరణ కల్వర్టు నిరా ్మణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులును కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ ఇఇ శాంతి రాజు, ఏసీపీ శాస్త్రి ఏ ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండడాబాల పండుగ

**జ్ఞానాపురం నుంచి పాదయాత్రగా తరలివెళ్లిన క్రైస్తవులు ...**

జ్ఞానాపురం,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఆదివారం కొండడాబాల పండుగ. దీని కోసం జ్ఞానాపురం నుంచి పెద్ద ఎత్తున క్రైస్తవులు తరలివెళ్ళారు. సెయింట్ పీటర్స కేథడ్రిల్ ఆధ్వర్యంలో మేరీమాత విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకుంటూ వందలాది మంది భక్తులు పాదయాత్ర నిర్వహించారు. చర్చి ఫాధర్ జోన్నాడ జాన్ ప్రకాష్, పిపిసి అధ్యక్షులు సీముసిరి రాజేష్ ఆద్వర్యంలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్ఞానాపురం నుంచి కొత్తవలస మీదుగా కొండడాబాలు ప్రాంతానికి క్రైస్తవులు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నారు. భక్తులు అక్కడే వంటవార్పు చేసుకుని కుటుంబాలతో భోజనం చేసి ఆదివారం సాయంత్రం తిరుగు ప్రయాణం సాగించనున్నట్టు రాజేష్ తెలిపారు. జ్ఞానాపురంతో పాటు విశాఖమహానగరంలోని అనేక ప్రాంతాల నుంచి క్రైస్తవులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్టు పాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ తెలిపారు. భక్తులు వారి కోరికలు నెరివేరితే వారంతా ఈ పాదయాత్రలో పాల్గొని మేరీమాతకు వందనాలు సమర్పించుకునే ఆచారం ఉందన్నారు. దీని కోసం చర్చి ఆధ్వర్యంలో మేరీమాత, క్రీస్తు పునరుత్తజీవం విగ్రహాలతో ఊరేగింపు నిర్వహిస్తూ భక్తులు కొండడాబాలు చేరుకుంటారని వారు తెలిపారు.

## యోగా టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్స్

చోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



విశాఖ యోగ భారతిట్రస్ మరియు చోడవరం అనకాపల్లి పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ బోర్డు ఆధ్వర్యంలో యోగ మాస్టర్ మరియు టీచర్‌గా రాణించాలనుకుంటున్న యువతి, యువకులకు మంచి అవకాశమని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ సర్టిఫికెట్ ద్వారా ప్రైవేట్ కాలేజీల్లో ఇంటర్నేషనల్ స్కూల్‌లో యోగా టీచర్‌గా ఉద్యోగ అవకాశం పొందవచ్చుని మరియు భారత ప్రభుత్వం ఆయుష్ డిపార్మెంట్‌లో కూడా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అలాగే సొంతంగా యోగ కేంద్రాన్ని స్థాపించుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9291276900 నెంబరులో సంప్రదించాలని అనకాపల్లి జిల్లా యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ పుల్లేటి సతీష్ తెలిపారు.

## నేరాంధ్రప్రదేశ్‌గా తయారుచేసారు:గణబాబు

గోపాలపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌ను నేరా ంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని పశ్చిమ శాసనసభ్యుడు పి.గణబాబు ఎద్దేవా చేసారు. ప్రశాంత విశాఖను అశాంతితో కూడుకున్న రీతిన వైకాపా నాయకులు మార్చేసారని విమర్శించారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు కేంద్రంగా వుండేదని, ఇప్పుడు వైకాపా ప్రభుత్వ హయాంలో నేరాలు, ఘోరాలు, కబ్జాలు పెరిగిపోవడంతో పారిశ్రామికంగా తీవ్రంగా దెబ్బతిందన్నారు. గంజాయి రవాణాకు గేట్‌వేగా మారిందన్నారు. విశాఖలో కూడా నేర ప్రవృత్తి తీవ్రంగా పెరిగిపోవడం వెనుక వైకాపా నాయకుల ప్రమేయంతో పాటు పోలీసుల వైఫల్యం కూడా కారణమయ్యిందన్నారు. అధికారులకే రక్షణ కరవైందనడానికి తహసీల్దార్ హత్యే ఉదాహరణ అన్నారు. సాక్షాత్తు విశాఖ పార్లమెంటు సభ్యుని కుటుంబమే కిడ్నాప్‌కు గురైందంటే ప్రభుత్వం ఎంతగా విఫలమయ్యిందన్నది అర్ధమవుతుందన్నారు. యువతకు ఉద్యోగ భద్రత లేదని, రైల్వేజోన్ అటకెక్కిందని, విభజన హామీల అమలులో ఘోరంగా విఫలమయ్యిందని వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రానున్న ఎన్నికలలో వైకాపాకు ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు.

## అర్హులకు ఆడారి ఆనంద్ ఆసరా



గోపాలపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

వివిద సాంకేతిక కారణాల వల్ల ప్రభుత్వ పెన్షన్ పొందలేని అర్హులైన పలువురు లబ్ధిదారులకు పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, ఎపిఎంఎస్‌ఎంఇడిసి ఛైర్మెన్ ఆడారి ఆనంద్‌కుమార్ అండగా నిలిచారు. తన సొంత నిధులతో బాజీజంక్షన్‌కు చెందిన ఉప్పాటి హిమ, శైలజ, బర్ల జగదీశ్వరరావు, ఐ.లక్ష్మి, గొందేసి కనకమ్మ, కటిక పార్వతికుమార్‌లాల్, ఉత్త కృష్ణ, మొలకపల్లి లక్ష్మిలకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల వంతున అందించారు. అలాగే 92 వార్డుకు చెందిన ఉప్పాడ అప్పారావు, సిరిమల్లె శంకర్రావు, గంట లక్ష్మి, ఎలమంచిలి శ్రీనివాసరావు, గంటల రమ్య, యాండ్ర హర్షవర్ధన్, బెహరా సాయికుమార్, బెహరా శివప్రియలకు కూడా సొంత నిధుల నుంచి మూడు వేల రూపాయలు సమకూర్చారు. సదరు నగదును 91 వార్డు అధ్యక్షుడు గునిశెట్టి శ్రీనివాసరావు లబ్ధిదారులకు అందజేసారు.

## ప్రకృతి'సోయగం'..తోడైన హైవే'అందం'..!

**విశేషంగా ఆకట్టుకుంటున్న 'సంధ్యాసమయ'దృశ్యాలు**


కొయ్యూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త



ఏజన్సీలో సహజసిద్ధంగా ఉండే ప్రకృతిఅందాలకు ఇప్పుడు నూతనంగా నిర్మిస్తున్న హైవేరోడ్డు అందాలు తోడయ్యాయి. మండలంలోని కాట్రగడ్డనుండి కాకరపాడు వరకు నిర్మిస్తున్న హైవేరోడ్డు దాదాపు50శాతం పనులు పూర్తవడంతో ఈ రోడ్డుగుండా ప్రయానించే ప్రయాణీకులను కొత్తఅందాలు పలకరిస్తున్నాయి. పచ్చనిచెట్ల నడుమ నల్లనితారురోడ్డు చక్కగా పేర్చినట్టు కనపిస్తుండటంతో చూపరులు ముగ్ధులైపోతున్నారు. ఇక సాయంకాల సంధ్యాసమయంలోనైతే అస్తమిస్తున్న సూర్యుని లేత వెలుతురులో ఈ దృశ్యాలు మరింత అందంగా దర్శనమిస్తూ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

## 'పల్లెకుపోదాం'పై బిజెపి శిక్షణాతరగతులు..!

**వైసిపిప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి**



కొయ్యూరు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త

ఈనెల9నుండి నిర్వహించనున్న 'పల్లెకుపోదాం' కార్యక్రమానికి సంభంధించి శనివారం మండలకేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో మండలంలోని రాజేంద్రపాలెం అల్లూరిసీతారామ రాజు కళామందిరం లో ఆ పార్టీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. పాడేరు బిజెపికన్వీనర్ కూడా కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అరకుపార్లమెంటు సమన్వయకర్త బివిభారతి, బిజెపిగిరిజనమోర్ఛా రాష్ట్రమేధావివిభాగ కన్వీనర్ కురుసా పార్వతమ్మ, గిరిజనమోర్ఛా రాష్ట్రఅధ్యక్షులు ఉమామహేశ్వర్రావు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. పార్టీఅధిష్టానం ఆదేశాలమేరకు నిర్వహించనున్న పల్లెకుపోదాం కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేయాలని సూచించారు. గ్రామాలకు వెళ్ళి, ప్రజలతో మమేకమై, పార్టీజెండాను ఆవిష్కరించి, స్థానిక సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఆ సమస్యల పరిష్కారనిమిత్తం సంభంధిత శాఖ అధికారులకు దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అలాగే వైసిపిప్రభుత్వ వైఫల్యాలను, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూనే కేంద్రంలోని మోఢీ నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమపధకాలను ప్రజలకు మరింత చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనమోర్ఛా జిల్లాఅధ్యక్షులు అరిమెలరాజు, జిల్లాఉపాధ్యక్షులు రీమెల చంద్రరావు, బిజెపిఅసెంబ్లీ సోషల్‌మీడియా కన్వీనర్ పండాఈశ్వర్రావు, మండలప్రధానకార్యదర్శులు కొర్రాత్రినాథ్. కొర్రనూకరాజు,ఉపాధ్యక్షులు శరభయ్య, కూడాకర్రయ్య, కార్యదర్శి బొంకురాము, ఒబిసిమోర్ఛా మండలాధ్యక్షులు గాలిదేముడు, జర్తాభూలక్ష్మి, అరిమెలసుంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వప్రయోజనం కోసమే సీఎం జగన్ ఆరాటం

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

తన సొంత ప్రయోజనాల కోసమే ముఖ్యమంత్రి జగన్ రైల్వే జోన్ ఏర్పాటు కు స్థలం కేటాయంపును నిరాకరిస్తున్నారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్థలం కేటాయించడం లేదన నిరసన తెలుపుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహ వద్దశనివారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈసందర భంగా ఎంపీ జీవీఎల్ మీడియాతో మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కావాల్సిన 52ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడం లేదంటూ పార్లమెంటులో కేంద్ర రైల్వే మంత్రి అష్ణవి వైష్ణవ్ స్పష్టం చేశారని జీవీఎల్ అన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న తమపై పోలీసులు జులుం ఏమిటంటూ ప్రశ్నించారు. అనంతరం బీజేపీ నేతలు కార్యకర్తలు జీవీఎంసీ కార్యాలయం ముట్టడికి బయలుదేరగా పోలీసు వారని అడ్డుకోడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ బీజేపీ జిల్లా అద్యక్షులు రవీంద్రరెడ్డి నాయకులు కేతినేని సురేంద్ర మోహన్ తదితరులు రోడ్డుపై బైఠాయించారు.పరిస్దితి ఉద్రిక్తంగా మారుతున్న పోలీసులు బీజేపీ నేతలు పలువురిని అదపు లోకి తీసుకొని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ కు తరలించారు. ఈకార్యక్రమంలో బీజేపీ ప్రతినిధి డాక్టర్ సుహాసినీ ఆనంద్, జిల్లాకార్యదర్శి వాసుపల్లి దానేష్, రాజీవ్‌గాంధీ అవార్డు గ్రహిత రూపాకుల రవికుమార్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారుల ప్రాణాలకు రక్షణ కరువు

విశాఖసిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



వైసీపీ పాలనలో రాష్ట్రంలో అధికారుల ప్రాణాలకు సైతం రక్షణకరువైందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.ప్రణవ్ గోపాల్ అన్నారు. జగన్‌రెడ్డి దోపిడికీ అనుకూలిస్తే జైలుకు వ్యతిరేకిస్తే కాటికి పోక తప్పాదా అని ఆయన అనుమానం వ్యక్తం చేసారు. విశాఖ జిల్లాలో తాహసిల్దార్ రమణయ్య దారుణ హత్యకు గురవ్వటం జగన్‌రెడ్డి భూదాహానికి నిదర్శినం అని ఆయన చెప్పారు. విశాఖను రాజధానిగా మార్చకముందే ఇలాంటి దారుణాలు జరుగుతుంటే మారిస్తే పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందో ఆయన తెలిపారు. విశాఖ అడ్డం పెట్టుకొని వేల ఎకరాలు దోచుకుటుంన్నారని ఎమ్మార్వో హత్యతో అధికారుల్లో భయం కలిగించి దోపిడిని పెంచుకోవాలనుకుంటున్న వైసీపీ గూండాలు అని ఆయన దుయ్యబట్టారు. తిరిగి అధికారంలోకి రామని తెలిసి పూర్తి స్థాయి దోపిడీలో వైసీపీ నాయుకులు మునిగి తేలుతున్నారని ఆయన ఆరోపించారు.

# బిఎస్ఎన్ఎల్ రక్షణకై సమ్మెను జయప్రదంచేయండి

విశాఖసిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త




దేశవ్యాప్తంగా నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరుగుతున్న పారిశ్రామిక సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గోవాలని కోరుతూ శనివారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. బిఎస్ఎన్ఎల్‌కు 4జి, 5జి కేటాయించకుండా ప్రైవేట్ కంపెనీలైన రిలయన్స్‌కు కేటాయించడం దుర్మార్గమర్గన్నారు. బిఎస్ఎన్ఎల్ ఆస్తులను నేషనల్ మానిటైజేషన్ ఆఫ్ పైఫ్‌లైన్ నేరుతో ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. బిఎస్ఎన్ఎల్ లో 2017 నుండి వేజ్‌రివిజన్ జరగలేదని వెంటనే వేజ్‌రివిజన్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధజ హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒక్క బిఎస్ఎన్ఎల్‌నే కాకుండా దేశంలో వుండే ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ స్టాటజిక్ సేల్ పేరుతో ప్రైవేటీకరణకు పూనుకోగా స్టీల్‌ప్లాంట్ కార్మికులతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున గత 3 ఏళ్ల నుండి పోరాడటం వలన దాని ప్రైవేటీకరణ నుండి కాపాడుకోగలిగామన్నారు. గతంలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగా పున్నప్పుడు హిందూస్థాన్ జింక్‌ను వేదాంత అనే ప్రైవేట్ కంపెనీకట్టబెట్టిందని తరువాత దానిని మూసివేసిందన్నారు. బిజేపీ గవర్నమెంట్ హాయంలో ఒక్క ప్రభుత్వరంగ సంస్థను కూడా కాపాడుకోగలిగామన్నారు. గతంలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగా వున్నప్పుడు హిందుస్థాన్ జింక్‌ను వేదాంత అనే ప్రైవేట్‌కంపెనీకి కట్టబెట్టిందని తరువాత దానాని మూసివేసిందన్నారు. బిజేపీ గవర్నమెంట్ హాయంలో ఒక్క ప్రభుత్వరంగ సంస్థను కూడా నిర్మించలేదని ఉన్న పరిశ్రమలను అమ్మేస్తున్నారని ఏద్దేవాచేసారు. ఇప్పుడు ప్రభుత్వరంగాన్ని రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రభుత్వ రంగం ఉంటేనే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు వికలాంగులకు తగిన సామాజిక న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరాజు, అప్రప్ రామాంజనేయులు, ప్రసాద్‌లతోపాటు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు ఇస్కాన్‌లో సంపూర్ణ రామాయణం డ్రామా

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

సాగర్‌నగర్‌లో గల ఇస్కాన్ కేంద్రంలో ఈనెల 4వతేదీ సాయంత్రం 5.30 గంటల నుండి సంపూర్ణ రామాయణం డ్రామాను ఇస్కాన్ విశాఖపట్నం శాఖ భక్తులచే, మందిర కళ్యాణమండపంలో కదు రమ్యంగా ప్రదర్శించనున్నట్టు ఇస్కాన్ బృందం తెలిపింది. ఈ కదురమ్యంగా ప్రదర్శించబడే సంపూర్ణ రామాయణం కార్యక్రమాన్ని వీక్షించి ఆధ్యాత్మిక ఆనందంలో తేలియాడి ఆ శ్రీరామచంద్రుల వారి ఆశీర్వాదం పొందాలని ఇస్కాన్ బృందం కోరింది.

# భిలాయి జాతీయ నాటిక పోటీల్లో'ఇదికథ కాదుకు బహుమతుల పంట

## ఉత్తమ తృతీయ ప్రదర్శనతో పాటు నాలుగు బహుమతులు

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



భిలాయి నగరంలో జరిగిన జాతీయతెలుగు నాటిక పోటీల్లో 'ఇదికథ కాదు' నాటిక తృతీయ ప్రదర్శనతోపాటు మొత్తం నాలుగు బహుమతులు గెలుచుకుంది. నగరానికి చెందిన వైశాఖి క్రియేషన్స్ (భద్రం ఫౌండేషన్ గ్రూప్) ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. పిఎంకెఎం (విజయవాడ) నాటక కళాపరిషత్ ఆద్వర్యంలో భిలాయిలోని కళాంజలి సంస్థ నిర్వహించిన ఈ నాటిక పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి అనేక తెలుగు నాటికలు ప్రదర్శితంకాగా ఇదికథ కాదు నాటికకకు ఉత్తమ, తృతయ ప్రదర్శన, ఉత్తమ హాస్యనటుడు (జబర్ధస్త్ ప్రకాష్)జ్యూరీ నటునిగా ఎండి మొహిద్దీన్, ఉత్తమ రంగాలంకరణకుమారి, చందులకు అవార్డులు వచ్చాయి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. దానికి చావే పరిష్కారంకాదు, అనే సందేశాన్నిస్తూ, రోజుకొకటిగా బోర్డు తిప్పేస్తున్న బోగస్ చిట్‌ఫండ్ సంస్థల వైనాన్ని నాటికలో కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించారు. అత్యాశకు పోయి ఎక్కువ వడ్డీలు ఇస్తామనే మోసపూరిత ప్రకటనలను నమ్మి, బోగస్ చిట్‌ఫండ్ సంస్థలలో పెట్టుబడులుపెట్టవద్దని కళాకారులు నాటికలో వివరించారు. వాస్తవ సంఘటన ఆధారంగా రూపిందించబడిన ఈ నాటికకు మూలకథ శ్రీఆరిపాక ప్రభాకర్ అందించగా నాటకీకరణ, దర్శకత్వ భాధ్యతలు ఎస్.డేవిడ్‌రాజు వహించారు. పి.రాజు సంగీతాన్ని అందించారు. వైశాఖి క్రియేషన్స్ సంస్థకు చెందిన కళాకారులు శివజ్యోతి, చందు, శ్రీకాంత్, సముద్రం, కుమారి, మొహిద్దీన్, దేవిడ్రాజ్‌తోపాటు జబర్ధస్త్ నటులు కెవస్ ప్రకాష్ కూడా నాటికలో నటించారు.

# 18 పంచాయతీలో మంజూరైన 525 యిళ్ళు వివరాలు ఇవే : ఇన్‌చార్జి హౌసింగ్ ఏఇ వెంకటరాజు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయతీలో 18 పంచాయతీల్లో గల గ్రామాల్లో గిరిజనులకు జన్‌మన్ పధకంలోమంజూరైన 525 ప్రభుత్వ పధక యిళ్ళు వివరాలను శనివారం రాజవొమ్మంగి మండల గృహ నిర్మాణశాఖ ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు వెల్లడించారు. అమీనాబాద్ పంచాయతీ..27 యిళ్ళు, బడదనాంపల్లి పంచాయతీ ..20యిళ్ళు, చెరుకుంపాలెం ..11, చికిలింత..103 యిళ్ళు, దూసరపాము..7, గడుఓకుర్తి 37, జెడ్డంగి..34, కింద్ర..45, కిర్రాబు.13 యిళ్ళు, లబ్బర్తి..9, లాగరాయి..1, లోదొడ్డి 22, మారేడుబాక.33, రాజవొమ్మంగి..28, శరభవరం..16, తంటికొండ.12, వంచంగి..32, వాతంగి 75 యిళ్ళు మంజూరు అయ్యాయన్నారు. కొండపల్లి పంచాయతీలో కొండరెడ్లు ఎవ్వరూ లేక పోవడంతో అక్కడ ఇళ్ళు మంజూరు కాలేదని వెంకటరాజు అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు.వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దెందులూరు సిద్ధం సభకు భారీగా తరలివెళ్ళిన వైసిపి శ్రేణులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త




శనివారం ఏలూరు జిల్లా దెందులూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన సిద్ధం ఎన్నికల సభకు అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం నుండి భారీగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ తరలివెళ్ళారు. తూర్పుగోదావరి జిల్లాకొవ్వూరు టోల్‌గేట్ సమీపంలో 11 మండలాల వారికి ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలోఅల్పాహారంను ఏర్పాటు చేసారు. అక్కడ నుండి వాహనాలను ఆపి ప్రతీ ఒక్కరినీ ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, ప్రత్తిపాడు సమన్వయకర్త వరుపుల సుబ్బారావు పలుకరించారు. అక్కడ నుండి ర్యాలీగా దెందులూరు సభకు తరలివెళ్ళారు .ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైసిపి ప్రజాప్రతినిధులు కొంగర మురళీకృష్ణ,అడపా కామేశ్వరరావు, ఆగూరి శుభలక్ష్మి, చీడి శివ, మిరియాల సత్యవతి, సుంద్రు లోవలక్ష్మి, సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, అధికారి సత్యనారాయణ, పల్లి వెంకటరమణ, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, వైసిపి నాయకులు బొడ్డు వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య, నాగులపల్లి కుశరాజు, కనిగిరి వీరబాబు, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి రాజబాబు, శింగిరెడ్డి రవి, జుర్రా జాన్‌బాబు. చేదులూరి అర్జుబాబు, దొంగర శ్రీను, కూంద్రు అర్జున్, భారీగా పార్టీశ్రేణులు తరలివెళ్ళారు.

# ఏడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల సౌకర్యాలను పరిశీలించిన పోలీసులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల ఏడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను రాజవొమ్మంగి నూతన సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్య పరిశీలించారు. లాగరాయి, కింద్ర, తాళ్ళపాలెం, మర్రిపాలెం, బడదనాంపల్లి, రాజవొమ్మంగి, అనంతగిరి గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలకు విద్యుత్, త్రాగునీరు, ర్యాంప్, మరుగుదొడ్లు, సెల్ సిగ్నల్, రహదారి పరిస్థితులను చూసారు. ఆగ్రామాలోల్ల ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఓటరూ రాబోయే ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సన్యాసినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ పొందినవారు వీరే

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

గిరిజన పాఠశాలల్లో పనిచేయుచున్న ఎస్‌జిటి ఉపాద్యాయులకు శనివారం రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయ మీటింగుహాలులో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఆదేశాలుతో గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరక్టర్ అబ్బలోమ్, సూపరిండెంట్ కిషోర్‌లు వారి ఆద్వర్యంలో స్కూల్ అసిస్టెంట్లు, ఎల్.ఎఫ్.ఎల్ ప్రదానోపాద్యాయులుగా ప్రమోషన్‌కు కౌన్సిలింగ్ జరిగిన విషయం తెలిసిందే. రాజవొమ్మంగి మండలంలో నుండి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అనంతగిరి జిపియస్ స్కూల్‌లో పనిచేస్తున్న పొట్టబోయిన రమణకు రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషుగా ప్రమోషన్ పొందారు. బొరుగుపల్లి స్కూల్ టీచర్ శ్రావణి (స్కూల్ అసిస్టెంట్ లెక్కలు)గా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత ఆశ్రమపాఠశాల, పసా వెంకటరమణ కొత్తకింద్ర నుండి ఏయుపియస్ చామగడ్డ(వై.రామవరం మండలం), బోర్నగూడెం ఆశ్రమపాఠశాల నుండి జె.నాయకులు (స్కూల్ అసిస్టెంట్ సోషల్) చింతూరు మండలం కనుసులూరు, ఆశ్రమోన్నత పాఠశాల, జెడ్డంగి చైతన్యనగర్ జి.పి.యస్ పాఠశాల నుండి కె.శివరామకృష్ణ (స్కూల్ అసిస్టెంట్ సోషల్) దారగడ్డ ఆశ్రమోన్నత పాఠశాల, కె.శుభశ్రీ (స్కూల్ అసిస్టెంట్, సోషల్) రాజవొమ్మంగి బాలికోన్నత ఆశ్రమ పాఠశాల నుండి వి.ఆర్.పురం మండలం సోమలగూడెంకు వెళ్ళున్నారని విశ్వసనీయంగా తెలిసింది. కాని రంపచోడవరం పిఓ సూరజ్ గనోరే అధికారిక ధ్రువీకరణ వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది.

# గిరిజన హక్కులను కాలరాస్తున్న అధికార, ప్రతిపక్షపార్టీలను నిలదీయండి

## సిపియం రాష్ట్రష కార్యదన్శి వర్గసభ్యులు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

గిరిజన హక్కులను కాలరాస్తున్న బిజెపి, వైసిపి టిడిపి,జనసేన పార్టీలను నిలదీయాలని సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వరరావుగిరిజనులకు పిలుపు నిచ్చారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ దుర్గానగర్ గ్రామంలో మండల కమిటీ సభ్యులు పొత్తూరి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం సిపియం మండలస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన, పేదప్రజలు, కార్మికుల హక్కుల కోసం పనిచేసే ఏకైకపార్టీ ఎర్రజెండా సిపియం అని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చివరిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంశాలు కార్పొరేట్‌కు లబ్ధి చేకూరేవిధంగా ఉందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నిరాశ మిగిలిందన్నారు. సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు లోతా రామారావు మాట్లాడుతూ ఆదివాసీల అభ్యున్నతికి బడ్జెట్ కేటాయింపి తగ్గించి, పోలవరం నిర్వాశితుల సమస్యలకు కనీస పరిష్కారం తీవ్రదోహం చేసారన్నారు. కనీసం ప్రశ్నించాల్సిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మౌనం వహించడంలో చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో సిపియంకు అండగా నిలబడాలని రామారావు కోరారు. ఈకార్యక్రమంలో సిపియం మండల నాయకులు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, పుట్టా రామరాజు, బాబూరావు, కె.అప్పలరాజు, పాండవుల సత్యనారాయణ, ఎస్.లోవరెడ్డి, జర్తా రాజు, భారీస్థాయిలో గిరిజనులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఐఖ్యత కోసం ఆంధ్రప్రదేశ్‌లో

## భారత్ ఆదివాసీ పార్టీ ఏర్పాటు:రాష్ట్ర అధ్యక్షులుగా మొట్టడం రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నిక:



పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:


ఆదివాసీలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని..ఆదివాసీల సమస్యలు ఏ ప్రభుత్వాలు..ఎవ్వరూ పట్టించుకోకుండా ఉండటంతో ఆదివాసీల సమస్యలు పరిష్కరించుకోవడానికి,ఆదివాసీలను ఐఖ్యంగా చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో భారత్ ఆదివాసీ పార్టీ ని ఏర్పాటు చేస్తున్నామని భారత్ ఆదివాసీ పార్టీ జాతీయ అధ్యక్షులు మోహన్‌లాల్ రోత్,గుజరాత్,రాజస్తాన్ రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేలు రాజ్ కుమార్,ఉమేష్‌దామోధర్,తవార్‌చాంద్ ధామోదర్ పేర్కొన్నారు.శనివారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు గిరిజన్ ఉద్యోగుల సంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఆంధ్రాలో ఆదివాసీలు ఎంతో వెనుకబడి ఉన్నారని వారిని ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తామన్నారు.ఆదివాసీల సమస్యలు పట్టింకునే నాధుడే లేరన్నారు.అందుకే ఎపిలో ఆదివాసీ భారత్ పార్టీని స్థాపించనున్నామని వారు వెల్లడించారు.ఆదివాసీలంతా ఒక్కటై ముందుకు వెళ్లనున్నామన్నారు.అధికారులు,రాజకీయనాయకులు ఉన్నా ఆదివాసీ సమాజాన్ని పట్టించుకోవటంలేదని వారు ఆరోపించారు.ఆదివాసీలంతా ఏకమైతే అనుకున్న లక్ష్యాలను సాదించుకోవచ్చని వారు అన్నారు.భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు, భారత్ ఆదివాసీ పార్టీ నాయకులు,జెఎసి నాయకులు పాల్గొన్నారు.

**భారత్ ఆదివాసీ నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు:-రాష్ట్ర అధ్యక్షులుగా మెట్టడం రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నిక:-**

ఆంధ్రప్రదేశ్‌లో భారత్ ఆదివాసీ పార్టీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షులు మోహన్‌లాల్ రోత్,గుజరాత్,రాజస్తాన్ రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేలు రాజ్ కుమార్,ఉమేష్‌దామోధర్,తవార్‌చాంద్ ధామోదర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.భారత్ ఆదివాసీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా మొట్టడం రాజబాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ పి.రామకృష్ణ,మర్రిచెట్టు పోతురాజు,చెండా మత్స్యరాజు,కిముడు గణేశ్వరరావు,పోయిపల్లి అప్పలరాజు,ఉల్లి సూరిబాబు,తెల్లం శేఖర్,చవలం సుభకృష్ణదొర,కత్తుల వెంకటరమణారెడ్డి,చోళ్ల కృష్ణారెడ్డి, ముర్లసూరిబాబు,వంతుబాలకృష్ణ,గోలుపల్లి బాలురెడ్డి,ఉదయ్‌కుమార్,నిమ్మక అన్నారావు,మల్లయ్య,బిడ్డక రామారావు,తిరుపతి,సోడే ముక్కయ్య,తెల్లం లక్ష్మణరావు,మొడియం ప్రసాద్,తెల్లంరవి ప్రసాద్,గవ్వ బసవరాజు,సిరియం కన్నప్పరాజు,నల్లికళ్యాణంలను ఎన్నుకున్నారు.రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# టిడిపి ఉమ్మడి జిల్లా అధికారప్రతినిధి 'కొట్టగుల్లి'

ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ,భవిష్యత్‌గ్యారంటీ:



పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం పాడేరు మండలంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చింతగొంది, నేరేడువలస,కొత్తూరు,రాయగడ గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ సభలను ఏర్పాటు చేసారు.ఈ సభల్లో ఉమ్మడి జిల్లా టిడిపి అదికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూయువతకు ప్రాధాన్యత ఇస్తూ గిరిజనులను గౌరవిస్తూ 1985,1986 సంవత్సరంలో జిఒ 3,జిఒ 175 ఎంతో మంది గిరిజన విద్యార్థులకు టీచర్లు పోస్టులు తీసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు.అలాగే మెగా డిఎస్సీ రూపంలో 1998,1999,మరియు 2002,2003మెగా డిఎస్సీ తీసి గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టిడిప ఇప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సిఎం పదవి చేపట్టన తర్వాత మెగా డిఎస్సీ ఖచ్చితంగా తీసి గిరిజననిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారిని కొట్టగుల్లి సుబ్బారావు హామీ ఇచ్చారు.జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తానని చెప్పి ఎన్నికలు ముందు డిస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేయడానికి మళ్లీ సిద్ధం అయ్యారని సుబ్బారావు ఆరోపించారు.చంద్రబాబును ముఖ్యమంత్రినిచేస్తేనే రాష్ట్రం అన్నిరంగాల్లో అబివృద్ది చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,మాజీ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ బొర్రా విజయరాణి,రైతు సంఘం అధ్యక్షులు కిల్లో భీమరాజు,మాజీ సర్పంచులు వర్తన పిన్నయ్యదొర,గొండెలి మాజీ సర్పంచ్ నారాయణ,టిడిపి నాయకులు కించే సూర్యనారాయణ,కించే రమణ,టిఎన్‌టిఎఫ్ నాయకులు వినోద్,కిల్లో మత్స్యరాజు,కిల్లో బాలాజీ,గ్రామ పంచాయితీ మహిళా పెద్ద కిల్లో లక్ష్మి,బంగారమ్మ,చిలకమ్మ,తెలుగుయువత నాయకులు గణేష్,కిల్లో సింహాద్రి,కృష్ణ,టిడిపి నాయకులు,కార్యకర్తలు,ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

యలమంచిలి, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో 11,12,13, వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మశంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా సుమారు మూడు కోట్ల ఇరవై ఆరు లక్షల రూపాయల వ్యయంతో 15 పే కమిషన్ ఎంపీ గ్రాంట్లు నిధుల నుండి సాధారణ నిధుల నుండి గతంలో జరిగిన గడపగడపకు కార్యక్రమం నిధుల నుండి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు శంకుస్థాపన చేశారు దీనిలోని సుమారు ఒక కోటి 70 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన వాటికి ప్రారంభోత్సవాలు చేశారు. శంకుస్థాపన చేసిన పనులను త్రతి గతిన పూర్తి చేయాలని నాణ్యత విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని మున్సిపల్ కమిషనర్ కేఏ కొండలరావు డిఈ వీరయ్యకు సూచించారు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని తెలిపారు. నాగేంద్ర కాలనీలో సామాజిక భవనం కోసం ఎంపీ నిధులనుండి 20 లక్షల వ్యయంతో నిర్మించే భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లో బెజవాడ నాగేశ్వరరావు గుప్త కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హాకీ అంతర్ జిల్లాల పోటీకి క్రీడాకారుల ఎంపిక

యలమంచిలి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానంలో హాకీ అంతర్ జిల్లాల అనకాపల్లి జిల్లా జట్టును జూనియర్ బాలికల జట్టును సబ్ జూనియర్ బాలుర జట్టుకి 50 మంది క్రీడాకారులు చేసినట్లు అనకాపల్లి జిల్లా హాకీ చేర్మెన్ వీరి నాయుడు ఆధ్వర్యంలో కే.నరేష్ ఏబీఎల్ రాజు తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారుల కు నేటి నుండి కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హాకీ క్రీడాకారులు జి.రాంబాబు ఎస్.రమేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# భారీ వాహనాల రాకపోకలతో విద్యార్థుల ఇక్కట్లు

యలమంచిలి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో పగలు భారీ వాహనాలు రావడంతో ఉదయం పూట స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. పట్టణంలోని వీధుల్లోకి భారీ వాహనాలు రావడం వీధుల్లోకి రావడంతో ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. భారీ వాహనాలు వీధుల్లోకి రావడంతో అవి వెళ్లే వరకు వాటి వెనకాలే వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది ఒకవేళ ఆ వాహనాలు ఆ వీధిలో జరగను గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు భారీ వాహనాలను పట్టణంలోకి రద్దీ సమయాల్లోని అనుమతించరాదని, ఉదయం పూట స్కూలుకు వెళ్లే సమయాల్లో సాయంత్రం స్కూలు నుంచి విద్యార్థులు ఇంటికి వచ్చే సమయాల్లోకి ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# గాయాలతో పడిఉన్న పెదలబుడు జిసిసి సేల్స్‌మెన్

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



పెదలబుడు జిసిసి సేల్స్ మెన్ సుధాకర్ పాడేరు పట్టణం అయ్యప్ప స్వామి గుడి వద్ద గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉన్నారు.దీంతో శనివారం తెల్లవారు జామున స్థానికులు గుర్తించి అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో గాయాలతో ఉన్న సేల్స్ మేన్ పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి అత్యవసర వైద్యపరీక్షలు అందిస్తున్నారు. తలకు తీవ్ర గాయంతో ఉన్న సేల్స్ మేన్‌ను గుర్తు తెలియని వాహనం ఢీ కొని వెళ్లి పోయిందా లేదా ఎవరైనా గాయపరిచారు అనేది తేలాల్సి ఉంది.గాయాలతో ఉన్న సేల్స్ మేన్ సుధాకర్ మాట్లాడలేని పరిస్తితిలో ఉన్నారు. ఈ సమాచారం తెలుసుకుని జిసిసి డిఎం సింహాచలం, సిబ్బంది వెళ్లి పరామర్శించారు.

## రెండో రోజు టెస్ట్ మ్యాచ్ దృశ్యాలు...









చోడవరం టౌన్ సచివాలయం-2లో నూతన హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ (చోడవరం, ప్రభాతవార్త)



చోడవరం మండలం అన్నవరం గ్రామంలో నూతన కమ్యూనిటీ హాల్, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్ర ఆర్బీకే ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ( చోడవరం, ప్రభాతవార్త)

# తెలుగుదేశంలో తెగులు..!!.

## బొంకుల దిబ్బ-బాతాఖానీ--

విజయనగరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు నాయకులకు తెగులు సోకింది. ఇది రోజు రోజుకీ ముదిరి పాకాన పడుతోంది...పర్యవేక్షించే నాయకుడు లేక, ప్రశ్నించే నాధుడు లేక చాలా మంది నాయకులు క్రమశిక్షణను గాలికొదిలేసి గాడి తప్పి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు... ప్రవర్తిస్తున్నారు... విన్నింగే టార్గెట్‌గా చంద్రబాబు, పవనుడు అక్కడెక్కడో కూర్చుని "నువ్వక్కడ-నేనిక్కడ-నేనిక్కడ-నువ్వక్కడ" అనే పాట పాడుకుంటూ ఎవరు ఎక్కడి నుంచి పోటీ చెయ్యాలీ, ఎక్కడి సీటు ఎవరికి కేటాయించాలనే దానిపై సుదీర్ఘమైన మంతనాలతో వంతులు, వారీలుగా సీట్ల పంపకంపై మల్లగుల్లాలు పడుతున్నారు.. ఇక్కడ తెలుగు అన్నయ్యలు మాత్రం ఈ స్పిరిట్‌ని ఏమాత్రం పట్టించుకోవడం లేదు...పైగా పూర్వాశ్రమంలో చవిచూసిన ఓటమి నుంచి, గత అనుభవాలు నేర్పిన పాఠాల నుంచి గుణపాఠాలు నేర్చుకోకుండా వన్ బై వన్‌గా తప్పటడుగులు వేస్తూనే ఉన్నారు...సహజంగా ప్రభుత్వం మీదా, ప్రజా ప్రతినిధుల మీదా ఉండే డిస్‌కంటెంట్‌ని ఆసరాగా చేసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాల్సింది పోయి అయినదానికీ, కానిదానికీ, చీటికీ మాటికీ చిన్న పిల్లల్లా కొట్లాడుకుంటూ పార్టీని మరింత బలహీనపరుస్తున్నారు...ప్రత్యర్థులు బలపడేందుకు ఊతమిస్తున్నారు...ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, సమీకరణలు, కూడివేతలు, తీసివేతల నేపథ్యంలో విజయం తమేదేనన్న ధీమాతో తెలుగు తమ్ముళ్ళు ఉత్సాహంతో ఉరకలు వేస్తుంటే తెలుగు అన్నయ్యలు మాత్రం పట్టు విడుపులు లేకుండా పంతాలు, పట్టింపులతో స్వపక్షానికే విపక్షంగా తయారై సిగపట్లు పడుతున్నారు...తమతో పాటు పార్టీ పరువుని కూడా బజారుకీడుస్తున్నారు...ఉమ్మడి జిల్లాలోని ఒకటి రెండు నియోజకవర్గాల్లో తప్పించి దాదాపు ఇతర నియోజకవర్గాలన్నింటిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది..జిల్లా కేంద్రమైన విజయనగరంలోనే ఏం జరుగుతోందో ఎవరికీ అర్థం కావడం లేదు...టిక్కెట్ రాజావారు అశోక్ గజపతికా లేక యువరాణి అదితి గజపతికా అదీ ఇదీ కాకుండా మధ్యలో గీతకా అనేది ఇప్పటికీ అర్థం గాక చాలా మంది తెలుగు తమ్ముళ్ళు జుత్తు పీక్కుంటున్నారు...తాను అశోక్ గజపతి రాజు కూతుర్నని, తానే పోటీ చేయబోతున్నానని స్వయంగా అదితి ప్రకటించడమే కాకుండా సెంటిమెంట్‌గా దాసన్నపేట నుంచే వంది మాగధులతో ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు...దీంతో ఆమె అనుయాయులు, సన్నిహితులు అదితి గజపతే అభ్యర్థి అని నమ్ముతున్నారు..ఆమె వెంట పరుగులు పెడుతున్నారు...కానీ అశోక్ గజపతి అంతరంగం తెలిసిన ఆయన అత్యంత సన్నిహితుల వెర్షన్ మాత్రం మరోలా ఉంది...వయోభారం నేపథ్యంలో ఇప్పటి నుంచే తిరగడం ఎందుకనే ఆలోచనతో తన కుమార్తెను ప్రచారానికి పంపిస్తున్నారని, లెవెన్త్ అవర్‌లో అశోక్ గజపతే రేస్‌లోకి, సీన్‌లోకి వస్తారని చెబుతున్నారు...దీనికి తోడు సహజంగా ఏ రాజకీయ నాయకుడైనా విన్నింగ్ మోడ్‌లో రిటైర్ అవుదామని అనుకుంటారని, పైకి చెప్పకపోయినా అంతర్లీనంగా అశోక్ గజపతి మనసులో కూడా ఇదే భావన ఉందని అంటున్నారు...వీటన్నింటికీ మించి కోలగట్ల లాంటి జైంట్‌విల్‌ని కొట్టడం అనుకున్నంత ఈజీ ఏం కాదని, కేవలం అశోక్ గజపతి వల్లనే అది సాధ్యమనే వాదన కూడా వినవస్తోంది. ఇక కొంత మంది జన సైనికులు కూడా అదితి కంటే అశోక్ గజపతి అభ్యర్థిత్వం వైపే మొగ్గు చూపుతున్నారన్న ప్రచారం కూడా జరుగుతోంది...జిల్లా కేంద్రంలో ఇంత కథ జరుగుతుంటే చంద్రబాబు ముంచడూ, తేల్చడేంటిరా బాబూ అనుకుంటూ కూడా తెలుగు తమ్ముళ్ళు నసుగుతున్నారు.. విసుక్కుంటున్నారు..ఇక నెల్లిమర్ల నియోజకవర్గంలో ఏం జరుగుతోందో, ఏం జరగబోతోందో తెలియక తమ్ముళ్ళు నలిగిపోతున్నారు...కొంతమంది తెలుగు అన్నయ్యలు నీకే మా ఓటంటూ కర్రోతు బంగార్రాజు వెన్ను తడుతూనే వెనుక నుంచి సన్నాయి నొక్కులతో కంట్లో నలుసులా తయారయ్యారని బాగా ప్రచారం జరుగుతోంది..ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ, ఎదురూ లేనిదల్లా బొబ్బిలి నియోజకవర్గంలోనే.. ఎస్.కోటలో కోళ్ళ లలితకుమారి-గంప కృష్ణల మధ్య టిక్కెట్ వారూ జరుగుతోంది...గ్రూపుల వారీగా పోరూ కొనసాగుతోంది...గజపతినగరం నియోజకవర్గంలో నాయుడొస్తాడో, రాయుడొస్తాడో వస్తే ఏ నాయుడు, ఏ రాయుడొస్తాడో ఎవ్వరికీ అర్థం కావడం లేదు..కేప నాయుడూ, కరణం శివరామకృష్ణల మధ్య పచ్చగడ్డి వెయ్యకుండానే భగ్గుమంటోంది..డబ్బూ, దస్కం ఈయన దగ్గర లేదని ఆయన, ఆయన దగ్గర లేదని ఈయన తెగ కీచులాడుకుంటున్నారు...ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పుకుంటున్నారు.... ఎవడు ఎన్ని చెప్పినా లిక్విడ్ ఉంటేనే అని అగ్ర నేతలంటున్న నేపథ్యంలో ఎందుకొచ్చిన గోల అనుకున్నారో ఏమో గానీ కేప నాయుడు తన సోదరురు కొండపల్లి కొండబాబు కుమారుడు శ్రీనివాస్‌ని బాబుకి పరిచయం చేశారనే వాదన కూడా ప్రచారంలో ఉంది...పార్వతీపురంలో సీనియర్, జూనియర్ బేస్డ్‌గా అంతర్యుద్ధం నడుస్తోంది..ద్వారపురెడ్డి జగదీష్-బోనెల విజయచంద్ర కాసేపు కలివిడిగా తిరుగుతూ మళ్ళీ అంతలోనే విడివిడిగా ఉంటున్నారు..."కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకున్న" చందంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సహజంగానే క్యాడర్ కన్ఫ్యూజన్‌లో పడిపోయింది... అంతర్మథనంతో నలిగిపోతోంది...చీపురుపల్లిలో కిమిడి నాగార్జునపై విస్తృతమైన ప్రచారమే జరుగుతోంది. గిట్టని వాళ్ళు ఆయన వ్యక్తిగత వ్యవహారాలు, అంశాలను ఉటంకిస్తూ ఆయన్ని బలహీన పర్చే ప్రయత్నం చేస్తున్నారు...ఇందులో ఒకరిద్దరు ఆయన స్వంత మనుషులున్నారని కూడా ప్రచారం జరుగుతోంది...సాలూరులో సంధ్యారాణి టిక్కెట్ ఆశిస్తున్నారు..అయితే లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా వచ్చానంటూ తేజోవతి హుషారుగా చెబుతూ సంధ్యారాణికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు... కురుపాం మీద ఎవరికీ ఎలాంటి శ్రద్ధా లేదు...ఈ నియోజకవర్గం గురించి పెద్దగా చర్చ కూడా లేదు...కానీ ఉమ్మడి జిల్లాలోని అధిక నియోజకవర్గాల్లో అన్నయ్యలు కీచులాడుకుంటుంటే పొలిట్‌బ్యూరో సభ్యురాలి హోదాలో సంధ్యారాణి ఏం చెయ్యలేకపోతున్నారు అనడం కంటే ఆమె మాట వినే పరిస్థితుల్లో ఎవరూ లేరని సాక్షాత్తూ తమ్ముళ్ళే వ్యాఖ్యానిస్తున్నారు..ఈ నేపథ్యంలో అరకు పార్లమెంటరీ నియోజకవర్గంలోని బొబ్బిలి, పార్వతీపురం నియోజకవర్గాల్లో కిమిడి కళా వెంకట్రావు ఇటీవల తరచూ దర్శనమిస్తున్నారు...బోనెల విజయచంద్ర, బేబీ నాయనల వెన్నంటి ఉంటూ భుజం తడుతున్నారు...ఇది కూడా పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది...పార్టీ సీనియర్ నేతగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగానే ఆయన ఇలా వ్యవహరిస్తున్నారా లేక ఇంకేదైనా అర్థం, అంతరార్థం ఉందా అనే అనుమానం కూడా చాలా మందిలో లేకపోలేదు...పార్టీలో చాలా మంది వ్యక్తం చేస్తున్నారు..సీనియర్‌గా, ఉమ్మడి విజయనగరం జిల్లాకి పెద్ద దిక్కుగా, చంద్రబాబు సూపర్ సిక్స్‌లాగా సూపర్, డూపర్ పొలిట్‌బ్యూరో సభ్యుడైన అశోక్ గజపతి రాజు తన స్వంత జిల్లాలో ఇంత కథ జరుగుతుంటే విజయనగరం నుంచి కదలకపోవడం ఏంటో, పక్క జిల్లాకు చెందిన పొలిట్‌బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావు పార్వతీపురం, బొబ్బిలి నియోజకవర్గాల నేతలను తరచూ కలుస్తూ వదలకపోవడం ఏంటో పార్టీకి చెందిన వారిలో అధికులెవ్వరికీ అర్థం కావడం లేదు...ఇంత కథా కమామీషు జరుగుతుంటే చంద్రబాబు, లోకేష్ బాబు, అశోక్ గజపతి బాబు "తాంబూలాలిచ్చాం-తన్నుకు చావండనే" టైపులో చూసీ చూడనట్టు ఉంటుండడం, అసలీ ముగ్గురు బాబులూ కలిసి ఏం చెయ్యబోతున్నారో అర్థం అవక, అర్థం చేసుకోలేక తమ్ముళ్ళు అంతర్మథనానికి గురవుతున్నారు..."సమయం లేదు మిత్రమా" అనే బాలకృష్ణ డైలాగ్‌ను వల్లె వేస్తూ ఆ చేసేదేదో తొందరగా చెయ్యండి మహాప్రభో అని కోరుకుంటున్నారు.. వేడుకుంటున్నారు...మరి ఆ ముగ్గురు బాబులకీ తెగింపు ఎప్పటికి వస్తుందో తెలుగు తమ్ముళ్ళ మథనానికి ముగింపు ఎప్పుడు కలుగుతుందో వేచి చూడాలి..!!.

## వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండల పరిధిలోగల లక్కిడాం, బోనంగి గ్రామ పంచాయతీల్లో గ్రామ సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలను గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యతో పాటు, ఎమ్మెల్సీ పి.వి.వి.సూర్యనారాయణరాజు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన సభలో వారివురు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి అని కొనియాడారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా తీసుకోలేని సహసమైన నిర్ణయాలను తీసుకుని వాటిని అమలు చేశారని ఇవన్నీ ప్రజలు గమనించాలని కోరారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వలన రైతుభరోసా కేంద్రాల వలన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కాబట్టి రానున్న రోజుల్లో జగన్మోహన్‌రెడ్డికి తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల ఎంపిపి పీరుబండి హైమావతి, జడ్పీటీసీ వర్రినర్సింహమూర్తి, జిల్లా ఎస్.సి సంఘ అధ్యక్షుడు పీరు బండి జైహింద్‌కుమార్, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెంట్ ధరించాలి :డీటీసీ రవీంద్రనాథ్

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రాంతీయ రవాణాశాఖ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జి.ఆర్.రవీంద్రనాద్ కోరారు. రహదారి భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవిస్తే హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చున్నారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రోడ్డుపై వాహనాలు నడిపే వారు కూడా రహదారి భద్రత నియామాలను తెలుసుకోవాలన్నారు. వీటిపై అందరికీ సంపూర్ణ అవగాహన ఉంటే, చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. దీని కోసం రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని రవీంద్రనాద్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీని స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిఐ రంగనాథ్ ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్, మయూర జంక్షన్, సంతకాల వంతెన, కలెక్టరేట్, ఆర్టీవో ఆఫీసు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో రమేష్, ఎం.ఐ.లు ఎ.వి.రమణ, యు దుర్గాప్రసాద్, కెఆర్ఎస్‌పి, అసిస్టెంట్ మోటారు వి. శ్రవ్య, ఐశ్వర్య లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## దగా డిఎస్సీ కాదు మెగా డిఎస్సీ కావాలి : గురాన అయ్యలు


విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



డిఎస్సీ పేరుతో వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేస్తుందని జనసేననేత గురాన అయ్యలు విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అదిగో ఇదిగో మెగా డిఎస్సీ అంటూ ఊరించి నాలుగున్నరేళ్ళ తరువాత నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టే ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు మెగా డిఎస్సీ అని చెప్పిన ప్రభుత్వం ఇన్నాళ్ళు కాలయాపన చేసి తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి నిరుద్యోగులు గుర్తుకు వచ్చారా అని ఎద్దేవా చేశారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో మరోసారి డిఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేయడానికి పక్కా ప్లాన్ చేశారని ఘాటుగా విమర్శించారు. దీనిని నిరుద్యోగులు గమనించాలని కోరారు. రాష్ట్రంలో 21 టీచర్ల పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6,100తో మమ అనిపిస్తున్నారని ఇది నిరుద్యోగులను మోసం చేయడం కాదా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2013లో రద్దయిన అప్రంటీస్ విధానాన్ని అమలు చేయడం అన్యాయమన్నారు. జగన్ మాయమాటలు నమ్మవద్దని నిరుద్యోగులకు హితవు పలికారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడంతో వైసిపి మాటలు నమ్మిన నిరుద్యోగ యువత ఇప్పుడు నిరుత్సాహపరుస్తున్నారు.నిరుద్యోగులకు జనసేన అండగా ఉంటుందన్నారు. టీడీపీ, జనసేన అధికారంలోకి వచ్చిన తరువాత డిఎస్సీని మళ్ళీ తెరుస్తామన్నారు.

## కరెంట్ లేక రోడ్డు ఎక్కిన 28 వార్డు ప్రజలు

సాలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సాలూరు పట్టణం 28వ వార్డు ప్రజలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో కరెంటు సరఫరా లేకపోవడంతో రోడ్డెక్కారు. వివరాల్లోకి వెళితే 28వార్డులో ఒక బిల్డర్ కొత్తగా నిర్మిస్తున్న 10 ఇళ్లతో పాటు ఇంకా స్టార్టింట్‌లో ఉన్న ఆరు ఇళ్లకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఆ బిల్డర్ ఇళ్ల వద్ద ఉన్న విద్యుత్ స్తంభాలకు సరఫరా అవుతున్న వైర్లును ఇళ్లలో ఉన్నవారికి సమాచారం ఇవ్వకుండా ప్రైమ్‌కుమార్ అనే విద్యుత్ అధికారి సిబ్బందతో కట్ చేయించడం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల విద్యుత్ అంతరాయంతో కరెంటు కట్ చేశారేమోనని అక్కడున్న ప్రజలు సానుకూలంగా తీసుకున్నారు. తరువాత ఎంతకీ విద్యుత్ సరఫరా రాకపోవడంతో ఇళ్ల నిర్మాణం దగ్గరికి వెళ్ళి ప్రజలు చూడగా కరెంటు స్తంభానికి ఉన్న విద్యుత్ వైర్లు కట్ చేయడం గమనించారు. అప్పుడు విద్యుత్ సిబ్బందని నిలదీయగా బిల్డింగ్‌లో ఉన్న ఇళ్లకు కరెంటు సరఫరా కోసం వైర్లు కట్ చేశామని తెలిపారు. మాకు సమాచారం ఇవ్వకుండా మా ఇల్లుకి సంబందించిన సర్వీసు వైర్లు ఎలా కట్ చేస్తారని బిల్డర్‌తోను విద్యుత్ సిబ్బందతో ప్రజలు వాగ్వాదం దిగారు. అక్కడున్న ప్రజలు వారితో గొడవపడటంతో ఆ బిల్డర్ అక్కడి నుంచి మెల్లగా జారుకుని విద్యుత్ సిబ్బంది సమాదానం చెప్పలేక మొకం చాటేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ఇలాంటి మళ్ళీ జరగకుండా చూడాలని స్థానిక ప్రజులు కోరుతున్నారు.

## నిరుద్యోగ యువత భవిష్యత్ నాశనమవుతుంది : అదితి గజపతిరాజు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకపోవడంతో యువత చెడు మార్గాలకు నిలయంగా మారుతున్నారని విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి గజపతిరాజు శనివారం స్థానిక అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువత అంతా కలిపి జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పార్టీలకు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే పెట్టుబడుల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. వైసిపి పాలనలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అందుకోసం ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ యువత అంతా ఓపికతో ఉండాలని ఆమె సూచించారు. త్వరలో తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలో చేపట్టిన వెంటనే నిరుద్యోగ యువత సమస్య తీరుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, మండల అధ్యక్షుడు బొద్దల నర్సింగరావు, తెలుగుయువత నాయకుడు గంటారవి, బీసీ సంఘం నేత కంది మురళీనాయుడు, మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షులు కనకల మురళీ, లక్ష్మీ ప్రసాద్, బంగారు బాబు, గంటా పోలినాయుడు కూడా పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం విజయనగరం పట్టణంలో 9,29,31వ డివిజన్‌లలో గల ప్రాంతాలైన రామకృష్ణ నగర్, ధర్మపురి రోడ్డులో నటరాజ్ కాలనీ, సుంకరివీధి, కోట్లమాదప్పవీధి, అబాద్‌వీధి తదతర ప్రాంతాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితిగజపతిరాజు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రచురించిన ఆరు గ్యారంటీల కరపత్రాలను ప్రతీ ఒక్క ఓటరుకు అందజేసి వాటి వివరాలను ఆమె ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం జనసేన పార్టీలు ప్రభుత్వం రావాలన్నారు. వైకాపా పాలనంతా రివర్స్‌లో వెళుతూ ధ్వంసం చేయడమే, నిర్మించడం చేతగాని ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ప్రజావేదికతో ధ్వంసం చేయడం ప్రారంభించడం ఈ వైకాపా ప్రభుత్వం విజయనగరం మండలం ద్వారపూడిలో ఏర్పాటు చేసిన వన్ మెగా వాట్ సోలార్ ప్లాంట్‌ను ధ్వంసం చేసి విజయనగరం ప్రజలకు అన్యాయం చేశారన్నారు. తెలుగుదేశంపార్టీ ఏర్పాటు చేసిన టిట్కో గృహాలను లబ్దిదారులకు ఇవ్వకుండా అన్యాయం చేశారన్నారు. మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభవృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ రమణయ్య హత్యకు రెవెన్యూ ఉద్యోగులు నిరసన

గరుగుబిల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ఒక జిల్లా నుంచి వేరొక జిల్లాల తహశీల్దార్ బదిలీలో భాగంగా తహశీల్దార్ రమణయ్య విశాఖపట్నం గదిలి నుంచి విజయనగరం జిల్లా బొండపల్లి మండలలానికి బదిలీ అయ్యారు. రమణయ్య శుక్రవారం బదిలీ అయిన విజయనగరం జిల్లా బొండపల్లి మండలంలో తహశీల్దార్‌గా జాయిన్ అయ్యారు. తిరుగు ప్రయాణంలో తన నివాసం ఇంటికి చేరుకన్నారు. అదే రాత్రి 10.30 గంటలకు గుర్తు తెలియని వ్యక్లుఉ ఇంటిలో చొరబడి మారణాయుదాతో వచ్చి కిరాతకంగా ఇనుపరాడ్లతో తలపై గట్టి కొట్టి హత్య చేశారు. రమణయ శ్రీకాకుళం జిల్లా నందిగా మండలం దిమ్మలాడ గ్రామానికి చెందినవారు. ఇతనకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భూ వివాద అంశలపై ఈ హత్య జరిగిందని అంటున్నారు. యావత్ రాష్ట్రంలో ఇలాంటి హత్య దారుణమని గరుగుబిల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది అందరూ నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. అలాగే హత్యకు కారుకులైన వారిని తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తహశీల్దార్ రమణయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం, అధిక భూ వివాదాలు ఉన్న మండల తహశీల్దార్‌లకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలన్నారు. అంతేకాకుండా రమణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు వరం : ఎమ్మెల్యే

బాడంగి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త




సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని అందులో వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు వరం అని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. బాడంగి మండలంలో ఉన్న 949స్వయం సహాయక సంఘాలలో 10629 మంది డ్వాక్రా అక్క చెల్లమ్మలకు ఆసరా పథకం కింద నాలుగు కోట్ల 68 లక్షల రూపాయల నమూనా చెక్కును ఆయన మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బోగి గౌరి, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్, వైస్ ఎంపిపి రమేష్, పార్టీ అధ్యక్షుడు వెంకట నాయుడు, యువత అధ్యక్షుడు వంగపండు రమేష్, జెసిఎస్ కన్వీనర్ శంకరరావు, ఎంపిపి ప్రతినిధి మధు, వివిధ గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మీకు మేలు జరిగితే ఆదరించండి, రాబోయే ఎన్నికల్లో గెలపించండి

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ


గరివిడి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో మీకు మేలు జరిగితేనే వైకాపా సర్కార్‌కి అదరించండి రాబోయే ఎన్నికల్లో గెలిపించండని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు శనివారం స్థానిక పూల్‌బాగ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగాయి. వేలాది మంది మహిళలు హాజరయ్యారు. జనం జనం ప్రభంజనంలా సభ మహిళలు కేరింతలు, జైజగన్ నినాదాలతో సభ మార్మోగింది. సభ అద్యంతం పెక్కు జనం సమూహంతో కిక్కిరిసి పోయింది. మహిళలలే కాకుండా వలంటీర్లు, గృహ సారధులు, వైకాపా ప్రేణులు అబిమానులతో అశేష జనవాహినిని ఉద్దేశించి మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ దేశలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పారదర్శకంగా పథకాలు అందించి ఆదర్శ ప్రాయుడయ్యారన్నారు. దగా చేయలేద, మోసం చేయలేదు, మహిళలు భవిష్యత్‌కి భరోసా ఇచ్చారు. వారి జీవన విధానాన్ని మార్చే ప్రయత్నం చేశారు. వారి బిడ్డల ఉజ్వల భవిష్యత్‌కి పునాది వేశారన్నారు. మీ ఇంటికి వచ్చి ఆరోగ్య తనిఖీలు, ప్రభుత్వ పథకాలు అందించే జగన్మోహన్‌రెడ్డి సర్కార్‌కి మళ్ళీ గెలిపించి రుణం తీర్చుకోవాలని మంత్రి కోరారు. మరో ఐదేళ్ళ అవకాశం ఇచ్చి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం స్థాపించాలన్నారు. 80 శాతం రహదారులు నిర్మించాం, మిగతా రహదారులు మరో నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఆసరా నిధులు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. తొలుత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంల పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, జడ్పీటీసీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, దీరా పౌండేషన్ వ్యవస్థాపక అధ్యఓఉడు బొత్స సందీప్, నియోజకవర్గ వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, వాకాడ శ్రీనివాసరావు, కొణిశి కృష్ణంనాయుడు, కె.వి .సూర్యనారాయణరాజు, ఇప్పిలి అనంత్, పొన్నాడ కుమార్, సర్పంచ్ పి.ప్రమీల, బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను వర్కింగ్ టైం స్కూల్ మూతపడుతుందా?

మెంటాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలంలోని జయతి గ్రామ పంచాయతీలో చేరిన సాకివలస గ్రామంలో ఒక విద్యార్థి ఒకే ఉపాధ్యాయులు పని చేసి ఉన్నారు. అయితే పాఠశాల ఉపాధ్యాయురాలు శెలవలుఒ ఉన్నట్టు విద్యార్థి పక్క ఊరు స్కూల్‌కు వెళ్ళి పోవాలని జగన్నాథపురంలో అదే ఊర్లో ఉపాధ్యాయుడు శెలవు పెడితే సాకివలస స్కూల్ మాత్రం మూతపడుతుంది. ఏది ఏమైనా టీచర్ లేదా ఉపాధ్యాయురాలు ఇద్దరిలో ఒకరు శెలవు పెట్టినట్లయితే ఒక స్కూల్ మూసివేయడం జరుగుతుంది ఇదెక్కడ ఆనవాయితీగా చెప్పవచ్చు. అయితే ఈ విషయం మండల అధికారులకు తెలిపిన స్పందన కరువైంది. పై అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాల్సిన దిశగా ఆయా గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఉద్దేశించి నాడు-నేడు పథకం కింద హైటెక్నాలజీతో అన్ని వసతులు కలిగి అభివృద్ధి చేసి ఉన్నారు. అన్ని వస్తువులు కలిగిన పాఠశాలను మూసివేయడం ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా ఇఆ పాఠశాలను మూసివేయడం చాలా వింతగా ఉందని పలు గ్రామ విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడకుంటున్నారు. సంబందిత అధికారులు పరిశీలన చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బొత్స లక్ష్మణరావు తనయుడు చైతన్య జన్మదిన వేడుకలు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సంపాదించిన సంపాదనలో కొంత మంది ప్రజా శ్రేయస్సుకు, పేద ప్రజలకు ఖర్చు పెట్టాలని లక్ష్యంతో విద్యాశాఖమంత్రి తమ్ముడు, వైఎస్సాఆర్ సిపి నాయకుడు బొత్స లక్ష్మణరావు కుమారుడు బొత్స చైతన్య జన్మదిన వేడుకలను అభిమానులు కోలాహలంగా స్థానిక ప్రదీప్‌నగర్‌లో ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, నాయకులు, లక్ష్మణరావు గృహ వద్ద కేకు కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. వీరికి అత్యంత ఆప్తుడైన పతివాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో పేదలకు చీరలు, పండ్లు పంపణీ చేశారు. అనంతరం ద్వారాకామాయి అంధుల పాఠశాలలో కూడా చెవిటి,మూగ పిల్లల మధ్య బొత్స చైతన్య కేకు కట్ చేసి వారికి తన పుట్టినరోజు గురించి తెలిపి ఆనందాన్ని అందజేశారు. ప్రతీ ఒక్కఉః కూడా సంపాదించిన సంపాదనలో పేద ప్రజల కోసం ఇలాంటి విద్యార్థుల కోసం ఖర్చు చేయాలని హితవు పలికారు. ఇకపై ఏ సామాజిక కార్యక్రమం చేసిన వీరిని మొదటిస్థానంలో ఉంచుతానని అన్నారు. ఈ పిల్లలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ద్వారాకామాయి అంధులు పాఠశాల యాజమాన్యం కూడా పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం

శృంగవరపుకోట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యమని విశాఖ పార్లమెంటు టీడీపీ పార్టీ ఇన్‌చార్జి ఎం భరత్ తెలిపారు. మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ చిట్టంపాడు గిరిజన గ్రామంలో శనివారం శ్రీ భరత్ పర్యటించారు. ఇటీవలే గ్రామానికి సంబంధించి మరరణించిన ముగ్గురు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మరణాలపై ఆయన ఆరా తీశారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని వైద్య సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. అటు మైదాన ప్రాంతాల్లో అభివృద్ధి లేదని ఇక గిరిజన ప్రాంతాలను ఇంకేం అభివృద్ధి చేస్తారని వైసిపి ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ఇలా గిరిజన ప్రాంతాల్లో మరణాలు సంభవిస్తుంటే ప్రభుత్వం కళ్లు మూసుకుంటుందని విమర్శించారు. అయిదేళ్ళ వైసిపి పాలనలో అంతా అవినీతి అరాచకాలే తప్పా రాష్టంలో ఏ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. టీడీపీ పార్టీతోనే గిరిజనులకు అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మాట్లాడుతూ గ్రామంలో ఇరవై రోజుల్లో ముగ్గురు మరణించడం బాదాకరమన్నారు. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయకపోవడంపై ఆమె ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రానునది టీడీపీ, జనసేన ప్రభుత్వమని అధికారంలోకి రాగానే చిట్టంపాడు గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్ నాయకులు ఇందుకూరి శ్రీనువాసరాజు, పలువురు కార్యకర్తలు గిరిజనులు పాల్గొన్నారు.

## టివి రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. మిమ్స్‌యాజమాన్యం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

టివి రమణ అనే వ్యక్తి తమ (మిమ్స్ యాజమాన్యం)పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.ఈ మేరకు మిమ్స్ యాజమాన్యం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.మిమ్స్ ఉద్యోగులందరికీ క్రమం తప్పకుండా కనీస వేతనాలు చట్ట ప్రకారం వి.డి.ఎతో కలిపి ఇంక్రిమెంటు ప్రతి సంవత్సరం చెల్లిస్తున్నామని యాజమాన్యం ఆ ప్రకటనలో తెలిపింది.అలాగే మిమ్స్ ఉద్యోగులకు సంబంధించిన యూనియన్‌లతో యాజమాన్యం సుహృద్భావ వాతావరణంలో చర్చించి ఎన్నో అంశాలను పరిష్కరించుకున్నట్లు వెల్లడించింది. గతంలో టివి రమణ కరోనా సమయంలో ఉద్యోగులను తప్పుడు వాగ్దానాలతో తప్పు త్రోవ పట్టించి జిల్లా కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించి ఉద్యోగులతో సమ్మె చేయించి వారి ఉద్యోగాలు కూడా కోల్పోవడానికి కారణమైనందునే ఉద్యోగులు అతన్ని యూనియన్ నుంచి బహిష్కరించి స్వయంగా కార్యకలాపాలను నిర్వహించి సమస్యలను ఉద్యోగ సంఘాల ప్రతినిధులు యాజమాన్యంతో పరిష్కరించుకున్నారని యాజమాన్యం ఈ ప్రకటనలో వివరించింది.అయితే టివి రమణ కక్ష సాధింపు ధోరణితో కొంత మంది ఉద్యోఉలను సమీకరించి మళ్లీ మిమ్స్ ఉద్యోగులను తప్పుడు వాగ్దానాలతో రెచ్చగొట్టి వారిని విధులకు వెళ్లకుండా ఆపి , ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ అత్యవసర వైద్య సేవలకు , అలాగే ఆరోగ్యశ్రీ సేవలకు , వైద్య సదుపాయాలకు ఆటంకం కలిగిస్తున్నారని యాజమాన్యం ఆరోపించింది. కొంత మంది ఉద్యోగులు జరిపే ఎటువంటి కార్యక్రమాలను ఉపేక్షించేదిలేదని అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఉద్యోగులు తప్పుడు ఆరోపణలు నమ్మకుండా సుహృద్భావ వాతావరణంలో విధులకు హాజరై విధులను సక్రమంగా నిర్వర్తించుకోవాలని మిమ్స్‌యాజమాన్యం ఆ ప్రకటనలో కోరింది.


శ్రీకాకుళం వార్త
25 Glorious years


# ధర్మాన దేవుడా..?..అంతకంటే అతీతుడా..!!?.



శ్రీకాకుళం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అరసవిల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవాలయంలో అపశృతులు జరుగుతున్నాయి...పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు నియమ నిబంధనలను, ఆలయ సంప్రదాయాలను అస్సలు పట్టించుకోవడం లేదు..పాటించడం లేదు...పైగా ఒక్కొక్కరి పట్ల ఒక్కో రకంగా వ్యవహరిస్తూ రూల్స్, రెగ్యులేషన్స్‌కు తిలోదకాలివ్వడమే కాకుండా ఆదిత్యుడి సన్నిధిలో అపచారాలకు ఆస్కారమిస్తున్నారు..."పేదవాడు తింటే చిరుతిండి–పేరున్న వాడు తింటే పలహారం" అనే చందంగా ప్రవర్తిస్తూ సామాన్య భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు...ఇలాంటి సంఘటనలూ, సన్నివేశాలూ ఇప్పటికే అనేకం ఉన్నాయి...కోకొల్లలుగా ఉన్నాయి...ఇప్పటికీ ఉంటున్నాయి కూడా...కాదని ఎవరు బుకాయించినా, దబాయించినా ఇలాంటివన్నీ చాలా మంది భక్తులకు నిత్యానుభవమే...అందరూ కళ్ళారా చూస్తున్నవే...ఇవాల్టికి ఇవాళ జరిగిన సంఘటనే ఇలా జరుగుతున్నాయనడానికి నిలువెత్తు నిదర్శనం..సాక్షాత్తూ ఆదిత్యుడే సాక్షీ భూతం..ఆలయం ఏదైనా, దేవుడు ఎవరైనా అక్కడ ఆ ప్రాంగణంలో ఆయనొక్కడే సుప్రీం...వచ్చిన వాడు ఎవరైనా, ఎంతటి వాడైనా, ఏ హోదాలో ఉన్నా ఆయనకి అందరూ సమానులే...అందరూ సామాన్య భకు_ల్లాంటి వారే...నిజానికి దేవుడి సన్నిధిలో ఎవరికీ సన్మానాలు, సత్కారాలు చెయ్యకూడదు...కేవలం వేద వేదాలను అవపోసన పట్టిన వారికీ, స్థిత ప్రజ్ఞులకీ, మహా మహిమాన్వితులైన పీఠాధిపతులకి మాత్రమే అలాంటి అవకాశం, అదృష్టం దక్కుతుంది...అది కూడా అరుదైన సమయాలు, సందర్భాల్లో మాత్రమే...కానీ ఆదిత్యుడి సని ్నధిలో రూల్స్ అయినవాడికో రకంగా కానివాడికో రకంగా ఉంటాయి...రూల్ ఈజ్ రూల్...రూల్ ఫర్ ఆల్.. రూల్ ప్రకారం ఆలయం లోపలకు ఎవరూ కెమెరాలు, మొబైల్స్ తీసుకెళ్ళకూడదు..ఒకవేళ తీసుకెళ్ళినా ఫొటోలు అస్సలు తియ్యకూడదు...ఎవరైనా ఫొటోలు తీసినట్టు పాలక మండలి సభ్యులు గానీ, సిబ్బందితో సహా ఆలయ అధికారులు గానీ, అర్చకులు గానీ ఆఖరుకి సెక్యూరిటీ వాళ్ళు గానీ చూస్తే అస్సలు ఊరుకోరు...ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరు...కెమెరాలు, మొబైల్స్ లాక్కుని ఆలయంలో తీసిన ఫొటోలను స్వయంగా తమ చేతులతోటే డిలిట్ చేస్తారు...అప్పటి దాకా ఫొటోలు తీసిన ఆసామీలను ఆలయం గుమ్మం కూడా దాటనివ్వరు...అక్కడితో ఆగకుండా ఇలా ఎందుకు చేశారంటూ చివాట్లతో కూడిన నాలుగక్షింతలు వేసి మరీ సాగనంపుతారు...ఇదంతా పక్కా పర్‌ఫెక్ట్...వాళ్ళిలా ఉండాల్సిందే..ఇలా కఠినంగా వ్యవహరించాల్సిందే..ఇందులో ఎవరికీ ఎలాంటి డౌటూ లేదు...కానీ ఆలయంలో జరిగే ఈ బిల్డప్ అంతా సాధారణ, సామాన్య భక్తులకు మాత్రమే...ఇతరులెవరికీ వర్తించవు...ఈనెల 16వ తేదీన జరగనున్న ఆదిత్యుడి రథ సప్తమి వేడుక ఆహ్వాన పత్రికను మంత్రి ధర్మాన ఈరోజు ఆవిష్కరించారు..మంత్రి కాబట్టి ఆలయ అధికారులు ఆయన్ని ఆహ్వానించడాన్ని, ప్రొటోకాల్ ప్రకారం ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలకాన్ని, పత్రికను ఆయన చేత ఆవిష్కరింపచేయడాన్ని ఎవరూ తప్పుబట్టడం లేదు..ఇదంతా ఆయన చేత ఆలయ అధికారులు ఆలయ కార్యాలయంలో గానీ మరెక్కడో గానీ చేసుంటే, చేయించి ఉంటే బావుండేది...ఎలాంటి వాదనలకీ ఆస్కారం కూడా ఉండేది కాదు...కానీ పత్రికను ఆయనతో పాటు మరి కొందరితో ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరింపచేయడం, అనంతరం ఆయన్ని పీఠం మీద కూర్చోబెట్టి మరీ సత్కారం చెయ్యడం, ఇవన్నీ కూడా ఫొటోలు, వీడియోలు తియ్యడం ఖచ్చితంగా విమర్శనార్హమే...ఇదంతా ఒక ఎత్తయితే, ఇది చాలదన్నట్టు తగుదునమ్మా అంటూ ఈ ఫొటోలు, వీడియోలను సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా విడుదల చేయించడం మరో ఎత్తు...కెమెరాలు, వీడియోలు నిషిద్ధమని ఓ పక్క భకు_లకు ఉపదేశాలిస్తున్న వాళ్ళు ఇప్పుడీ కెమెరాలను, వీడియోలను వీళ్ళందరి వెంటా ఎలా అనుమతించారు, ఎందుకనుమతించారు..?..కొసమెరుపు ఏంటంటే,..రథ సప్తమి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగనివ్వద్దని అధికారులను ఆదేశిస్తూనే ఆలయ అధికారులు విధించే నియమ నిబంధనలు పాటించి సహకరించాలని భక్తులకి మంత్రి ధర్మాన సూచించడం...ధర్మానకి ఇండస్ట్రీలో థర్టీ ఇయర్స్ పైగా అనుభవం ఉంది...అంతకు మించి శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి...అలాంటి ఆయన భక్తులకు నియమ నిబంధనలు పాటించాలనే సూక్తి ముక్తావళి ఎందుకు చెప్పారనేది, ఈ నియమ నిబంధనలను తనదాకా వచ్చేసరికి ఎందుకు పాటించలేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న...ఒక వేళ ఆయన మర్చిపోయినా, ఆయనకు తెలియకపోయినా అన్నీ తెలిసిన ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకివన్నీ ఎందుకు చెప్పలేదు..? ఎందుకు చెప్పలేకపోయారు...?.."చెప్పేవాడికి వినేవాడు లోకువనే" చందంగా భక్తులకు రూల్సు, రెగ్యులేషన్లంటూ ఊకదంపుడు లెక్చర్లిచ్చే అధికారులు, అర్చకులు ఆయనకెందుకు ఇవన్నీ వివరించలేదు..?..అందరిలా ఆయన్నెందుకు ట్రీట్ చెయ్యలేకపోయారు..?..ఆయన పట్ల భక్తా, గౌరవమా లేక అమాత్యుడి హోదాలో ఉన్నారు కాబట్టి భక్తీ గౌరవంతో కూడిన భయమా..?..ఇవన్నీ పైకి అనకపోయినా, అనలేకపోయినా సామాన్య భకు_ల్లో కలిగిన, కలుగుతున్న ఆలోచన...మదిలో మెదులుతున్న ప్రశ్న...అందుకే...ధర్మాన దేవుడా అని, లేక అంతకంటే అతీతుడా అని అడిగింది....అడుగుతున్నది...మరి దీనికి సంబంధిత ఆలయ అధికారులు, అర్చకులు ఎలా స్పందిస్తారో, ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలి..!!.

## చింతాడ సంత ప్రధాన కేంద్రంగా గుట్టుగా పశువులు అక్రమ రవాణా!

### చోద్యం చూస్తున్న అధికారులు

ఆముదాలవలస, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ప్రస్తుతం ఆవుల విక్రయాలకు గిరాకీ ఉండడంతో కొందరు వ్యాపారస్తులు గుట్టుగా వాటి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. వీటిని వివిధ ప్రాంతాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి చింతాడ సంతలో అధిక ధరలకు విక్రయించి రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. ఈ అక్రమంగా తరలిస్తున్న ఆవులను విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాలకు వీటిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పరిసర ప్రాంత ప్రజలుబహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇందుకు గాను వీరికి భారీగా ముడుపులు అందుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. శనివారం జరిగిన సంతలో వేకువజాము 5 గంటల నుంచి 10 గంటల లోపు సుమారు 30 మినీ వ్యాన్‌ల ద్వారా పశువుల అక్రమ రవాణా జరిగింది. ఈ ఆవులను, చిన్న పెయ్యిలను కూడా వ్యాన్‌లలో కుక్కి మరి తరలించారు. సంత ముందు రోజు వర్తకులు ఆయా లాడ్జీల్లో బస చేసుకుని వేకువజామున సంత నుంచి ఇతర ప్రాంతాలకు తరలించి అక్కడ నుంచి పెద్ద లారీల్లో రాత్రి సమయంలో తరలిస్తున్నారని తోటి వ్యాపారస్తులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ వ్యాపారులందరూ సిండికేట్‌గా ఏర్పడి పాడి రైతులను మోసం చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇలాగే అక్రమంగా తరలిస్తున్న ఆవులను ఇతర నగరాల్లో ఉండే పశువుల వద్ద కేంద్రాలకు తరలించి అక్కడ నుంచి పలు పట్టణాల్లో ఉండే పలు హోటల్స్‌కు మాంసం రూపంలో తరలిస్తున్నట్లు భోగట్టా.చింతాడ సంత పరిధిలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది నిరంతరం ఉంటారని వారు కూడా ఈ అక్రమ పశువుల రవాణపై కనీసం చర్యలు కూడా తీసుకోవడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి శనివారం సంతలో పట్టపగలు జరుగుతున్న అక్రమ పశువుల రవాణాపై ఉక్కు పాదం మోపాలని పలువురు పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## సస్యరక్షణ పద్ధతిలో అధిక దిగుబడులు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజని

ఆముదాలవలస, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సస్య రక్షణ పద్ధతిలో వ్యవసాయాన్ని చేయడం వల్ల అధిక దిగుబడులు వస్తాయని ఎడి బగ్గు రజని అన్నారు. శనివారం రామచంద్రాపురం రైతు భరోసా కేంద్రంలో సస్యరక్షణ ఎరువులపై రైతులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో పండించే అపరాల పంటలతో పాటు ఇతర పంటలు రైతులకు కలిసి వస్తుందన్నారు. మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు మాట్లాడుతూ రైతులు సస్యరక్షణ ఎరువులతో పాటు యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు వాడకంపై అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఎస్.కిరణ్‌కుమార్, ఐ.ప్రియాంక, ఎఇఓ రమణమూర్తి, మాజీ సర్పంచ్ బల్ల సింహాచలం, అన్నెపు రోహిత్‌కుమార్ బొడ్డేపల్లి రేణుక, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రబి ఈ-పంట నమోదు చేసుకోవాలి

మెళియాపుట్టి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రబీ కాలంలో వేసుకున్న పంటలన్నీ కూడా తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు తెలిపారు. రైతులు విధిగా మీమీ రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి మీ భూమి యొక్క వివరాలు, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్ ఇచ్చి ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ లోపల ఈ పంట నమోదు ఈకెవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలు వర్తిస్తాయని తెలిపారు.

## ప్రహరాజుపాలెంలో కిసాన్ మేళా



పాతపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలం ప్రహరాజుపాలెంలో శనివారం సెంచూరియన్ యూనివర్శిటీ వారి ఆధ్వర్యంలో కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి సేద్యం పైన వ్యవసాయ సేద్యంలో ఆధునీకరణ పద్ధతులపైన అవగాహన కల్పించారు. పురుగు మందులు వాడటం ద్వారా కలిగే నష్టాలు, జీవామృతం వంటివి వాడటం ద్వారా కలిగే ఉపయోగాలు గూర్చి వివరించారు. అనంతరం విద్యార్థులు తోటలు పెంపకం, భూపరీక్ష, పుట్టగొడుగుల పెంపకం వాటిని గూర్చి రైతులకు, అతిథులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్శిటీ వ్యవసాయ శాఖ డీన్ దేవేంద్రరెడ్డి, సహాయ ప్రొఫెసర్ అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, పాలెం గ్రామ సర ్పంచ్ పనుకు మోహనరావు, జెఎసి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, మడ్డు తాతయ్య, సవిరిగాన శ్రీనివాసరావు, పద్ద నేతాజీ, గోకవలస రాము, మజ్జి వరదరాజు, టంకాల సుధాకర్, ఎన్ని రామారావు, పడాల రంజిత్, జక్కర ఉమాతో పాటు వ్యవసాయ శాఖ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## నిజాయితీ గల నా భర్తని ఏసీబీ కేసులో ఇరికించారు

ఆముదాలవలస, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



తన భర్త ఏసీటీఓ నూక కిషోర్‌కుమార్‌ను కావాలనే ఏసీబీ కేసులో ఇరికించారని ఆయన భార్య నూక వెంకట పద్మ వాపోయారు. ఆయన నిజాయితీకి నిలువెత్తు ఆదర్శమని తెలిపారు. ఏసీబీ అధికారులు బలవంతంగీ కేసులో ఇరికించి మా ఆయనని పట్టుకున్నట్లు తెలిపారు. శనివారం ఆముదాలవలస మండలంలోని తన నివాసం కనుగులవలస గ్రామంలో విలేకర్లు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మా పిల్లలు ఇలాంటివి చూసినప్పుడు వాళ్ల మనస్తత్వం భవిష్యత్తులో ఎలా మారుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీటీఓ టేబుల్ మీద డబ్బులు పెట్టేసి బలవంతంగా కేసు బుక్ చేశారని, కిషోర్‌కుమార్‌కు పన్ను వసూలు చేసే అధికారం జిఎస్‌టి చట్టపరంగా లేదని, సీటీఓ ఆపై అధికారులకు మాత్రమే వుందని ఆమె వివరించారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవాలి కదా అతను డబ్బులు ముట్టుకోనప్పుడు రెడ్ హ్యాండెడ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తాను అక్కడి వ్యాపారులందర్నీ, ఉద్యోగులను, పలాసలో కలిశానని, ఒక్కరు కూడా తన భర్త మీద చిన్న ఆరోపణ కూడా చేయలేదని తెలిపారు. కావాలనే ఇరికించిన విషయం ఇక్కడ ఇప్పుడు స్పష్టమవుతుందన్నారు.

## జ్ఞానభారతిలో సీనియర్ సెకండరీ విద్యార్థులకు ప్రాక్టికల్స్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఇచ్ఛాపురంలోని సీబీఎస్ఈ సీనియర్ సెకండరీ జ్ఞానభారతి పాఠశాలలో శనివారం సెక్రటరీ అండ్ సీఈఓ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో 12వ తరగతి విద్యార్థులకు బయాలజీ ప్రాక్టికల్స్ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జ్ఞానభారతి విద్యాసంస్థ పాఠశాల కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ వి.రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా మేనేజర్ ప్రమోద్‌కుమార్, హెచ్ఎం రషీద సుల్తానా, ఇతర అధ్యాపక బృందం విదార్థులు పరీక్షలలో మంచి మార్కులు పొందాలని శుభాభినందనలు తెలిపారు.

## మెట్టూరులో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

కొత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నియోజకవర్గ పరిధిలో గల కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 నిర్వాసిత గ్రామంలో తెదేపా రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర్, మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావులు సంయుక్తంగా చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా బిట్ 2లో గడపగడపకు వెళ్లి నేరుగా ప్రజలను కలిసి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఆయా కుటుంబాల వివరాలు నమోదు చేసినట్లు గెడ్డవలస కమలాకర్ స్థానిక విలేకర్లకు తెలిపారు. అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడుకు పాతపట్నం నియోజకవర్గ పరిధిలో మాజీ ఎమ్మెల్యే కలమటకు సంపూర్ణ మద్ధతును ప్రకటించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో మండల తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర్ మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు, యూనిట్ ఇన్‌చార్జ్ పొడ్డిన ధర్మారావు, బర్రి తమ్మినాయడుతో సమా గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులతో సిరుసువాడ రోడుకు మరమ్మతులు

కొత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లుగా మండలంలోని సిరుసువాడ రోడ్డుకు సరైన రహదారి మార్గం లేక ప్రజలు, విద్యార్థులు కూరగాయలు పండించే రైతులు నానా అవస్థలు పడిన సంగతి పాఠకులకు తెల్సిందే. ఎట్టకేలకు కొత్తూరు–నివగాం ప్రధాన రహదారి మార్గంలోని ఎంపీడీఓ కార్యాలయం వరకు మండల పరిషత్ నిధులతో మండల పరిషత్ వైస్ ఎంపీపీ వైకాపా జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు చొరవతో సీసీ రోడ్డు వేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ వేయనున్నట్లు తెలిసింది. అలాగే కొత్త కొత్తూరు నుంచి సిరుసువాడ గ్రామం వరకు రహదారి మరమ్మతు పనులు చేయనున్నట్లు తెలిపారు. రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం వైఎస్ ఎంపీపీ లోతుగెడ్డ స్వయంగా రోడ్డు పనులను పరిశీలించారు. సిరుసువాడ రహదారి పనులు ప్రారంభమవ్వడంతో సిరుసువాడ గ్రామస్తులతో పాటు కొత్తకొత్తూరు గ్రామస్తులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు భరోసా రైతు భరోసా కేంద్రాలే

వీరఘట్టం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రైతులకు భరోసా ఇచ్చేది రైతు భరోసా కేంద్రాలేనని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. శనివారం మండలంలోని కత్తులకవిటి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా వైకాపా ప్రభుత్వం ఈ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు, ఇతర పనిముట్లు ఈ కేంద్రాల ద్వారానే రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని వారన్నారు. కార ్యక్రమంలో జెడ్పీటీసీ జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వైస్ ఎంపీపీ పర్రి విజయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్రి లీలాప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, సర్పంచ్ గేదెల సరోజనమ్మ, ఎంపీటీసీ కొత్తవలస పరిమళ తదితరులు పాల్గొన్నారు.



కంచిలి మండలం జాడుపూడి గ్రామంలో వెల్‌నెస్ సెంటర్, కొల్లూరు గ్రామంలో అంగన్వాడీ భవనాలను శాసన మండలి సభ్యులు నర్తు రామారావు, ఇచ్ఛాపురం ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్, ఎంపీపీ పైల దేవదాసురెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు.

## జమ్మన్న కుటుంబానికి ఆర్థిక సాయం



పాతపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పాతపట్నం మండల కేంద్రంలో ప్రైమ్ ఫైవ్ ఛానెల్‌లో వీడియో ఎడిటర్‌గా విధులు నిర్వహిస్తున్న జన్ని జమ్మన్న (26) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాతపట్నం మీడియా సభు ్యలు శనివారం మెళియాపుట్టి మండలం మామిడిగుడ్డి గ్రామంలో జమ్మన్న కుటుంబాన్ని పరామర్శించి 15వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మీకు ఎటువంటి సాయం కావాలన్నా మమ్మల్ని సంప్రదించాలని మీడియా సభ్యులు వారికి భరోసా ఇచ్చారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో నరసన్నపేటలో ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ



నరసన్నపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నరసన్నపేట ఎంఆర్‌సి కేంద్రం వద్ద సిపిఎస్ రద్దు చేయాలని ఓపిఎస్ పునర్దురించడానికి గాను రాబోయే ఎన్నికల మేనిఫెస్టోలో ఈ ఓపిఎస్ పునరుద్ధరణ అంశం చేరాల్చలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్.దమయంతి, జిల్లా కార్యదర్శులు వై.వాసుదేవరావు, జి.నారాయణరావు, నరసన్నపేట మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి టి.సుధీర్‌కుమార్, కె.ఆదినారాయణ, పోలాకి మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు ఎస్.రాజేష్, పి.ఉమాభాస్కర్, జలుమూరు మండల ప్రధాన కార్యదర్శి ఎం.పురుషోత్తం, మూల రమణ, పి.తిరుమలరావు, పి.కృష్ణారావు, ఆర్.శ్రీనివాసరావు, డి.లక్ష్మణరావు, బి.శ్యాం, చందులతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం : కలమట సాగర్



కొత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ అన్నారు. శనివారం మండలంలోని పొన్నుటూరు గ్రామ పంచాయతీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గ్రామంలో గల అన్ని వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అలాగే తెదేపా ప్రకటించిన భవిష్యత్తు తరాల యువతకు మహిళలకు, రైతులకు ఇస్తున్న హామీలను ప్రతివీధిలో ప్రతి ఇంటికి వెళ్లి తెలియపరుస్తూ ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, స్థానిక గ్రామస్తులు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, కొత్తూరుమండల క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఎస్సై ఆధ్వర్యంలో అక్రమ రవాణాకు గురైన పశువులు పట్టివేత

కొత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



స్థానిక ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ ఆధ్వర్యంలో శనివారం సుమారు లక్ష రూపాయల విలువ గల అక్రమ రవాణాకు గురైన పశువులను తన సిబ్బందితో కలిసి మాటు వేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే విజయనగరం జిల్లా రాజాం మండలానికి చెందిన ఇద్దరు పశువుల వర్తకులు ఒడిశాకు చెందిన గుణుపూర్ నుంచి సుమారు లక్ష రూపాయల విలువ గల 11 మూగజీవాలను కొనుగోలు చేసి వ్యాన్‌లో అక్రమంగా మన్యం పార్వతీపురం జిల్లా బత్తిలి మార్గం గుండా ఒంటి గంట సమయంలో స్థానిక ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందితో కలిసి బడిగాం జంక్షన్ వద్ద పట్టుకున్నారు. అనంతరం వ్యాన్‌లో ఉన్న పశువులను స్టేషన్‌కు తరలించి వాహనాన్ని పట్టుకుని పశువుల యజమానుల వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకుని డ్రైవర్‌తో సమా ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం అక్రమ రవాణాలో పట్టుబడ్డ పశువులను బారువ గోశాలకు సిబ్బంది సాయంతో తరలించినట్లు ఎస్సై అహమ్మద్ తెలిపారు.



## బూర్జ తహశీల్దార్‌గా అంబేద్కర్ బాధ్యతలు

బూర్జ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

బూర్జ మండల తహశీల్దార్‌గా ఎస్.వెంకట్ అంబేద్కర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విశాఖ జిల్లా నక్కపల్లి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## ఎట్టకేలకు పాఠశాలకు తాగునీటి బోరు

బూర్జ, పిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలంలో తోటవాడ ప్రాథమిక పాఠశాలకు ఎట్టకేలకు శనివారం తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. దీంతో ఆ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వి ద్యార్థులు, తల్లిదం డ్రులు ఆనందం వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల కిందట అక్కడ ఏర్పాటు చేసిన బోరు మూ న ు క ు పో వ డ ం తో విద్యార్థులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎఎంసి చైర్మన్, ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు పరిస్థితిని తెలుసుకుని స్పందించారు. ఆ పాఠశాల రాంబాబు ఇంటికి అతి సమీపంలో ఉండటంతో తన ఇంటి నుంచి కొంత కాలం తాగునీరు సరఫరా చేశారు. తాగునీటి ఎద్దడి గూర్చి స్పీకర్ తమ్మినేని సీతారాం దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ఆయన స్పందించి జిల్లా పరిషత్ నిధుల నుంచి రెండు లక్షల రూపాయలు బోరు కోసం మంజూరు చేయించారు. వెంటనే ఆ పాఠశాలలో బోరు తీయించి మంచినీరు పెద్దలకు ప్రధానోపాధ్యాయులు రవి సుధాకర్, స్కూల్ కమిటీ చైర్మన్ పల్లి ఈశ్వరరావు అభినందించారు.

4-2pg10.qxd:4-2pg10.qxd 1/1/02 5:47 AM Page 1



## బుమ్రా దెబ్బకు కుదేలైన ఇంగ్లండ్ బ్యాటర్లు!

### రెండోరోజు ఆటముగిసేసరికి 143 పరుగుల ఆధిక్యం



**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో భంగపాటుకు గురైన టీమిండియా రెండోటెస్టులో జూలు విదిలిస్తోంది. ఓపెనర్ యశస్విజైస్వాల్ డబుల్‌సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు ఆలౌట్ అయింది భారత్. స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా ఆరువికెట్లతో చెలరేగడంతో ఇంగ్లీష్ జట్టును 253 పరుగులకే బౌలర్లు కుప్పకూల్చారు. దీనితో తొలతి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 143 పరుగుల ఆధిపత్యం కనిపించింది. ఓవర్‌నైట్ స్కోరు 336/6తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్ మరో 60 పరుగులు జోడించి చివరి నాలుగు వికెట్లు నష్టపోయింది. 179 పరుగులతో బ్యాటింగ్‌కొనసాగించిన జైస్వాల్ తన కెరీర్‌లో తొలి డబుల్‌సెంచరీని నమోదుచేసాడు. మిగతా బ్యాటర్లలో కనీసం ఒక్కరు కూడా 35 పరుగుల మార్క్‌చేరుకోకపోవడం గమనార్హం. దీనితో భారత్ 112 ఓవర్లలో 396 పరుగులకు ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ ఆండర్సన్ మూడు, షోయబ్‌బషీర్‌మూడు, రెహాన్ అహ్మద్‌మూడు టామ్ హార్ట్లీ ఒకటి వికెట్‌తీసారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు మంచి బోణీ లభించింది. ఒకదశలో 22.2 ఓవర్లలో 114/1తో నిలిచింది. ఓపెనర్ జాక్‌క్రాలీ 78 బంతుల్లో 76 పరుగులుచేసాడు. ఇక ఇప్పటినుంచి టీమిండియా స్టార్‌పేసర్ బుమ్రా వికెట్ల వేట మొదలయింది. తొలుత జోరూట్‌ను క్యాచ్‌ఔట్‌చేసిన బుమ్రా ఆ తర్వాతక ళ్లుచెదిరే బంతితో ఓలీపోప్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. అదే తరహా బంతితో బెన్‌స్టోక్స్ 47 భరతం పట్టాడు. దీనితో ఇంగ్లండ్ వేగంగా వికెట్ల నష్టపోయింది. చివరకు 253 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఆరువికెట్లతో సత్తాచాటాడు. కుల్దీప్ యాదవ్‌మూడు అక్షర్‌పటేల్ ఒకటి వికెట్‌తీసారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 143 పరుగులు ఆధిక్యంలభించింది. తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్‌రెండోరోజు ఆటముగిసేసమయానికి ఐదు ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా 28 పరుగులుచేసింది. రోహిత్‌శర్మ 13,యశస్విజైస్వాల్ 15 పరుగులతోక్రీజులో ఉన్నారు. దీనితోభారత్ ఆధిక్యం 171 పరుగులకు చేరింది. మూడోరోజు టీమిండియా ఇదే జోరు కొనసాగిస్తే ఇంగ్లండ్‌ముందు భారీ టార్గెట్‌ను ఉంచొచ్చు. తొలిటెస్టులో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలంటే రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత బానయటర్లు మెరరగైన ప్రదర్శన చేయడం ఎంతో అవసరం.

### ఆట

#### టీమిండియా యువ సంచలనం..

## ద్విశతకం బాదేసిన యశస్వి జైస్వాల్

**విశాఖపట్టణం:** టీమిండియా యువ బానయటర్‌యశస్విజైస్వాల్ ఇంగ్లండ్‌తోజరుగుతున్న రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసాడు. సిక్స్‌తోసెంచరీపూర్తి చేసుక్ను జైస్వాల్ ఫోర్‌కొట్టి డబుల్‌సెంచరీ సాధించాడు. దీనితో తనక ఎరీర్‌లో తొలిసారిగా ఈఫీట్‌ను సాధించాడు. టెస్టులోభారత్‌తరపున చిన్న వయసులో ద్విశతకంచేసిన మూడో ప్లేయర్‌గా 22 ఏళ్ల జైస్వాల్ నిలిచాడు. అంతకుముందు వినోద్‌కాంబ్లీ 21 ఏళ్ల 35 రోజుల్లో 1993లో ఇంగ్లండ్‌తో ఈఫీట్‌సాధించి చిన్నవయసులో డబుల్‌సెంచరీచేసిన భారత ప్లేయర్‌గా నిలిచాడు. అదేరకాంబ్లీ 21 ఏళ్ల 55 రోజులకు మరోసారి ఈఫీట్‌సాధించాడు. అదే ఏడాది జింబాబ్వేపై ఈ ఘనత సాధించాడు. 21 ఏళ్ల 283 రోజులత వయసులో సునీల్ గవాస్కర్‌సైతం డబుల్‌సెంచరీచేసాడు. తాజాగా జైస్వాల్ 22 ఏళ్ల 37 రోజుల్లో డబుల్‌సెంచరీమార్కును కొట్టేసాడు. ఓవర్‌నైట్ స్కోరు 179తో రెండోరోజు బ్యాటింగ్ ప్రారంభించిన జైస్వాల్ అదే దూకుడుతో ఆడాడు. 277 బంతుల్లో రెండొందల మార్కును దాటాడు. రెండోరోజు ఆటప్రారంభమయిన కాసేపటికే రవిచంద్రన్ అశ్విన్ 20 ఔట్ అయ్యాడు. ప్రస్తుతం యశస్వితోపాటు కుల్‌దీప్‌యాదవ్‌కూడాక్రీజులో కొనసాగాడు.

## నేపాల్ క్రికెట్ జట్టుకు భారత్‌లో శిక్షణ

### బిసిసిఐ జైషాతో నేపాల్ క్యాన్ బహాదూర్ చర్చలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌కుపెద్దన్నగా వ్యవహరిస్తున్న బిసిసిఐ మరోసారి అంతర్జాతీయ క్రికెట్‌లో మరోదేశానికి చేయూతనిస్తోంది. యుద్ధంతో కొట్టుమిట్టాడుతున్న తమ దేశక్రికెటర్లకు సాయం అందించాలని వచ్చిన ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌కు ఊతమిచ్చినట్లే ఇపుడు పొరుగుదేశం నేపాల్‌కు సాయం అందిస్తోంది. నేపాల్ క్రికెట్ జట్టుకు శిక్షణ, మౌలికవసతుల కల్పన, బెంగళూరులో ఆటగాళ్లకు అవసరమైన వైద్యసదుపాయాలు



అందించేందుకు బిసిసిఐ ముందుకొచ్చింది. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ (క్యాన్)అద్యక్షుడు చతుర్ బహాదుర్ బిసిసిఐ కార్యదర్శి జైషాను ఢిల్లీలో కలిసి కీలక అంశాలపైచర్చలు జరిపారు. అమెరికా వేదికగా టి20 ప్రపంచకప్ జరగాల్సి ఉన్న నేపథ్యంలోనేపాల్‌క్రికెట్ జట్టుకు ఢిల్లీలో శిక్షణ ఇప్పించాలని చతుర్ జైషాను కోరినట్లు తెలుస్తోంది. ఇందుకు జైషా కూడా సానుకూలంగానే స్పందించారు. ఈవిషయమై బిసిసిఐ కార్యవర్గంతోచర్చించి నిర్ణయం చెపుతామని జైషా నేపాల్ బహాదుర్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. టి20 ప్రపంచకప్ నాటికి మౌలికసమస్యలు అధిగమించాలని చూస్తున్నారు. అన్ని వీలయితే ఫిబ్రవరిలో నేపాల్ జాతీయ జట్టుతోపాటు అండర్19 జట్లు ఢిల్లీలో శిక్షణ పొందుతాయి.



## నిప్పులు కురిపించిన జస్‌ప్రీత్ బుమ్రా

### పేసర్ దెబ్బకు ఆరువికెట్లు డౌన్

**విశాఖపట్టణం:** టీమిండియా స్టార్‌పేసర్ యార్కర్ దెబ్బకు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌సైతం నోరెళ్లబెట్టాడు. తన బౌలింగ్‌తోరెండో టెస్టులో బుమ్రా ఇంగ్లండ్ బ్యాటర్లను వణికించాడు. ఇన్‌స్వింగర్, ఔట్ స్వింగర్స్‌తోపాటు బుల్లెట్ యార్కర్లతోప్రత్యర్థిని ముప్పుతిప్పలుపెట్టాడు. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు సంధిస్తూ బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు అయోమయంలో పడ్డారు. బుమ్రా బుల్లెట్ యార్కర్‌కు ఓలిపోప్ క్లీన్‌బౌల్డ్‌కాగా స్టన్నింగ్ స్వింగర్లకు జోరూట్, జానీ బెయిర్‌స్టోలు క్యాచౌట్‌గా క్రీజును వీడారు. ఇక నిలకడగా ఆరుతూ భారత బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ నిలిచిన బెన్‌స్టోక్స్ సైతం బుమ్రా ఇన్‌స్వింగర్‌కు క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఈ బాల్ డెలివరీకి బెన్‌స్టోక్స్ నోరెళ్లబెట్టాడు. బ్యాట్‌ను కిందపడేసి ఇలాంటి బంతులను ఎలా ఆడాలి అంటూబుమ్రానుప్రశంసించాడు. ఈ సిరీస్‌లో బుమ్రా బౌలింగ్‌లోబెన్‌స్టోక్స్ క్లీన్ బౌల్డ్ అవడం రెండోసారి. హైదరాబాద్ టెస్టులోనూ బుమ్రా బౌలింగ్‌లోనే బెన్‌స్టోక్స్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తాజా వికెట్‌తో బుమ్రా టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. టెస్టుల్లో అత్యంత వేగంగా ఈ ఫీట్‌సాధించిన భారతబౌలర్‌గా రెండో ఆసియా ప్లేయర్‌గా బుమ్రా రికార్డు సాధించాడు. ప్రస్తుతం బెన్‌స్టోక్స్ వికెట్‌కు సంబంధించిన విడియో నెట్టింట వైరల్ అయింది. కాగా బుమ్రా 150 వికెట్లమైలురాయిని అందుకున్నాడు. 34 టెస్టుల్లో ఈరికార్డుసాధించాడు. రెండో ఆసియా క్రికెటర్‌గా నిలిచాడు. 27 మానయచ్‌లో పాకిస్తాన్ మాజీ పేసర్ వకార్ యూనిస్ 150 వికెట్లు పడగొట్టి బుమ్రాకన్నా ముందున్నాడు. బుమ్రా తర్వాత ఇమ్రాన్‌ఖాన్ 37, షోయబ్ అక్తర్ 37 మ్యాచ్‌ల్లో 150 వికెట్లమైలురాయి అందుకున్నారు. 150 వికెట్లకోసం బుమ్రా 6781 బంతులువేసాడు. బుమ్రా తర్వాత ఉమేశ్‌యాదవ్ 7661, మహ్మద్ షమీ 7755,కపిల్‌దేవ్ 8378, అశ్విన్ 8380బంతులేసి ఈఫీట్‌సాధించారు. టెస్టుల్లో బుమ్రాకు ఐదు వికెట్లు అందుకోవడం వరుసగా పదవ సారి. కాగా ఈమ్యాచ్‌లో బుమ్రా 45 పరుగులిచ్చి ఆరువికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్‌మూడు వికెట్లు తీసాడు. అక్షర్‌పటేల్‌కు ఒక వికెట్ దకినకంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు ఆలౌట్ అయింది.



## మరో బిడ్డకు తండ్రి కాబోతున్న విరాట్ కోహ్లీ!

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ మరోసారి తండ్రి కాబోతున్నాడు. కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలనే ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్టులకు కోహ్లీ దూరంగా ఉన్నాడు. ఈ అంశాన్ని కోహ్లీఫ్రెండ్ దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఎబిడివిలియర్స్ సోషల్‌మీడియాలోప్రకటించాడు. యూట్యూబ్‌లైవ్‌లో ఏబీడీ ముచ్చట్లలో విరాట్‌కోహ్లీతో చాటింగ్‌చేసానని, ఎలా ఉన్నావని అడిగానని క్షేమంగా ఉన్నట్లుచెప్పాడన్నాడు. కుటుంబంతో కొంత సమయం గడుపుతున్నాడు. అందుకే ఇంగ్లండ్‌తో మొదటి రెండు టెస్టుమ్యాచ్‌లకు దూరంగా ఉన్నట్లు భావిస్తున్నా. కోహ్లీ రెండో బిడ్డ ఈప్రపంచంలోకి రాబోతోంది. ఇపుడు ఆతడు తన కుటుంబంతో ఉండటం ముఖ్యం. విరాట్ తన ఫ్యామిలీకే ప్రాధాన్యత ఇస్తున్నాడని చాలామంది భావిస్తుండొచ్చు. కానీ అది తప్పు. కోహ్లీని మేం కూడా మిస్ అవుతున్నామని అన్నాడు. 2021లో వామిక జన్మించగా ఇపుడుఅనుష్క మరో బిడ్డకు జన్మనివ్వబోతోంది. కోహ్లీ తల్లికూడా అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఇంగ్లండ్‌తో రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడనివార్తలొచ్చాయి. వాటిని కోహ్లీ సోదరుడు వికాస్ కొట్టిపారేసాడు. తమ తల్లి ఆరోగ్యగానే ఉందని ఇన్‌స్టాలో వెల్లడించాడు.

## ఎస్‌బిఐ నికర లాభం రూ.9,163 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్‌లో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు భారతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఫిబ్రవరి 3న కీలక ప్రకటన చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాల్ని విడుదల చేసింది. ఈ సమయంలో ఏకీకృత ప్రాతిపదికన ఈ బ్యాంకు నికర లాభం ఏకంగా 35 శాతం పడిపోయింది. ఈ సారి నికర లాభం రూ.9,163 కోట్లుగా నమోదైనట్లు వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంతవ్సరం ఇదే సమయంలో నికర లాభం ఏకంగా రూ.14,205 కోట్లుగా ఉంది. ఇప్పుడు నికర లాభం ఐదు బ్రోకరేజీ సంస్థల అంచనాల్ని అందుకోలేకపోయింది. అంచనా రూ.13,525 కోట్లుగా ఉండగా, అంతకంటే దాదాపు రూ.4 వేల కోట్లు లాభం తక్కువగా వచ్చింది. ఇక నికర వడ్డీ ఆదాయం రూ.39,815 కోట్లుగా ఉంది. ఇక్కడ కూడా అంచనాల్ని అందుకోలేదు. అంచనా రూ.40,304 కోట్లుగా ఉంది. ఇక బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.42 శాతంగా ఉన్నాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో 3.14 శాతంగా ఉండగా, ఇప్పుడు 2.42 శాతానికి దిగొచ్చింది. ఇక నికర ఎన్‌పిఎ గత త్రైమాసికానికి 0.64 శాతానికి చేరింది. అంతకు ముందు త్రైమాసికంలో 0.77శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి 9నెలలు అంటే ఏప్రిల్-డిసెంబర్ వరకుబ్యాంకు ఆదాయం రూ.40,378 కోట్లుగా ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలతో పోలిస్తే 20.40 శాతం పెరిగింది. అంతకుముందు ఇది రూ.33,538 కోట్లుగా ఉంది. అన్ని సెగ్మెంట్లను చూస్తే బ్యాంకు యేడాది వ్యవధిలో చూస్తే 14.38 శాతం వృద్ధి కనబర్చింది. కార్పొరేట్‌అడ్వాన్సులు రూ.10లక్షల కోట్లు దాటాయి. ఎస్ఎంఇ అడ్వాన్సులు రూ.4 లక్షల కోట్లు దాటాయి. ఎస్‌బిఐ షేరు విషయానికి వస్తే కిందటి రోజు 0.05 శాతం పెరిగి రూ.648 వద్ద సెషన్ ముగించింది. ఈ బ్యాంకు మార్కెట్ విలువ రూ.5.80 లక్షల కోట్లుగా ఉంది. గత 5 రోజుల వ్యవధిలో ఈ స్టాక్ దాదాపు 5శాతం పెరిగింది. 6 నెలల్లో 13శాతం పెరిగింది. యేడాది కాలంలో దాదాపు 20శాతం పెరిగింది.





## తగ్గిన బంగారం ధరలు..

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయంగా బంగారం ధరలు కొంతకాలంగా స్థిరంగా, స్వల్ప తగ్గుదలను నమోదు చేస్తున్నాయి. దీంతో భారతీయ కొనుగోలుదారులు వారాంతంలో కొనుగోళ్లకు సిద్ధం అవుతున్నారు. దీంతో శనివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.200 తగ్గింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,700లుగా ఉండగా, ముంబైలో రూ.58,100గా, ఢిల్లీలో రూ.58,250గా, కోల్‌కతాలో రూ.58,100, బెంగళూరులో రూ.58,100, కేరళలో రూ.58,150, కోయంబత్తూరులో రూ.58,700, మధురైలో రూ.58,700, మంగళూరులో రూ.58,100, నాసిక్‌లో రూ.58,300, అయోధ్యలో రూ.58,250, బళ్లారిలో రూ.58,100, నోయిడాలో రూ.58,250, గురుగావ్‌లో రూ.58,250గా కొనసాగుతున్నాయి. అదేవిధంగా 24 క్యారెట్ల బంగారం ధరపై రూ.220 తగ్గింది. దీంతో చెన్నైలో 64,040, ముంబైలో రూ.63,380, ఢిల్లీలో రూ.63,530, కోల్‌కతాలో రూ.63,380, బెంగళూరులో రూ.63,380, కేరళలో రూ.63,380, జైపూర్‌లో రూ.63,530, వడోదరలో రూ.63,430, కోయంబత్తూరులో రూ.64,040, మధురైలో రూ.64,040, మంగళూరులో రూ.63,380, నాసిక్‌లో రూ.63,410, అయోధ్యలో రూ.63,530, బళ్లారిలో రూ.63,380గా, నోయిడాలో రూ.63,530,గురుగావ్‌లో రూ.63,530గా ఉన్నాయి. అదేవిధంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర 58,100 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 63,380 రూపాయలుగా కొనసాగాయి. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి 1000 రూపాయలు తగ్గి 77వేల రూపాయల వద్ద కొనసాగింది. రూ.58,100, జైపూర్‌లో రూ.58,250, వడోదరలో



## పేటిఎంకి కోట్లలో నష్టం..

### పెట్టుబడిదారులు దివాలా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ఆర్‌బిఐ తీసుకున్న నిర్ణయం తర్వాత పేటిఎం షేర్లు వరుసగా క్షీణిస్తున్నాయి. కంపెనీ షేర్లు అతలాకుతలం అయ్యి రెండు రోజుల్లో కంపెనీ ఇన్వెస్టర్లు రూ.17 వేల కోట్లకుపైగా నష్టపోయారు. రాబోయే రోజుల్లో పేటిఎం షేర్లు మరింత క్షీణించవచ్చని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బిఐ పేటిఎం పేమెంట్ బ్యాంకును నిషేధించింది. గత రెండు ట్రేడింగ్ రోజులుగా స్టాక్ మార్కెట్లలోని పేటిఎం షేర్లలో దీని ప్రభావం కనిపిస్తుంది. మరోవైపు స్టాక్ మార్కెట్‌లో విపరీతమైన వృద్ధి కనిపిస్తోంది. సెన్సెక్స్‌లో 1200 పాయింట్లకు పైగా పెరుగుదల కనిపిస్తోంది. పేటిఎంషేర్లు శుక్రవారం 20 శాతం పడిపోయాయి. ఫిబ్రవరి 29, 2024 తర్వాత ఏ కస్టమర్ ఖాతా,ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్, వాలెట్, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు లేదా టాప్-అప్‌లనుఅంగీకరించవద్దని భారతీయ రిజర్వ్‌బ్యాంకు పేటిఎంపేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌ని బుధవారం కోరింది. దీని తర్వాత కంపెనీ షేర్లు నిరంతరం పతనమవుతున్నాయి. బిఎస్‌ఇలో షేర్లు 20శాతం క్షీణించి రూ.487.05కు చేరాయి. ఎన్‌ఎస్‌ఇలో 20శాతం తగ్గి రూ.487.20కి చేరుకుంది. డేటా ప్రకారం కంపెనీ షేర్లు ఒక రోజు ముందు కూడా 20శాతం వరకు క్షీణించాయి. కంపెనీ షేర్లు రూ.608.80 వద్ద ముగిశాయి. ఈ క్షీణత కారణంగా కంపెనీ షేర్లు 52 వారాల కనిష్టస్థాయికి చేరుకున్నాయి. కంపెనీ వాల్యుయేషన్ వివరాల్లోకి వెళితే రెండు రోజుల్లోనే భారీ నష్టం వాటిల్లింది. డేటా ప్రకారం కంపెనీ మార్కెట్‌విలువ కూడా రూ.17,378.41 కోట్లు తగ్గి రూ.30,93.59 కోట్లకు చేరుకుంది. పేటిఎంని నిర్వహిస్తున్న వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, పేటిఎం పేమెంట్స్ సర్వీసెస్ నోడల్ ఖాతాలను ఫిబ్రవరి 29లోపు వీలైనంతత్వరగా మూసివేయాలని ఆర్‌బిఐ ఆర్డర్‌లో పేర్కొంది.

## కెవైసి అప్‌డేట్‌లపై ఆర్‌బిఐ వార్నింగ్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** కెవైసి అప్‌డేట్‌ల విషయంలోజాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ప్రజలను హెచ్చరించింది.కెవైసి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని సంస్థలతో పత్రాలను పంచుకోవద్దని సూచించింది. కెవైసి అప్‌డేట్‌ల పేరుతోతరుచుగా మోసాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడానికి జాగ్రత్తలు పాటించాలని కోరుతూ ఆర్‌బిఐ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి మోసాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంకు గతంలో కూడా ప్రజలను హెచ్చరించింది. కెవైసి పత్రాలు లేదా వాటి కాపీలను తెలియని, గుర్తింపులేని వ్యక్తులు లేదా సంస్థలతో పంచుకోవద్దని పేర్కొంది. అలాగే అకౌంట్ లాగిన్ యూజర్ నేమ్, పాస్‌వర్డ్, కార్డు సమాచారం, పిన్,పాస్‌వర్డ్, ఒటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించింది. సాధారణంగా ఇటువంటి మోసాలు ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్, ఇ-మెయిల్స్ వంటి వాటి ద్వారా జరుగుతున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. ఇలా వచ్చిన వాటికి స్పందించి వ్యక్తిగత సమాచారం. అకౌంట్ లాగిన్ వివరాలను బహిర్గతం చేయడం, సందేశాలలో అందించిన లింక్‌ల ద్వారా అనధికారిక లేదా ధ్రువీకరించని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం వంటివి చేస్తూ కస్టమర్లు మోసపోతున్నారని వివరించింది. కెవైసి అప్‌డేట్ కోసం అభ్యర్థన వచ్చినప్పుడు నిర్ధారణ కోసం నేరుగా మీ బ్యాంకు, సంబంధిత ఆర్థిక సంస్థను సంప్రదించాలని ఆర్‌బిఐ సూచించింది. బ్యాంకు, ఫైనాన్స్ సంస్థల కాంటాక్ట్ నంబర్, కస్టమర్ కేర్ ఫోన్ నంబర్‌ను దాని అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే పొందాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు కస్టమర్‌లు వెంటనే బ్యాంకు, ఫైనాన్స్ సంస్థకు తెలియ చేయాలని సూచించింది.





## వాణిజ్యం


## ఈవీల ఉత్పత్తి, ఎగుమతులపై వోక్స్‌వ్యాగన్ నజర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** జర్మనీకి చెందిన వాహన తయారీ సంస్థ వోక్స్‌వ్యాగన్ భారత మార్కెట్లో తన ఎంట్రీ-లెవల్ ఎలక్ట్రిక్ వాహనాన్ని (ఈవీ) విడుదల చేయనున్నట్లు కంపెనీ ఇండియా సిఇఒ పీయూష్ అరోరా తెలిపారు. ఈ దశాబ్దం ద్వితీయార్థంలో ఎలక్ట్రిక్ వాహనాలు తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, అందుకోసం భారీ పెట్టుబడులకు కూడా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఫోక్స్‌వ్యాగన్ గ్రూప్ భారత మార్కెట్లో ఐదు విదేశీ బ్రాండ్లకు చెందిన వాహనాలను విక్రయిస్తోంది. వాటిలో ఆడి, పోర్షె మాత్రమే ప్రస్తుతం దేశీయంగా ఈవీలను విక్రయిస్తున్నాయి. 'భారత మార్కెట్లో ఈవీల విస్తరణ మరీ అంత వేగవంతంగా ఉండకపోవచ్చని భావిస్తున్నాం. అందుకే దేశీయంగా ఉత్పత్తి చేసి ఎగుమతులు చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నాం. భారత్‌లో నియంత్రణ, భద్రతాపరమైన మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగింది. గతంలో దేశం నుంచి ఎగుమతిచేయడం సంక్లిష్టంగా ఉండేదని' పీయూష్ అరోరా వివరించారు. భవిష్య త్తులో ఎగుమతులు మరింత పెరుగుతాయని, తమకు ఈ విభాగంలో మారుతీసుజుకి, హ్యుందాయ్ లాంటి కంపెనీలు పోటీగా ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. వోక్స్‌వ్యాగన్ బ్రాండ్ కింద ఎగుమతులు 80శాతానికిపైగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు స్కోడా ఎగుమతులు నాలుగు రెట్లు పెరిగాయని స్పష్టం చేశారు. అందుకే దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి, ఎగుమతులపై దృష్టిసారించినట్లు పేర్కొన్నారు.



## దిల్లీవెరీ లాభాలు భేష్..

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశంలో కొన్నాళ్లుగా స్టార్టప్ కంపెనీల హవా నడుస్తోంది. ఒక్కపక్క కొన్ని కంపెనీలు తమ వ్యాపారాలను నిలుపుకోవడానికి అవసరమైన నిధులు లేక ఆందోళన చెందుతుంటే, మరికొన్ని మాత్రం లాభాల్లోకి ప్రవేశిస్తూ పెట్టుబడిదారులకు కనకవర్షం కురిపిస్తున్నాయి. లాజిస్టిక్స్ వ్యాపారంలో స్టార్టప్ కంపెనీగా ఉన్న దిల్లీవేరీ నిలిచింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను కంపెనీ ఇటీవల ప్రకటించగా, తొలిసారిగా రూ.11.7కోట్ల నికర లాభాన్ని సాధించినట్లు కంపెనీ నివేదించింది. ఈ కాలంలో కంపెనీ ఏకీకృత నికర ఆదాయం రూ.2,194 కోట్లకు చేరుకుంది. ఇది గత త్రైమాసికంలో నమోదైన ఆదాయం రూ.1,941 కోట్ల కంటే 13శాతం అధికం. అలాగే యేడాది కిందట ఇదే కాలంలో కంపెనీ ఆదాయం రూ.1,823 కోట్లుగా నిలిచింది. యూనికార్న్ లాజిస్టిక్స్ సంస్థ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో దాని నికర నష్టాన్ని రూ.103 కోట్లుగా నివేదించిన విషయం విదితమే. అలాగే 2023 త్రైమాసికంలో దాని నికర ఏకీకృత నష్టం రూ.195.6కోట్లుగా ఉంది. ప్రస్తుతత్రైమాసికంలో కంపెనీఎబిటా రూ.183కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది. కంపెనీ పీక్ డిమాండ్ ఉన్న సమయంలో కూడా నెట్‌వర్క్ నాణ్యత పటిష్టంగా కొనసాగించగలిగిందని కంపెనీ ఎండి అండ్ సిఇఒ సాహిల్ బారువా అన్నారు. కంపెనీ నిరంతరం మార్కెట్ డైనమిక్స్‌కు అనుగుణంగా మెరుగైన పనితీరును కనబరుస్తూ లాభదాయకతను సాధించింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.